సంపుటి 6, సంచిక 22

మే 16 - 31, 2026

ఉచిత పంపిణీ కోసం

# న్యూ ఇండియా సమాచార్

Follow Us @NISPIBIndia

भारत की जनगणना

2027

CENSUS OF INDIA

జనగణనతో జన కల్యాణం

## జనగణనతో
## దేశ ప్రగతికి ఉత్తేజితం

దేశంలో జనగణనకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. రాబోయే సంవత్సరాలకు విధానాలు, కార్యక్రమాల రూపకల్పనకు జనగణన అందించే గణాంకాలు పునాది వేస్తాయి. అందుకే విశ్వసనీయ సమాచారం అందించడం ప్రతి ఒక్క పౌరుని ప్రధాన విధి.

ఇ-కాపీ కోసం



# జాతి నిర్మాణంలో పౌర అణు కార్యక్రమం వాటా అమూల్యం

***ఆకాశవాణిలో అత్యంత ప్రముఖ కార్యక్రమం "మన్ కీ బాత్" 133వ ఎపిసోడ్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి దేశ ప్రజలు, ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల ప్రజలతో తన భావాలు పంచుకున్నారు. ఏప్రిల్ 26న ప్రసారం అయిన ఈ కార్యక్రమంలో ఆయన సైన్స్ అండ్ టెక్నాలజీ పాత్రను, ఆయా రంగాల్లో దేశం సాధించిన విజయాలను ప్రముఖంగా ప్రస్తావించారు. జాతి పురోగతిలో శాస్త్రవేత్తల పాత్రను కొనియాడారు. పవన, సౌర విద్యుత్ రంగాల్లో పెరుగుతున్న భారతదేశ ప్రాబల్యాన్ని కూడా ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఇవి కాకుండా దేశంలో జరుగుతున్న జనగణన సహా పలు కీలకాంశాలపై ఆయన మాట్లాడారు. "మన్ కీ బాత్" నుంచి సంపుటీకరించిన కొన్ని ముఖ్యాంశాలు ఇక్కడ అందిస్తున్నాం.***

- **అణు కార్యక్రమం:** సైన్స్‌ను భారతదేశం ఎల్లప్పుడూ దేశ పురోగతితో అనుసంధానం చేసి చూస్తుంది. ఇదే దృక్పథంతో మన శాస్త్రవేత్తలు పౌర అణు కార్యక్రమాన్ని ముందుకు నడిపిస్తున్నారు. వారి ప్రయత్నాలన్నీ ఫలించి జాతి నిర్మాణానికి చక్కని ఇంధన పరిష్కారాలను అందిస్తున్నాయి. అణు టెక్నాలజీలో మరింత పురోగతి సాధించడం ద్వారా జాతీయ భద్రతను పటిష్ఠం చేస్తున్నారు.

- **సంక్లిష్ట విజయ సాధన:** మరో ఘన విజయంతో మన శాస్త్రవేత్తలు భారతదేశ గౌరవాన్ని మరింత ఇనుమడింపచేశారు. తమిళనాడులోని కల్పాక్కం అణు రియాక్టర్ మరో ఘన విజయాన్ని (క్రిటికాలిటీ) సాధించింది. రియాక్టర్ చరిత్రలో తొలిసారిగా స్వయం సంచాలిత న్యూక్లియర్ చైన్ రియాక్షన్ సాధించడాన్నే క్రిటికాలిటీగా వ్యవహరిస్తారు.

- **పవన విద్యుత్తు:** పవన విద్యుత్తు భారతదేశ అభివృద్ధియానంలో మరో కొత్త చరిత్ర రచిస్తోంది. పవన విద్యుత్తు రంగంలో భారత్ ఇటీవల మరో ఘన విజయం సాధించింది. భారతదేశ పవన విద్యుత్తు సామర్థ్యం ఇప్పుడు 56 గిగావాట్లు దాటింది.

- **బృంద ప్రతిభ గర్వకారణం:** ఫ్రాన్స్‌లోని బోర్డాక్స్‌లో జరిగిన యూరోపియన్ బాలికల మాథెమెటికల్ ఒలింపియాడ్‌లో మన కుమార్తెలు తమ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. వారు చూపిన ప్రతిభకు నేనెంతో గర్వపడుతున్నాను. మన బృందం ప్రపంచంలో ఆరో స్థానంలో నిలిచింది.

- **బుద్ధుని బోధనలు:** గౌతమ బుద్ధుని జీవితకాల బోధనలు నేటికీ ఎంతో అవసరం. మనలోనే అంతర్గతంగా శాంతి ఉద్భవిస్తుందని ఆయన బోధించారు. స్వార్థంపై విజయం సాధించడమే అతి పెద్ద విజయమని గౌతమ బుద్ధుడు మనకి సందేశం ఇచ్చారు. నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న ఉద్రిక్తతలు, సంఘర్షణల్లో బుద్ధుని బోధనలకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది.

- **సాంప్రదాయాలు గర్వకారణం:** దేశ చరిత్రలో తొలిసారిగా బీటింగ్ రిట్రీట్ సంగీతం 'వేవ్స్ ఓటిటి' (WAVES OTT) పై అందుబాటులో ఉంది. భవిష్యత్తులో అది ఇతర వేదికల్లో కూడా అందుబాటులోకి వస్తుంది. మీరంతా దాన్ని తప్పకుండా విని తీరాలి. మన సాయుధ దళాలు, అవి అనుసరిస్తున్న సాంప్రదాయాలకు మీరంతా గర్వపడతారు.

- **మరింత విస్తరించిన సంరక్షణ:** కృష్ణ జింకలు మరోసారి చత్తీస్‌గఢ్ అడవుల్లో కనిపిస్తున్నాయి. కొన్నేళ్లుగా వాటి సంఖ్య అంతరించిపోయింది. కాని నిరంతర కృషి కారణంగా వాటిని సంరక్షించగలిగారు. నేడు అవి మరోసారి బహిరంగ మైదానాల్లో కనిపిస్తున్నాయి. బట్టమేకల పక్షి గోదావన్ సంరక్షణపై కూడా అదే తరహా ఆశ చిగురిస్తోంది.

- **వెదురు రంగంలో ఈశాన్య భారత విజయం:** ఒకప్పుడు భారంగా పరిగణించిన వెదురు నేడు అపార సామర్థ్యాలు గల వనరుగా మారింది. వెదురును "వృక్ష" జాతి నుంచి తొలగిస్తూ 2017 సంవత్సరంలో చట్టపరమైన సవరణ చేసిన నాటి నుంచి ఉపాధి కల్పన, వాణిజ్యం, ఆవిష్కరణల పరంగా నూతన ఉత్తేజాన్ని సంతరించుకొంది. మన మాతృమూర్తులు, సోదరీమణులు వెదురు నుండి ప్రత్యక్ష ప్రయోజనం పొందుతున్నారు.

- **స్పెషల్ పోర్టల్:** నేషనల్ ఆర్కైవ్స్ (జాతీయ ప్రాచీన ప్రతుల సంరక్షణ విభాగం) ఒక ప్రత్యేక పోర్టల్ ద్వారా ప్రత్యేక డేటాబేస్‌ను అందుబాటులోకి తెచ్చింది. 20 కోట్లకు పైగా అమూల్యమైన వ్రాత ప్రతులను డిజిటైజ్ చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. www.abhilekh-patal.in పోర్టల్‌ను సందర్శించాల్సిందిగా నేను మీ అందరికీ అభ్యర్థిస్తున్నాను.

- **సెన్సస్ 2027 :** జాతీయ జనాభా లెక్కల సేకరణ కేవలం ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమం కాదు. అది మనందరి బాధ్యత. అందులో మీ అందరి భాగస్వామ్యం కీలకం. రండి, మనమందరం ఆ ప్రక్రియలో భాగస్వాములమవుదాం. సెన్సస్ 2027 (Census 2027)ని విజయవంతం చేద్దాం.

- **స్థానికం నుంచి ప్రపంచానికి:** భారతీయ ఉత్పత్తులు నేడు దేశ సరిహద్దులు దాటి ప్రపంచ మార్కెట్లు, రెస్టారెంట్లకు విస్తరించాయి. మనం నేడు "స్థానికం నుంచి ప్రపంచ వేదికకు ప్రయాణం" గురించి మాట్లాడుకోవడానికి ఉదాహరణగా నిలిచింది భారతదేశంలో అందరికీ ప్రీతిపాత్రమైన జున్ను (చీజ్). అది మన ఉత్పత్తులకు మార్గదర్శిగా నిలుస్తోంది.

*'మన్ కీ బాత్' కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*

# న్యూ ఇండియా సమాచార్

సంపుటి 6, సంచిక 22 | మే 16-31, 2026



సంపాదకులు
**ధీరేంద్ర ఓఝా**
**ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్,**
**పత్రికా సమాచార కార్యాలయం,**
**న్యూఢిల్లీ**

సీనియర్ కన్సల్టింగ్ ఎడిటర్
**సంతోష్ కుమార్**

సీనియర్ అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్
**పవన్ కుమార్**

అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్స్
**అఖిలేష్ కుమార్**
**చందన్ కుమార్ చౌదరి**

లాంగ్వేజ్ ఎడిటర్లు
**సుమిత్ కుమార్ (ఇంగ్లీష్)**
**రజనీశ్ మిశ్రా (ఇంగ్లీష్)**
**నదీమ్ అహ్మద్ (ఉర్దూ)**

సీనియర్ డిజైనర్
**ఫూల్ చంద్ తివారీ**

డిజైనర్స్
**అభయ్ గుప్తా**
**సత్యమ్ సింగ్**





13 భాషల్లో అందుబాటులో ఉన్న 'న్యూ ఇండియా సమాచార్' చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి
https://newindiasamachar.pib.gov.in/news.aspx

'న్యూ ఇండియా సమాచార్' పాత సంచికలను చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి:
https://newindiasamachar.pib.gov.in.archive.aspx

'న్యూ ఇండియా సమాచార్' పై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు 'X' లో @NISPIBIndiaను అనుసరించండి.

## లోపలి పేజీల్లో...




CENSUS 2027 COVER STORY

భారతదేశానికి జనాభా లెక్కల సేకరణ అంటే జనాభా సంఖ్యను లెక్కించడం మాత్రమే కాదు. భారత విధాన నిర్ణయ వ్యవస్థ అంతటికీ అది ఒక వెన్నెముక వలె నిలుస్తుంది. సాధారణంగా అయితే ప్రతీ దశాబ్ది ప్రారంభంలో జనాభా లెక్కలను సేకరించడం సాంప్రదాయికంగా వస్తోంది. కాని కొవిడ్-19 కారణంగా ఈసారి అది జాప్యం అయి 2026 ఏప్రిల్‌లో ప్రారంభమయింది. ఇప్పుడది ఆధునిక టెక్నాలజీకి, డిజిటల్ విప్లవానికి ప్రతీకగా నిలవడంతో పాటు "అభివృద్ధి చెందిన భారత్"కు పునాది వేసేందుకు సిద్ధంగా ఉంది. **|8-26**

పిఎం నరేంద్ర మోదీ యుపి పర్యటన

**గంగా ఎక్స్‌ప్రెస్ వే: సరికొత్త కలలు, అవకాశాల ద్వారం**




గంగా ఎక్స్‌ప్రెస్ వే సహా వేలాది కోట్ల రూపాయల విలువ గల అభివృద్ధి ప్రాజెక్టుల్లో కొన్నింటిని దేశానికి అంకితం చేసి కొన్నింటికి శంకుస్థాపన చేసిన పిఎం నరేంద్ర మోదీ **|27-29**





**సంక్షిప్త సమాచారం** **|4-5**

**ఆహార భద్రతకు భరోసా**
దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిన ఆహార ధాన్యాల నిల్వ పథకం **|6-7**

**సుంకాల రహితంగా న్యూజిలాండ్‌కు భారత ఎగుమతులు**
భారత్-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు **|32-35**

**భారత్: ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన మూలస్తంభం** **|36-37**

**వ్యక్తిత్వం: కుముదినీ లఖియా**
భారత సాంప్రదాయ నృత్య రీతిలో విశిష్ట కళాకారిణి **|38**




**ప్రపంచ పర్యాటకం, సాంస్కృతిక కేంద్రంగా మారుతున్న ఈశాన్య భారతం**

సిక్కిం పర్యటనలో భాగంగా రూ.4,000 కోట్లకు పైగా విలువ గల అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడంతోపాటు, మరికొన్నింటిని ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ **|30-31**


**Published:** Kanchan Prasad, Director General, on behalf of Central Bureau of Communication
**Communication Address :** Room No–1077, Soochna Bhawan, CGO Complex, New Delhi -110003.
**E-Mail : response-nis@pib.gov.in, RNI No. :** DELENG/2020/78811

# సంపాదకీయం...

# జనగణన 2027
## అభివృద్ధి బాటలో భారత్ పయనం...

***నమస్కారం!***

ప్రపంచంలోనే అతి పెద్దదైన జనగణన సెన్సస్-2027 (Census 2027)కి భారత్ శ్రీకారం చుట్టింది. దేశంలో అత్యంత విస్తారమైన పరిపాలన, గణాంక సేకరణ కృషికి ఇది ఆరంభం. దేశంలో తొలిసారిగా డేటాను పూర్తి డిజిటల్‌గా సేకరించే ప్రక్రియ ఇది. అలాగే సెల్ఫ్ ఎన్యూమరేషన్‌కు (ఎవరికి వారే స్వయంగా నమోదు చేసుకోవడం) అవకాశం కల్పించిన తొలి జనగణన కూడా ఇదే. దేశంలో ప్రతీ సంక్షేమ పథకానికి, ప్రతీ నియోజకవర్గ పరిధికి, ప్రతీ అభివృద్ధి ప్రణాళికకు ఈ గణాంకాలే కీలకంగా నిలుస్తాయి. మన దేశంలో గత 150 సంవత్సరాలుగా జనాభా లెక్కలు సేకరిస్తున్నారు. ఆధునిక కాలంలో తొలిసారిగా పూర్తి స్థాయి జనాభా లెక్కల సేకరణ 1881లో బ్రిటిషర్ల పాలనా కాలంలో జరిగింది. అప్పటి నుంచి ప్రతీ 10 సంవత్సరాలకు ఒకసారి జనాభా లెక్కలు సేకరిస్తున్నారు. చివరిసారిగా జనాభా లెక్కల సేకరణ 2011 సంవత్సరంలో జరిగింది. తిరిగి 2021లో ఈ గణాంకాల సేకరణ జరగాల్సి ఉండగా కోవిడ్-19 మహమ్మారి కారణంగా అది వాయిదా పడింది. సుదీర్ఘ విరామం అనంతరం జరుగుతున్న తొలి జనగణన కావడం వల్ల 2027 సెన్సస్ ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. అలాగే మొత్తం జనాభా లెక్కల సేకరణ ప్రక్రియలో కులగణనను కూడా చేర్చినందు వల్ల కూడా ఈ గణాంకాల సేకరణ ప్రాధాన్యత సంతరించుకుంది. సామాజిక సామరస్యం, న్యాయ సాధన దిశగా కూడా ఇది ఒక నిర్ణయాత్మక అడుగు.

సరళంగా చెప్పాలంటే, ఈ జనగణనలో ప్రతీ ఒక్క పౌరుని వివరాలు సేకరించడంతో పాటు వారి సామాజిక-ఆర్థిక స్థితికి సంబంధించిన డేటాను కూడా రూపొందిస్తారు. దశాబ్దికి ఒక సారి జరిగే ఈ గణాంకాల ప్రక్రియ వల్ల దేశంలో నివసిస్తున్న జనాభా ఎంత మంది, వారి వయసు, విద్యార్హతలు, ఉపాధి స్థితిగతులు వంటి అన్ని అంశాలపై స్పష్టమైన అవగాహన సాధించడం తేలికవుతుంది. అలాగే వారికి ఏయే సదుపాయాలున్నాయి లేదా సదుపాయాలు అందుబాటులో లేవు అన్నది కూడా పరిగణనలోకి తీసుకుంటారు. ఇలా సేకరించే గణాంకాలు ప్రభుత్వ విధాన నిర్ణయాలకు మౌలికమైన పునాదిగా నిలుస్తాయి. రోడ్లు, విద్య, ఆరోగ్య సంక్షేమం, నీటి సరఫరా, గృహనిర్మాణం, ఉపాధి కల్పన వంటి కీలక రంగాల ప్రణాళికలు ఈ గణాంకాల ఆదారంగానే రూపొందిస్తారు. అంటే విభిన్న విధానాలు, పథకాల రూపకల్పనలో ఈ గణాంకాలే కీలక పాత్ర పోషిస్తాయి. ఈ ప్రక్రియ విజయవంతం కావడం అనేది కేవలం ప్రభుత్వ కృషి ద్వారానే సాధ్యం కాదు... ప్రజలందరి భాగస్వామ్యం కూడా కీలకం. తమకు సంబంధించిన కచ్చితమైన, సంపూర్ణ సమాచారం అందించడం ప్రతీ పౌరుని కర్తవ్యం. ఇది కేవలం అధికార యంత్రాంగానికే పరిమితమైన ఒక లాంఛనం కాదు... జాతి నిర్మాణం దిశగా కీలకమైన ప్రక్రియ. భారతదేశ అభివృద్ధి యానంలో సెన్సస్ 2027 ఎంతో కీలక ప్రక్రియగా నిలవనుంది, దాని లక్ష్యాలేమిటి, ప్రాధాన్యత ఏమిటి, వినియోగ ప్రాధాన్యత ఎంత, అది అందించే వాటా ఏమిటన్న అంశాలన్నింటినీ ఈ సంచికలోని ముఖపత్ర కథనం వివరిస్తుంది.

వ్యక్తిత్వ విభాగంలో ప్రముఖ సాంప్రదాయ నృత్యకారిణి శ్రీమతి కుముదినీ లఖియా జీవన సంక్షిప్తాన్ని అందించాం. అలాగే ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాల్లో ఒకటైన 'ఆహార ధాన్యాల నిల్వ పథకం'తో పాటు గత 15 రోజుల కాలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న కార్యక్రమాల వివరాలు కూడా అందించాం.


ఇవి పత్రిక తొలి పేజీ లోపలి భాగంలో 'మన్ కీ బాత్' ప్రత్యేక కథనం, వెనుక కవర్ పేజీపై "దేవభూమి" ఉత్తరాఖండ్‌లో చార్ ధామ్ యాత్ర ప్రారంభమైన సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పంచుకున్న సందేశం, రాసిన లేఖలోని ప్రధానాంశాలు ప్రచురించాం.

***మీ అమూల్యమైన సలహాలు పంపుతూ ఉండండి.***

*(ధీరేంద్ర ఓఝా)*

**హిందీ, ఇంగ్లీషు సహా 11 భాషల్లో పత్రికను చదవండి/డౌన్ లోడ్ చేసుకోండి.**
*https://newindiasamachar.pib.gov.in/*

# మెయిల్ బాక్స్






### పక్షం రోజుల తాజా సమాచార ఖని

నేను న్యూ ఇండియా సమాచార్ పత్రిక క్రమం తప్పకుండా చదివే పాఠకుడిని. సంపాదకీయం ద్వారా ఈ పత్రికలో ఏయే సమాచారం ఉన్నది పూర్తిగా తెలుసుకోగలుగుతున్నాను. ఈ సమాచారం ఆధారంగా ఈ పత్రిక పాఠకులకు ఎంతో ఉపయోగకరమన్న విషయం అర్థమవుతుంది. గత 15 రోజులకు సంబంధించిన సమాచార ఖని ఈ పత్రిక. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యమైన “అభివృద్ధి చెందిన భారత్” సాధనలో ఈ పత్రిక కీలక పాత్ర పోషిస్తుండటంతో నేను గర్వపడుతున్నాను.

balkrishnakasar5@gmail.com

### విస్తృతమైన సమాచారం

న్యూ ఇండియా సమాచార్ తాజా సంచిక సంక్షిప్త రూపంలో విస్తృత సమాచారంతో వెలువడుతోంది. నేను ఈ పత్రికను చాలా కాలం నుంచి చదువుతున్నాను. ఈ పత్రికలో అందిస్తున్న సమాచారం అద్భుతంగా ఉంటోంది. భారత కోస్తా తీర సంపద, దాని రవాణా సామర్థ్యాలకు సంబంధించిన ప్రత్యేక కథనంలో పాఠకులకు సంపూర్ణ సంతృప్తి కలిగించే సమాచారం అందించిన బృందమంతా ప్రశంసార్హులే. సమాచార సేకరణ, దాన్ని పాఠకులకు అందించడం రెండింటిలోనూ పత్రిక అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పింది. భారతదేశ సాగర సంపద ప్రాధాన్యత, షిప్పింగ్ పరిశ్రమలో దాని ప్రాబల్యంపై అందించిన కథనం ఒక సూచనల మార్గదర్శిగా ఉపయోగపడుతుంది. బాబూ జగ్జీవన్ రామ్‌పై వ్యాసం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కీర్తి శేషుడు, మహోన్నత నాయకుడు స్వర్గీయ జగ్జీవన్ రామ్ పట్ల అత్యున్నత గౌరవం, మర్యాద కలబోసి ఆ వ్యాసం రచించారు.

**మన్మోహన్ బహెద్ దధీచ్**
man.bahed82@gmail.com

### అత్యంత ప్రభావవంతమైన అద్భుత సమాచారం

“జాతీయ సాగర సంపద ప్రత్యేక సంచిక”గా వెలువడిన ఏప్రిల్ 5 సంచిక విషయపరిజ్ఞానం పరంగాను, ప్రభావపరంగాను అద్భుతం. ఒక అర్థశాస్త్ర ఉపాధ్యాయిని అయిన నేను ఈ ప్రత్యేక సంచిక ద్వారా అద్భుత ప్రయోజనం పొందాను. నా విద్యార్థులకు, భారతదేశం గురించిన సమగ్ర అవగాహన పెంచుకోవడంపై ఆసక్తి గల వారందరికీ ఈ పత్రిక చదవాల్సిందిగా నేను తప్పకుండా సిఫారసు చేస్తాను.

**డాక్టర్ జిజికుమారి. టి**
jijikumari@gmail.com

### ఈ పత్రిక భారత దేశానికి చెందిన పలు ఆసక్తికర అంశాలను తెలియజేస్తోంది

నేను న్యూ ఇండియా సమాచార్ ‘ఇ-సంచిక’ (e-magazine) క్రమం తప్పకుండా చదువుతూ ఉంటాను. భారతదేశానికి చెందిన పలు ఆసక్తికరమైన అంశాలను విస్తృతంగా అందచేస్తున్న పత్రిక ఇది.

sangitadatta937@gmail.com

### దేశ పురోగతి, సంక్షేమ పథకాలకు సంబంధించి తెలుసుకోగల అద్భుత సమాచారం అందించే పత్రిక

కేంద్ర ప్రభుత్వం ప్రచురిస్తున్న ఈ “న్యూ ఇండియా సమాచార్” పత్రిక దేశ పురోగతి, విభిన్న సంక్షేమ పథకాల గురించి తెలుసుకునేందుకు అద్భుతమైన మాధ్యమంగా నిలుస్తోంది. నేను ఈ పత్రిక క్రమం తప్పకుండా చదువుతూ ఉంటాను.

**రాజ్ కిశోర్ నాయక్**
rajkishorenayak405@gmail.com

ఉత్తర ప్రత్యుత్తరాల చిరునామా: రూమ్ నంబర్ -1077, సూచనా భవన్, సీజీఓ కాంప్లెక్స్, న్యూఢిల్లీ - 110003

**E-Mail: response-nis@pib.gov.in**

## సంక్షిప్త సమాచారం



## సుమారు రెండింతలు పెరిగిన మహిళా ఉపాధి సూచీ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో దేశవ్యాప్తంగా మహిళల అర్హతలకు దీటైన, తాజా ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయి. ఫలితంగా మహిళల ఉపాధి సూచీల్లో అసాధారణ పురోగతి ఏర్పడింది. గత ఏడు సంవత్సరాల కాలంలో కార్మిక శక్తిలో మహిళల భాగస్వామ్యం గణనీయంగా పెరిగింది. 2017-18 నాటికి 23.3 శాతంగా ఉన్న మహిళా భాగస్వామ్యం 2025 నాటికి 40 శాతానికి పెరిగింది. ఇదే కాలంలో జనాభాలో మహిళా కార్మిక భాగస్వామ్యం 22 శాతం నుంచి సుమారు 39 శాతానికి పెరిగింది. దీనికి తోడు మహిళల్లో నిరుద్యోగిత 5.6% నుంచి 3.1 శాతానికి తగ్గింది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలనే ఆకాంక్ష గల మహిళలు మరింత విజయం సాధిస్తున్నారనేందుకు ఇది సంకేతం. గత దశాబ్ది కాలంలో దేశంలో సామాజిక భద్రతా పరిధి సుమారు మూడింతలు పెరిగిందని కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవీయ తెలిపారు. 2015లో 19% ఉన్న ఈ కవరేజి 2025 నాటికి 64.3 శాతానికి పెరిగిందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా చేపట్టిన కార్మిక చట్టాల సంస్కరణలు, డిజిటల్ సమ్మిళితత్వం, సంక్షేమం లక్షిత వర్గాలకు అందేలా చూడటం కోసం చేపట్టిన చర్యలే ఈ విజయానికి దోహదపడ్డాయని ఆయన చెప్పారు.



### చారిత్రక గరిష్ఠ స్థాయిలో

## రూ.72,000 కోట్లు అధిగమించిన సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతులు...

"2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్" లక్ష్య సాధనలో మత్స్య రంగం కీలక పాత్ర పోషిస్తుంది. ఈ కారణంగానే కేంద్ర ప్రభుత్వం ఫిషరీస్, అక్వా కల్చర్ రంగంతో పాటు ఆధునిక విలువ జోడింపు వ్యవస్థల పటిష్ఠతకు, సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతుల పెంపునకు నిరంతరం కృషి చేస్తోంది. ఈ ప్రయత్నాలన్నింటి ఫలితంగా సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతులు జీవితకాల గరిష్ఠ స్థాయి రూ.72,000 కోట్లకు చేరాయి. పరిమాణంపరంగా చూసినట్లయితే 19.32 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకున్నాయి. భారత సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు రికార్డు స్థాయికి చేరడంలో ఫ్రొజెన్ రొయ్యల ఎగుమతులే రూ.47,973 కోట్ల వాటా కలిగి ఉన్నాయి.



## ప్రధానమంత్రి రాష్ట్రీయ
### బాల పురస్కారాలకు నామినేషన్లు

2026 సంవత్సరానికి ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారాలకు అర్హులైన అభ్యర్థుల నుంచి నామినేషన్లు ఆహ్వానిస్తున్నారు. నామినేషన్ల దాఖలుకు తుది గడువు 2026 జూలై 31. దేశవ్యాప్తంగా బాలలు సాధించిన అసాధారణ విజయాలు, ప్రతిభకు గుర్తింపుగా వార్షిక ప్రాతిపదికన ఈ అవార్డులు అందచేస్తారు. ధైర్య సాహసాలు, క్రీడలు, సమాజ సేవ, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణం, కళలు/సాంస్కృతిక రంగాల్లో జాతీయ స్థాయి గుర్తింపు పొందిన బాల బాలికలకు ఈ అవార్డులు ప్రదానం చేస్తారు. 2026 జూలై 31 నాటికి 5 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్కులై ఉండి దేశంలోనే నివశిస్తున్న, దేశ పౌరసత్వం గల బాలబాలికలందరూ ఈ అవార్డులకు అర్హులే. జాతీయ అవార్డుల పోర్టల్ https://awards.gov.in ద్వారా మాత్రమే నామినేషన్లను అనుమతిస్తారు. అవార్డులకు ఎవరికి వారే స్వయంగా నామినేషన్లు సమర్పించవచ్చును లేదా ఎవరినైనా నామినేట్ చేస్తూ మరొకరు కూడా సిఫారసు చేయవచ్చును - ఈ తరహా రెండు నామినేషన్లను పరిశీలనలోకి తీసుకుంటారు.



## యూజర్ డేటాను భారత్‌లోనే భద్రపరచనున్న ఆన్‌లైన్ గేమింగ్ విభాగాలు

ఆన్‌లైన్ మనీ గేమ్స్ ద్వారా నానాటికీ పెరుగుతున్న ముప్పు నుంచి దేశ పౌరులను రక్షించడం; ఇ-స్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషల్ గేమ్స్‌కు అనుకూల వాతావరణం కల్పించడం లక్ష్యంగా 2025 సంవత్సరం ఆగస్టు నెలలో ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ చట్టం 2025ని పార్లమెంటు ఆమోదించింది. దీనికి కొనసాగింపుగా కేంద్ర ప్రభుత్వం గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ నిబంధనలు, 2026ను నోటిఫై చేసింది. ఆ నిబంధనలు 2026 మే ఒకటో తేదీ నుంచి అమలులోకి వచ్చాయి.

- ఏదైనా ఒక ఆన్‌లైన్ గేమ్ "ఆన్‌లైన్ మనీ గేమ్" (నిషిద్ధ క్రీడ) కోవలోకి వస్తుందా లేదా "ఆన్‌లైన్ సోషల్ గేమ్" లేదా "ఇ-స్పోర్ట్" కిందకు వస్తుందా నిర్ధారించేందుకు నిర్దిష్ట కాలపరిమితి గల స్పష్టమైన, పారదర్శకమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తారు.
- ఆన్‌లైన్ సోషల్ గేమ్స్, ఇ-స్పోర్ట్స్‌కు డిజిటల్ రెగ్యులేటర్‌గా వ్యవహరించేందుకు ఒక "ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ"ని ఏర్పాటు చేస్తారు.
- సాధారణంగా అయితే ఒక ఆన్‌లైన్ గేమ్ ఏదీ ఈ యంత్రాంగం వద్ద రిజిస్టర్ చేయించుకోవలసిన అవసరం ఉండదు. కాని ఏదైనా గేమ్ లేదా గేమింగ్ విభాగానికి రిజిస్ట్రేషన్ అవసరమని కేంద్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా నిర్దేశించినట్లయితే దానికి రిజిస్ట్రేషన్ తప్పనిసరి.
- 'ఇ-స్పోర్ట్స్'కి మాత్రం రిజిస్ట్రేషన్ అవసరం. నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ చట్టం 2025 కింద గుర్తింపు పొందిన ఇ-స్పోర్ట్స్‌ను పైన పేర్కొన్న సంస్థ రిజిస్టర్ చేస్తుంది.
- యూజర్ డేటాను ఆయా సంస్థలు దేశంలోనే స్టోర్ చేయాలని, నిర్దిష్ట కాలపరిమితి పాటు భద్రంగా కాపాడాలని 17వ నిబంధన స్పష్టీకరిస్తోంది.
- "మనీ గేమ్" వర్గీకరణలోకి వచ్చే అన్ని ఆన్‌లైన్ గేమ్‌ల పేర్లు, వివరాలు ఈ అథారిటీ తన వెబ్‌సైట్ లేదా మొబైల్ అప్లికేషన్‌లో ప్రజల పరిశీలన కోసం అందుబాటులో ఉంచుతుంది.
- వినియోగదారుల ఫిర్యాదుల పరిశీలనకు ప్రతీ గేమింగ్ కంపెనీ ఒక యంత్రాంగం ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. తన ఫిర్యాదుపై కంపెనీ స్పందించిన తీరుకు ఆ వ్యక్తి అసంతృప్తి చెందినట్లయితే 30 రోజుల్లోగా సంబంధిత యంత్రాంగంలో ఫిర్యాదు దాఖలు చేయవచ్చు.





### ఫుడ్ ప్రాసెసింగ్ పిఎల్ఐ పథకం ద్వారా
### 3.39 లక్షల ఉద్యోగాల కల్పన

కేంద్ర ప్రభుత్వం 2021-22 ఆర్థిక సంవత్సరం నుంచి 2026-27 ఆర్థిక సంవత్సరాల మధ్య కాలానికి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహకాల పథకం (పిఎల్ఐఎస్ఎఫ్‌పిఐ) కింద రూ.10,900 కోట్లు కేటాయించింది. భారతీయ ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలు అమ్మకాలు, బ్రాండ్ ప్రచారాన్ని విస్తరించుకోవడం ద్వారా ప్రపంచ శ్రేణి కంపెనీలుగా పరివర్తన చెందడాన్ని ప్రోత్సహించడం ఈ పథకం లక్ష్యం. 2026 ఫిబ్రవరి నాటికి 274 ప్రాజెక్టు ప్రదేశాలకుగాను 165 దరఖాస్తులను ఆమోదించారు. ఫలితంగా రూ.2,162.55 కోట్ల విలువ గల ప్రోత్సాహకాలు పంపిణీ చేశారు. ఈ ప్రాజెక్టులు 3.39 లక్షల ఉద్యోగావకాశాలు కల్పించాయి. వార్షిక ఫుడ్ ప్రాసెసింగ్, నిల్వ సామర్థ్యం 34 లక్షల టన్నుల మేర పెరిగింది.



### 99వ రామ్‌సార్ సైట్‌గా
### షెఖా ఝీల్ పక్షి సంరక్షణ కేంద్రం

ఉత్తర్ ప్రదేశ్‌లోని అలీగఢ్‌లో ఉన్న షెఖా ఝీల్ పక్షి సంరక్షణ కేంద్రాన్ని 99వ రామ్‌సార్ సైట్‌గా కేంద్ర పర్యావరణం, అడవులు, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ఏప్రిల్ 22వ తేదీన ప్రకటించారు. ఫలితంగా ఉత్తర్ ప్రదేశ్‌లో రామ్‌సార్ సైట్ల సంఖ్య 12కి పెరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం తన పర్యావరణ వ్యవస్థను పునరుజ్జీవింపచేసుకునే కృషి జోరందుకుందని; ప్రత్యేకించి జంతు జాతులకు ప్రకృతిసిద్ధమైన ఆవాసం అయిన చిత్తడి నేలలు, ప్రాంతాల సంరక్షణకు భారతదేశం చేస్తున్న కృషికి ప్రపంచ సమాజం ప్రశంసలు లభిస్తున్నాయని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. ఈ షెఖా ఝీల్ సెంట్రల్ ఆసియా నుంచి ఎగురుకుంటూ వచ్చే వలస పక్షులకు ప్రత్యేకించి బాతులు, రంగు రంగుల స్టార్క్‌లు, ఇతర రకాల పక్షులకు కీలక విశ్రాంతి స్థావరంగా నిలుస్తోంది.





# ఆహార భద్రతకు భరోసా

**దేశంలోను, ప్రపంచ స్థాయిలోనూ నానాటికీ పెరుగుతున్న ఆహార ధాన్యాల అవసరాన్ని తీర్చేందుకు సహకార రంగంలో ప్రవేశపెట్టిన ప్రపంచంలోనే అతి పెద్దదైన 'ఆహార ధాన్యాల నిల్వ పథకం' రైతులకు ప్రయోజనకారి కావడంతోపాటు దేశ ఆర్థిక వ్యవస్థను కూడా బలోపేతం చేసింది. ఈ పథకం 2023, మే 31వ తేదీన కేంద్ర మంత్రిమండలి ఆమోదం పొంది, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా 2024, ఫిబ్రవరి 24వ తేదీన ప్రారంభమైన నాటి నుంచి రైతుల ఆదాయాలు విశేషంగా పెరగడానికి దోహదపడింది.**

సహకార రంగంలో ప్రపంచంలోనే అతి పెద్దదైన ఆహార ధాన్యాల నిల్వ పథకం ద్వారా పిఏసిఎస్ (ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు) స్థాయిలో అత్యంత అవసరమైన వ్యవసాయిక అవసరాలు తీర్చేందుకు కృషి జరుగుతోంది. ఇది దేశంలో ఆహార భద్రతకు దోహదపడటంతో పాటు ఆహార ధాన్యాలు వృథా కావడాన్ని తగ్గిస్తుంది. దీనికి తోడు రైతులు తమ ఉత్పత్తులకు మెరుగైన ధరలు పొందగలుగుతున్నారు. ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఈ ప్రాజెక్టు ఇంటర్-మినిస్టీరియల్ కమిటీ, జాతీయ స్థాయి సమన్వయ కమిటీ, రాష్ట్ర స్థాయి సహకార అభివృద్ధి కమిటీ, జిల్లా స్థాయి సహకార అభివృద్ధి కమిటీ పర్యవేక్షణలో అమలు జరుగుతోంది. దేశంలో ఆహార ధాన్యాల నిల్వ సామర్థ్యం తగినంతగా లేకపోవడాన్ని నివారించి, వ్యవసాయ మౌలిక వసతుల నిర్మాణం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం "సహకార రంగంలో ప్రపంచంలోనే అతి పెద్దదైన ఆహార ధాన్యాల నిల్వ" పథకాన్ని ఆమోదించింది. ఈ పథకం కింద పిఏసిఎస్‌లు, ఇతర సహకార సంఘాల స్థాయిలో గిడ్డంగులు, ప్రత్యేకంగా అద్దెకు తీసుకున్న కేంద్రాలు, ప్రాసెసింగ్ యూనిట్లు, చౌక ధరల దుకాణాల నిర్మాణం చేపడతారు. ఇందుకు అవసరం అయిన నిధులు వ్యవసాయ మౌలిక వసతుల నిధి (ఏఐఎఫ్), వ్యవసాయ మార్కెటింగ్ మౌలిక వసతుల పథకం (ఏఎంఐ), వ్యవసాయ యాంత్రికీకరణ కార్యక్రమం సబ్-మిషన్ (ఎస్ఎమ్ఏఎమ్),

*కార్యక్రమంలో భాగస్వాములైన సహకార సంఘాలపై ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గించేందుకు ఈ ప్రణాళిక NABARD ప్రత్యేక రీఫైనాన్స్ పథకాన్ని వినియోగించుకుంటుంది. ప్రపంచంలోనే అతి పెద్దదైన ఈ ఆహార ధాన్యాల నిల్వ పథకంలో భాగంగా ఏఐఎఫ్ ద్వారా అందుబాటులో ఉన్న 3% వడ్డీ రాయితీని కూడా కలిపినట్లయితే పిఏసిఎస్‌లకు వర్తించే వాస్తవ రుణ వడ్డీరేటు 1% కన్నా తక్కువే ఉంటుంది.*

ప్రధానమంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల (పిఎమ్ఎఫ్ఎమ్ఈ) పథకం ద్వారా అందుబాటులో ఉండే నిధులు వినియోగించుకుంటారు. గిడ్డంగుల నిర్మాణం కోసం తీసుకునే రుణాలపై పిఏసిఎస్‌లకు వడ్డీ రాయితీ ప్రయోజనం కల్పిస్తారు. ఏఎంఐ పథకంలో భాగంగా ఆహార ధాన్యాల నిల్వ వసతుల నిర్మాణం కోసం 33% సబ్సిడీ అందజేస్తారు. వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ పిఏసిఎస్‌లకు రుణ గ్యారంటీ

### ఆహార ధాన్యాల నిల్వ కోసం ఏఎమ్ఐ పథకం సవరణ

సమకూర్చుకోవలసిన మార్జిన్ మనీ పరిమాణాన్ని 20% నుంచి 10% నికి తగ్గించారు.

**మైదాన ప్రాంతాలకు మెట్రిక్ టన్నుకు**
**7,000**
రూపాయలు: ఒక్కో మెట్రిక్ టన్ను సామర్థ్యానికి నిర్మాణ వ్యయాన్ని రూ.3,000-3,500కి సవరించారు.

**ఈశాన్య ప్రాంతాలకు మెట్రిక్ టన్నుకు**
**8,000**
రూపాయలు: ఒక్కో మెట్రిక్ టన్ను సామర్థ్యానికి నిర్మాణ వ్యయాన్ని రూ.4,000 నుంచి పైకి పెంచారు.

- పిఏసిఎస్‌లకు అందించే సబ్సిడీ పరిమాణాన్ని 25% నుంచి 33.33 శాతానికి పెంచారు. (నిర్దిష్టంగా చెప్పాలంటే నిర్మాణ వ్యయాన్ని మైదాన ప్రాంతాల్లో అయితే ఒక్కో మెట్రిక్ టన్నుకు రూ.875 నుంచి రూ.2,333కి; ఈశాన్య ప్రాంతాల్లో అయితే ఒక్కో మెట్రిక్ టన్నుకు రూ.1,333.33 నుంచి రూ.2,666కి పెంచారు).
- పిఏసిఎస్‌కు అనుమతించిన మొత్తం సబ్సిడీలో మూడింట ఒక వంతు భాగాన్ని అంతర్గత రోడ్లు, వెయింగ్ బ్రిడ్జిలు, ప్రహరీ గోడల వంటి మౌలిక వసతుల కోసం అదనపు సబ్సిడీగా అందించే ఏర్పాటు కూడా చేశారు.



### పథకంలో భాగంగా ఏర్పాటయ్యే వసతులు

- గ్రామీణ ప్రాంతాల్లో పిఏసిఎస్ లు/సహకార సంఘాల నిర్వహణలో గిడ్డంగుల నిర్మాణం
- యంత్రపరికరాలు అద్దెకు ఇచ్చే కేంద్రాలు ఏర్పాటు
- ప్రాసెసింగ్ కేంద్రాల నిర్మాణం
- చౌక ధరల దుకాణాలు (రేషన్ షాప్‌ల) ఏర్పాటు

### ఆహార ధాన్యాల నిల్వ పథకం పురోగతి

ఆహార ధాన్యాల నిల్వ పథకంలో భాగంగా గిడ్డంగుల నిర్మాణం కోసం **560** సహకార సంఘాల గుర్తింపు

సహకార సంఘాల స్థాయిలో **120** గిడ్డంగుల నిర్మాణం

గిడ్డంగుల నిర్మాణం కోసం **426** డిపిఆర్‌లు దాఖలు

ఈ చర్యలన్నింటి ఫలితంగా **72,702** మెట్రిక్ టన్నుల స్టోరేజి సామర్థ్యం కల్పన

*(గమనిక : 2026 జనవరి 20 నాటికి అందుబాటులో ఉన్న గణాంకాల ఆధారంగా)*

### ఆహార ధాన్యాల నిల్వ వసతుల ఏర్పాటు విధివిధానాలు

- పిఏసిఎస్‌లు/సహకార సంఘాల గుర్తింపు బాధ్యత రాష్ట్ర సహకార శాఖదే.
- గిడ్డంగి ఏర్పాటు చేయనున్న ప్రాంతం ఆధారంగా డిపిఆర్ (ప్రాజెక్టు రిపోర్ట్) తయారీ.
- నిర్దిష్ట డిజైన్, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా గిడ్డంగి నిర్మాణం ప్రారంభం
- సుమారు 6 నెలల కాలంలో గిడ్డంగి నిర్మాణం పూర్తి

**9** సంవత్సరాల కాలానికి భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) అద్దె గ్యారంటీ

అతి తక్కువ వడ్డీ **(సుమారు 1%)** 33% వరకు సబ్సిడీతో అతి తక్కువ వడ్డీపై రుణాల లభ్యత.




కాలపరిమితిని 2+5 సంవత్సరాల నుంచి 2+8 సంవత్సరాలకు పొడిగించింది.


దేశంలో ఆహార ధాన్యాల నిల్వ మౌలిక వసతుల ప్రాధాన్యాన్ని కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షా నొక్కి చెబుతూ రాబోయే సంవత్సరాల్లో దేశంలో ఆహార ధాన్యాల నిల్వ మౌలిక వసతుల సామర్థ్యాన్ని మూడింతలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అందులో రెండింతలు అదనపు సామర్థ్యం సహకార సంఘాలే కల్పిస్తాయని చెప్పారు. ఇది కేవలం పిఏసిఎస్‌ల బాధ్యతే కాదని, అందరి బాధ్యత అని నొక్కి చెప్పారు. తహసీల్ స్థాయిలో సహకార పాల ఉత్పత్తుల కేంద్రాలు, రాష్ట్ర స్థాయిలో మార్కెంటిగ్ ఫెడరేషన్లు, జిల్లా స్థాయిలో సహకార బ్యాంకుల ఆర్థిక సహాయంతో జిల్లా స్థాయి విక్రయ-కొనుగోలు యూనియన్లు భారీ గిడ్డంగుల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం దేశంలో 70% ఆహార ధాన్యాలను ఉత్తర భారతదేశం నుంచి ప్రత్యేకించి పంజాబ్, హరియాణా నుంచి సేకరిస్తున్నామంటూ సేకరణ, నిల్వ, పంపిణీ కార్యక్రమాలన్నింటినీ ప్రాంతీయంగా కూడా అనుసంధానించినట్లయితే రవాణా వ్యయాలను 30-40 శాతం తగ్గించుకోవచ్చునని మంత్రి సూచించారు. ●

జనగణన 2027 ముఖపత్ర కథనం

## భారత జనగణన

### బలమైన పునాదిగా

# పురోగమనం, పురోభివృద్ధి



*భారత జనగణన కేవలం జనాభా లెక్కలకు పరిమితం కాదు; యావద్దేశానికీ వర్తించే విధానాల రూపకల్పనకు అదే వెన్నుదన్ను. ప్రతి దశాబ్దారంభంలో కొనసాగే ఈ ప్రక్రియ కోవిడ్-19 మహమ్మారి వల్ల 2021లో వాయిదా పడి, 2026 ఏప్రిల్‌లో ప్రారంభమైంది. అయినప్పటికీ, 'వికసిత భారత్'కు బలమైన పునాది వేయడానికి ఇప్పుడిది సిద్ధమవుతోంది. ఆధునిక సాంకేతికత, డిజిటల్ విప్లవ సమ్మేళనంతో స్వీయ నమోదు సహా కులగణన కూడా భాగంగా సాగే ఈ కసరత్తు దేశ ఉజ్వల భవితకు బాటలు వేస్తుంది. అలాగే, 150 ఏళ్ల వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రస్తుత 'అమృతకాలం'లో నిర్వహించే జనగణన-2027 పౌరులందరి వివరాలను, భాగస్వామ్యాన్ని, పురోగమనాన్ని నమోదు చేస్తూ దేశ భవితను నిర్వచిస్తుంది. ఇది లెక్కలకు పరిమితం కాదు.. 'స్వయంసమృద్ధ భారత్' పరిణామాత్మక ప్రగతి గాథా రచనకూ శ్రీకారం చుడుతుంది.*

భారత జనగణన-2027 గణాంకాల సేకరణకు మాత్రమే పరిమితం కాదు; ఇది దేశ భవిష్యత్ ప్రస్థానానికి దిశానిర్దేశం చేసే సమగ్ర జాతీయ కసరత్తు. భారత్ ప్రతిబింబాన్ని జాతికి ప్రదర్శించే దర్పణం. దేశం ఆత్మను అర్థం చేసుకుని, భవిష్యత్తుకు రూపమిచ్చే మహత్తర యజ్ఞమిది. భారతదేశం సరికొత్త కోణంలో అంతర్దర్శనం చేసుకునే అవకాశమిస్తుంది. మానవ వనరులు, వైవిధ్యం, సమస్యలు, అపార సామర్థ్యాలను అంచనా వేసుకునే తరుణం. కాబట్టి, ఇది గణాంక సమాహారం కాదు.. దశాబ్దానికి ఓసారి అనుసరించే ఆచారం కాదు.. దేశ శక్తిసామర్థ్యాలను ప్రతిబింబించే నిజమైన అద్దం. భవిష్యత్తుకు పునాది వేయగల శక్తిమంతమైన సాధనం. నేటి భారత్ శరవేగంగా పురోగమిస్తున్న నేపథ్యంలో 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యం ముంగిట జనగణన-2027 మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. వాస్తవానికి జనగణన అత్యంత జాతీయ ప్రాథమ్యం గల అంశం... దీని ద్వారా లభించే సమాచారం రాబోయే దశాబ్దంలో దేశ విధానాలు, కార్యక్రమాల రూపకల్పనకు కీలక పునాది అవుతుంది.

### విధాన రూపకల్పనకు దృఢమైన పునాది

దేశ స్వాతంత్ర్యానంతరం 1951లో ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టడం ద్వారా ఒక జాతి మనుగడలో అత్యంత ప్రాధాన్యంగల జనగణనకు భారత తొలి హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభ్భాయ్ పటేల్ శ్రీకారం చుట్టారు.అప్పట్లో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ ఇలా అన్నారు.. "జనగణన సంప్రదాయం అత్యంత పురాతనం... ఇది కేవలం ప్రజల సంఖ్యను లెక్కించడానికి పరిమితం కాదు. పాలన విధానాల రూపకల్పనలో కీలక పాత్ర పోషించే సమాచార సేకరణగా దీన్ని పరిగణించాలి. ఈ సమాచార సేకరణతో సామాజికంగా అత్యంత ప్రాధాన్యంగల శాస్త్రీయ గణాంకాలు మనకు లభ్యమవుతాయి. అనేక సందర్భాల్లో ఇవి మన ఆర్థిక విధానాలకే కాకుండా ఇతరత్రా అంశాల్లోనూ ఉపయుక్త



# జనగణన: ప్రాచీన, సుసంపన్న వారసత్వం

*భారత్‌లో తొలి సమకాలీన జనగణనను 1881లో నిర్వహించినప్పటికీ, దేశంలో ఈ ప్రక్రియ సంబంధిత ప్రస్తావనలు అనేక ప్రాచీన గ్రంథాల్లో కనిపిస్తాయి. కౌటిల్యుడి అర్థశాస్త్రం (క్రీ.పూ. 321–296) సహా అబుల్ ఫజల్ రచించిన 'ఐయిన్-ఇ-అక్బరీ'లోనూ ఈ కసరత్తును సూచించే అంశాలున్నాయి....*

- జనగణన నిర్వహణలో భారతదేశానికి ప్రాచీన, సుసంపన్న సంప్రదాయం ఉంది. జనగణన సంబంధిత తొలి ప్రస్తావన కౌటిల్యుడి 'అర్థశాస్త్రం' (క్రీ.పూ. 321–296) లో కనిపిస్తుంది.
- మొఘల్ చక్రవర్తి అక్బర్ హయాంలో అబుల్ ఫజల్ రచించిన 'ఐయిన్-ఇ-అక్బరీ'లో కూడా జనగణన కసరత్తు ప్రస్తావన ఉంది.
- ఆధునిక శాస్త్రీయ రూపంలో తొలి జనగణన 1865–1872 మధ్య అసమకాలీన ప్రక్రియగా సాగింది.

**స్వాతంత్ర్యానంతరం జనగణన కసరత్తు (1951–2011)**

వలస పాలన నుంచి విముక్తమయ్యాక దేశంలో తొలి జనగణన నిర్వహించిన సంవత్సరం **1951**





అనంతరం ప్రతి 10 ఏళ్లకు ఒకసారి వంతున చివరి జనగణన చేపట్టిన సంవత్సరం

**2011**

ఆ తర్వాత 2021లో చేపట్టాల్సిన ఈ ప్రక్రియ కోవిడ్-19 మహమ్మారి వల్ల ఆగిపోగా, ప్రస్తుతం కొనసాగుతోంది.

మార్గనిర్దేశం చేస్తాయి. సాక్షాత్తూ జనాభా సిద్ధాంతమే ఆర్థిక శాస్త్రంలో ఆకర్షణీయ అంశం. ఈ సిద్ధాంతాలను నిశితంగా పరీక్షించి, వాటి మధ్య వాస్తవ బంధాన్ని సరితూచడంలో జనగణన మనకు తోడ్పడుతుంది" అన్నారు.

జనగణన ద్వారా లభించే సమాచారం ప్రభుత్వ విధానాలకు మూలస్తంభం కాగలదన్నది వాస్తవం. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యం, ఉపాధి, గ్రామీణ–పట్టణాభివృద్ధి తదితర రంగాల్లో విధానాల రూపకల్పన దిశగా నిర్దిష్ట, ప్రభావశీల పునాది వేస్తుంది. సామాజిక సౌహార్దతను బలోపేతం చేసి, సమానత్వానికి దారులు వేస్తుంది. అభివృద్ధి పరుగులో వెనుకబడిన వర్గాలను గుర్తించడమే కాకుండా పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధికి దోహదం చేసే ప్రభుత్వ పథకాలు మరింత లక్ష్యబద్ధంగా, సమర్థంగా అమలయ్యేందుకు తోడ్పడుతుంది. ప్రగతి కాంతులు సమాజంలోని చిట్టచివరి అంచెలోగల వ్యక్తి జీవనంలోనూ వెలుగు నింపేలా చూస్తుంది.

నేటి కాలంలో గణాంకాల ప్రాధాన్యాన్ని యావత్ ప్రపంచం అంగీకరిస్తోంది. ఏ దేశంలోనైనా ప్రస్తుత వాస్తవాన్ని, భవిష్యత్తు కర్తవ్యాన్ని నిర్వచించే కీలక పాత్రను పోషించేది సమాచారమే. దైనందిన జీవనంలో సమాచారం ఎంత కీలకమనే దానిపై మనం అరుదుగా దృష్టి సారిస్తాం..

అప్పట్లో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ ఇలా అన్నారు.. "జనగణన సంప్రదాయం అత్యంత పురాతనం... ఇది కేవలం ప్రజల సంఖ్యను లెక్కించడానికి పరిమితం కాదు. పాలన విధానాల రూపకల్పనలో కీలక పాత్ర పోషించే సమాచార సేకరణగా దీన్ని పరిగణించాలి. ఈ సమాచార సేకరణతో సామాజికంగా అత్యంత ప్రాధాన్యంగల శాస్త్రీయ గణాంకాలు మనకు లభ్యమవుతాయి. అనేక సందర్భాల్లో ఇవి మన ఆర్థిక విధానాలకే కాకుండా ఇతరత్రా అంశాల్లోనూ ఉపయుక్త మార్గనిర్దేశం చేస్తాయి. సాక్షాత్తూ జనాభా సిద్ధాంతమే ఆర్థిక శాస్త్రంలో ఆకర్షణీయ అంశం. ఈ సిద్ధాంతాలను నిశితంగా పరీక్షించి, వాటి మధ్య వాస్తవ బంధాన్ని సరితూచడంలో జనగణన మనకు తోడ్పడుతుంది" అన్నారు.

జనగణన ద్వారా లభించే సమాచారం ప్రభుత్వ విధానాలకు

## జనగణన లక్ష్యాలు, ప్రాధాన్యం, ప్రయోజనం

**లక్ష్యం**

పట్టణం, గ్రామం, వార్డుల స్థాయిలో ప్రాథమిక సమాచార కీలక వనరు జనగణనే. పాలనలో ఇదొక ప్రధాన ఉపకరణం మాత్రమేగాక రాబోయే దశాబ్దంలో దేశాభివృద్ధి ప్రణాళికలకు పునాది.

**ప్రాధాన్యం**

జనాభా, ఆర్థిక, మానవ, సమాజ, గణాంక తదితర శాస్త్రాల సంబంధిత అనేక రంగాల్లో పరిశోధకులకు, నిపుణులకు అద్భుత సమాచార వనరు జనగణనే. దేశం-ప్రజల భిన్నత్వంతోపాటు వైవిధ్యాన్ని అవగతం చేసుకుంటూ అధ్యయనం కొనసాగించడంలో అత్యంత ప్రధానోపకరణం జనగణనే!

**ప్రయోజనం**

గృహ వసతి స్థితిగతులు, కనీస సౌకర్యాలు, ఆస్తులు, జన గణాంకాలు, మతం, షెడ్యూల్డ్ కులాలు-తెగలు, భాష, అక్షరాస్యత, విద్య, ఆర్థిక కార్యకలాపాలు, వలస, సంతానోత్పత్తి వంటి అనేకానేక అంశాలపై విపుల గణాంకాలను సమకూర్చేది జనగణనే. ప్రగతి ప్రణాళికల రూపకల్పనలో ఈ సమాచారం విస్తృతంగా ఉపయోగపడుతుంది.

## రెండు దశల్లో జనగణన

### 1వ దశ

గృహాల లెక్కింపు, గృహవసతి గణన (హెచ్ఎల్ఓ): రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు అనుకూల సమయంలో ఈ ఏడాది ఏప్రిల్-సెప్టెంబరు నెలల మధ్య 30 రోజులపాటు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. దీనికి ముందు 15 రోజులపాటు 'స్వీయ నమోదు'కు అవకాశం కల్పిస్తారు.

- ఈ దశలో గృహాల స్థితిగతులు, కుటుంబాలకు లభించే కనీస సౌకర్యాలు, వారి ఆస్తుల సమాచారం సేకరిస్తారు. ఈ మేరకు 1వ దశలో 33 ప్రశ్నలు ఉండగా, వీటిని ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు.

### 2వ దశ

జనాభా లెక్కింపు: ఈ ప్రక్రియను 2027 ఫిబ్రవరిలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తారు. అయితే, హిమపాతం అధికంగా గల లద్దాఖ్, జమ్మూ, కాశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ వంటి ప్రాంతాల్లో మాత్రం 2026 సెప్టెంబరులోనే నిర్వహిస్తారు.

- ఈ దశలోనే కులగణన కూడా చేపడతారు.
- జనాభా గణాంకాలు, సామాజిక-ఆర్థిక పరిస్థితులు, విద్య, వలస, సంతానోత్పత్తి తదితర అంశాలపై ప్రతి వ్యక్తి నుంచి సమాచారం సేకరిస్తారు.



**ప్రస్తుత జనగణన 16వ దఫా సాగుతుండగా, స్వాతంత్ర్యం తర్వాత 8వ సారి నిర్వహిస్తున్నారు.**

మూలస్తంభం కాగలదన్నది వాస్తవం. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యం, ఉపాధి, గ్రామీణ–పట్టణాభివృద్ధి తదితర రంగాల్లో విధానాల రూపకల్పన దిశగా నిర్దిష్ట, ప్రభావశీల పునాది వేస్తుంది. సామాజిక సౌహార్దతను బలోపేతం చేసి, సమానత్వానికి దారులు వేస్తుంది. అభివృద్ధి పరుగులో వెనుకబడిన వర్గాలను గుర్తించడమే కాకుండా పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధికి దోహదం చేసే ప్రభుత్వ పథకాలు మరింత లక్ష్యబద్ధంగా, సమర్థంగా అమలయ్యేందుకు తోడ్పడుతుంది. ప్రగతి కాంతులు సమాజంలోని చిట్టచివరి అంచెలోగల వ్యక్తి జీవనంలోనూ వెలుగు నింపేలా చూస్తుంది.


నేటి కాలంలో గణాంకాల ప్రాధాన్యాన్ని యావత్ ప్రపంచం అంగీకరిస్తోంది. ఏ దేశంలోనైనా ప్రస్తుత వాస్తవాన్ని, భవిష్యత్తు కర్తవ్యాన్ని నిర్వచించే కీలక పాత్రను పోషించేది సమాచారమే. దైనందిన జీవనంలో సమాచారం ఎంత కీలకమనే దానిపై మనం అరుదుగా దృష్టి సారిస్తాం.. కానీ, దేశాభివృద్ధి దిశను నిర్దేశించే శక్తిమంతమైన ఉపకరణం మాత్రం అదే. అయితే, ప్రభుత్వ విధానాల రూపకల్పన నుంచి జాతీయ ప్రగతి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల దాకా సమస్తానికీ సమాచారమే పునాది. పరిశోధనలకు తోడ్పడుతూ, దేశ ఆర్థిక వ్యవస్థకు సమగ్ర రూపాన్నివ్వడంలోనూ సమాచారమే సూత్రధారి. ప్రసిద్ధ అమెరికా గణాంక శాస్త్రవేత్త విలియమ్ ఎడ్వర్డ్స్ డెమింగ్– "సమాచార రహితులైతే, మీరు కేవలం అభిప్రాయాలు గల వ్యక్తిగా మిగిలిపోతారు" అని ఒక్క ముక్కలో తేల్చి చెప్పారు. అంటే– ఆలోచన, విధానం, ప్రణాళిక.. వంటివి ఏవైనా– బలపడటానికి, స్థిరపడటానికి మూలం సమాచారమే!

### గణన మహాయజ్ఞం

మన ఆధ్యాత్మిక గ్రంథాల ప్రకారం– అభీష్ట సిద్ధి కోసం నిర్వహించేది యజ్ఞం. అలాగే, ప్రగతిని ప్రోత్సహించడం, నిర్దిష్ట అవసరాలను తీర్చడంలోనూ ఒక ఉపకరణం. ఈ క్రమంలో జనగణన-2027 ఒక

# ప్రపంచంలోనే అత్యంత భారీ జనగణన

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు



*నా ప్రియ దేశవాసులారా!*

*మన దేశంలో నేడు అత్యంత కీలక కార్యక్రమం కొనసాగుతోంది. దీని గురించి ప్రతి భారతీయుడూ తెలుసుకోవాలి. ఇది భారత జనాభా లెక్కింపు ప్రక్రియ... ప్రపంచంలోనే అత్యంత భారీ జనగణన యజ్ఞం. ఇలాంటి మునుపటి కసరత్తులో భాగస్వాములైన ప్రజానీకానికి ఈసారి విభిన్న అనుభవం కలుగుతుంది.*

- *జనగణన-2027 పూర్తిగా డిజిటల్ రూపంలో కొనసాగుతుంది. అధికారికంగా సేకరించే సమాచారం నేరుగా డిజిటల్ రూపంలోనే నమోదవుతుంది. ఇంటింటికీ వెళ్లే లెక్కింపు సిబ్బంది మొబైల్ యాప్ ఉపయోగిస్తారు. మీతో మాట్లాడిన తర్వాతే మీ వివరాలను అందులో వారు నమోదు చేస్తారు.*

- *ఈసారి మీ భాగస్వామ్యం మరింత సరళంగా ఉంటుంది. మీ సమాచారాన్ని మీరే స్వయంగా నమోదు చేసుకోవచ్చు. లెక్కింపు సిబ్బంది మీ ఇంటికి వచ్చే 15 రోజుల ముందే ఈ సదుపాయం మీకు అందుబాటులో ఉంటుంది. మీ వివరాలన్నీ మీకు సానుకూల రీతిలోనే నమోదు చేయవచ్చు. స్వీయ నమోదు పూర్తయ్యాక మీకొక ప్రత్యేక 'గుర్తింపు సంఖ్య' మొబైల్ లేదా మెయిల్కు సందేశం రూపంలో వస్తుంది. అటుపైన లెక్కింపు సిబ్బంది మీ ఇంటికొచ్చినప్పుడు ఆ 'గుర్తింపు సంఖ్య' (ఐడీ)ను చూపి, వివరాలను ధ్రువీకరించుకోవచ్చు. కాబట్టి, మరోసారి వివరాలన్నీ ఏకరవు పెట్టే అవసరం ఉండదు. దీనివల్ల మీ సమయం ఆదాతోపాటు గణన ప్రక్రియ కూడా సరళమవుతుంది.*

- *స్వీయ నమోదు ముగిసిన రాష్ట్రాల్లో జనగణన సిబ్బంది గృహాల లెక్కింపు ప్రారంభించారు. ఇప్పటిదాకా సుమారు ఒక కోటి ఇరవై లక్షల కుటుంబాల గృహగణన పూర్తయింది.*

- *జనగణన- ప్రభుత్వ కర్తవ్యం మాత్రమే కాదు.. ప్రజానీకం సమష్టి బాధ్యత. మీ అందరి భాగస్వామ్యం అత్యంత కీలకం. మీరిచ్చే సమాచారం పూర్తి రహస్యంగా, డిజిటల్ భద్రతతో సురక్షితంగా ఉంటుంది. కాబట్టి, మనమంతా భాగస్వాములమై జనగణన-2027 ప్రక్రియను విజయవంతం చేద్దాం రండి..*


## ఒక్క ఫోన్ కాల్, సంపూర్ణ సమాచారం


ఉచిత ఫోన్ నం. **1855** కు కాల్ చేయండి


*జనగణన-2027 పై అధికారిక తాజా సమాచారం కోసం 'క్యూఆర్' కోడ్ను స్కాన్ చేయండి*

### జనగణన - పాలన స్వరూపం

- కేంద్ర హోంశాఖ మంత్రి
- కేంద్ర హోంశాఖ కార్యదర్శి
- భారత రిజిస్ట్రార్ జనరల్, జనగణన కమిషనర్ (జాతీయ స్థాయిలో)
  - జనగణన కార్యకలాపాల డైరెక్టరేట్, డైరెక్టర్ (రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల స్థాయిలో)
  - ప్రధాన కార్యదర్శి (రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతం)
- నోడల్ ఆఫీసర్ (రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతం)
- **ముఖ్య జనగణన అధికారి:** జిల్లా మేజిస్ట్రేట్/డిప్యూటీ కమిషనర్/మునిసిపల్ కమిషనర్
- **తనిఖీ అధికారి:** సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్/తహసీల్దారు/బీడీఓ/కార్యనిర్వహణాధికారి
- **గణన అధికారులు, పర్యవేక్షకులు:** ఉపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఇతర స్థానిక సంస్థల అధికారులు.




మహా క్రతువు. రెండు దశల్లో సాగే ఈ జనగణన యజ్ఞం ప్రపంచంలోనే అతిపెద్ద కార్యక్రమం కాగా, 2026 ఏప్రిల్లో ఇది మొదలైంది. వాస్తవానికి 2021లోనే ఈ ప్రక్రియను చేపట్టాల్సి ఉండగా, కోవిడ్-19 మహమ్మారి విజృంభణతో వాయిదా పడింది. ప్రస్తుత జనగణన పూర్తిగా డిజిటల్ రూపంలో సాగుతుంది. ఈ మేరకు తొలిసారిగా మొబైల్ యాప్లు, ఆన్లైన్ స్వీయ నమోదు సౌకర్యం కల్పించారు. మరోవైపు అన్ని వర్గాలకూ సంబంధించిన కులగణన కూడా ఇందులో భాగంగా ఉంటుంది. దీనికోసం దేశవ్యాప్తంగా 31 లక్షల మందికి పైగా క్షేత్రస్థాయి కార్యకర్తలు



**జనగణన-2027లో తొలి దశ నేటి నుంచి ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఇళ్ల జాబితా, గృహ సంబంధ సమాచార సేకరణ చేపడతారు. డిజిటల్ మాధ్యమాల ద్వారా ఈ ప్రక్రియను నిర్వహించడం ఇదే మొదటిసారి. దేశ పౌరులు తమ కుటుంబ వివరాలను తామే నమోదు చేసుకునే అవకాశాన్ని కూడా ఇది కల్పిస్తుంది. కాబట్టి, తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవడం ద్వారా జనగణన ప్రక్రియలో భాగస్వాములు కావాలని ప్రజలందరికీ నా విజ్ఞప్తి.**

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

శిక్షణ పొందారు. జనగణన-2027కు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ 2025 జూన్ 16న నోటిఫికేషన్ జారీ చేసింది. దేశ ప్రజానీకం సంబంధిత విభిన్న అంశాల సంబంధిత విస్తృత గణాంకాలను ఈ జనగణన సమీకరిస్తుంది. మొత్తం మీద 150 ఏళ్లకు పైగా చరిత్రగల ఈ విశ్వసనీయ ప్రక్రియ, ప్రతి దశాబ్దానికీ ఒకసారి దేశ జనాభాపై నిర్దిష్ట, ప్రామాణిక సమాచారాన్ని సమకూరుస్తోంది. ప్రస్తుత జనగణన-2027 దేశంలో 16వ సారి చేపట్టినది కాగా, స్వాతంత్ర్యానంతరం 8వ సారి నిర్వహిస్తున్నది కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో లక్ష్యాలు, ప్రాధాన్యం, ప్రయోజనాలపై వాస్తవిక అవగాహన దిశగా భారత 5వ హోం శాఖ మంత్రి గోవింద్ వల్లభ్ పంత్ వ్యాఖ్యలను స్మరించుకోవాలి. "నేటి యుగంలో జనగణన నివేదికలతో నిమిత్తం లేకుండా కీలకమైన పాలన సహా ఆర్థిక లేదా సామాజిక కార్యక్రమాలను చేపట్టలేమన్నది వాస్తవం. ప్రతి పరిశోధన, అధ్యయనంలో అది తప్పనిసరి.

## కాగితం, కలానికి ఇక సెలవు...
# డిజిటల్ జనగణన-2027


*ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన గడచిన దశాబ్దం నుంచీ భారత్ డిజిటల్ విప్లవం పరంగా అగ్రస్థానంలో నిలిచింది. 'వికసిత భారత్-2047' ఆయన దార్శనికతను సాకారం చేసే కీలక, చారిత్రక మలుపుగా డిజిటల్ జనగణనను పరిగణిస్తున్నారు. కాగితాధారిత సంప్రదాయ పద్ధతులను దాటి, 'మీ పరికరం మీరే తెచ్చుకోండి' (బ్రింగ్ యువర్ ఓన్ డివైజ్- బీవైఓడీ) పద్ధతిలో ప్రత్యేక మొబైల్ అప్లికేషన్స్ ద్వారా సమాచారం సేకరిస్తారు..*

- ప్రజలు ఈసారి "se.census.gov.in" అనే ప్రత్యేక పోర్టల్ ద్వారా తమ సమాచారాన్ని స్వయంగా నమోదు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఆ తర్వాత ఇంటింటికీ వెళ్లే అధికారులు వారిచ్చిన సమాచారాన్ని ధ్రువీకరించుకుంటారు.




- **హౌస్ లిస్టింగ్ బ్లాక్ క్రియేటర్ (హెచ్ఎల్బీసీ) వెబ్ అప్లికేషన్** ఇదొక ఇంటర్నెట్ ఆధారిత అప్లికేషన్. దీనిద్వారా తనిఖీ అధికారులు ఉపగ్రహ చిత్రాల సాయంతో డిజిటల్ రూపంలో 'హౌస్లిస్టింగ్ బ్లాక్'లను రూపొందించవచ్చు. దేశవ్యాప్తంగా ప్రామాణిక భౌగోళిక విస్తృతికి ఇది వీలు కల్పిస్తుంది.

- **హెచ్ఎల్ఓ మొబైల్ అప్లికేషన్:** గణన సిబ్బంది ఇళ్ల సమాచారం సేకరించి, అప్లోడ్ చేసేందుకు ఉపయోగపడే సురక్షిత ఆఫ్లైన్ మొబైల్ అప్లికేషన్ ఇది. 'జనగణన నిర్వహణ-పర్యవేక్షణ వ్యవస్థ' (సీఎమ్ఎమ్ఎస్) పోర్టల్లో నమోదైన గణన సిబ్బందికి మాత్రమే ఇది అందుబాటులో ఉంటుంది. క్షేత్రస్థాయి నుంచి సర్వర్కు నేరుగా సమాచారం పంపడానికి ఇది తోడ్పడుతుంది. దీంతో సంప్రదాయ కాగితపు రాతపని అవసరం ఉండదు.




- ఇళ్ల జాబితా సమాచారం మొత్తాన్నీ ఈ అప్లికేషన్తోనే సేకరిస్తారు. నమోదిత మొబైల్ నంబర్లతో మాత్రమే ఇది పని చేస్తుంది. ఆండ్రాయిడ్, ఐఓఎస్ వేదికలు రెండింటి మీదా సజావుగా పనిచేసే ఈ అప్లికేషన్ను 16 ప్రాంతీయ భాషలలో వినియోగించవచ్చు.

- **జనగణన నిర్వహణ, పర్యవేక్షణ వ్యవస్థ (సీఎమ్ఎమ్ఎస్) పోర్టల్:** వివిధ పాలన స్థాయిలలో జనగణన సంబంధిత కార్యక్రమ ప్రణాళికల రూపకల్పన, నిర్వహణ, అమలు సహా పర్యవేక్షణ కోసం ఈ కేంద్రీకృత, వెబ్ ఆధారిత డిజిటల్ వేదికను రూపొందించారు.



# జనగణన-2027: **సమాచార భద్రత పటిష్టం**



*జనగణన-2027లో భాగంగా ప్రజల నుంచి సేకరించే యావత్ సమాచారాన్ని చట్టబద్ధంగా పూర్తి గోప్యతతో, సురక్షితంగా భద్రపరుస్తారు. వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించే వీల్లేదు. అంతేగాక హ్యాకింగ్, అనధికార చొరబాట్ల నుంచి పూర్తి రక్షణనిస్తూ, సమాచార భద్రత కోసం బహుళ అంచెలతో "సైబర్ కవచం" ఏర్పాటైంది.*

- సాంకేతిక ఆవిష్కరణలకు ప్రాధాన్యంతోపాటు సమ్మిళిత విధానానుసరణ ద్వారా జనగణన-2027 వివరాలు నిర్దిష్టంగా, సురక్షితంగా, సమగ్రంగా రూపొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.
- జనగణన కోసం రూపొందించిన సురక్షిత మొబైల్ అప్లికేషన్‌తో ఇంటింటికీ వెళ్లి సమాచారం సేకరిస్తారు. ఈ అప్లికేషన్‌లో పటిష్ట రక్షణ సంబంధ విశిష్టతలున్నాయి. అలాగే, సమాచార రక్షణ-భద్రతకు తగిన ఏర్పాట్లన్నీ చేశారు.



- మొబైల్ పరికరాల ద్వారా సమాచార సేకరణ-ప్రసారం నుంచి సర్వర్ల స్థాయిలో నిల్వ దాకా మొత్తం ప్రక్రియలో సమాచార భద్రతకు భరోసా ఇస్తూ సమగ్ర చర్యలు చేపట్టారు.
- జనగణన-2027లో ఉపయోగించే డిజిటల్ ఉపకరణాలన్నీ ఉన్నత స్థాయి సమాచార భద్రతకు హామీ ఇస్తూ బలమైన గుప్తీకరణ, బహుళ అంచెల ప్రామాణీకరణతో రూపొందాయి.
- జనగణనలో సమాచార సేకరణ మొత్తం జనగణన చట్టం-1948, జనగణన నిబంధనలు-1990లకు లోబడి కొనసాగుతుంది. ఈ ప్రక్రియ ద్వారా సేకరించే వ్యక్తిగత సమాచారాన్ని పూర్తి గోప్యతతో భద్రపరుస్తారు.
- అన్నింటినీ మించి సమాచార భద్రతకు ప్రాధాన్యమిస్తూ, వివిధ పాలన స్థాయులలో సంకలనం చేసిన సమగ్ర సమాచారం మాత్రమే ప్రచురితమవుతుంది.
- జనగణన-2027 సంబంధిత వివిధ కార్యకలాపాల నిర్వహణ-పర్యవేక్షణ సౌలభ్యం కోసం ప్రత్యేక వెబ్ పోర్టల్సు రూపొందించారు.



*"స్వీయ నమోదు" ప్రక్రియను పూర్తి చేసిన పౌరులు సంబంధిత గుర్తింపు కార్డు (ఎస్ఈ ఐడీ)ను భద్రంగా ఉంచుకుని, గణన అధికారులు వచ్చినప్పుడు ఆ గుర్తింపు కార్డును వారితో పంచుకోవాలి. స్వీయ నమోదు చేసుకోని పౌరుల ఇళ్ల జాబితా, గృహ గణనను ఇంటింటికీ వచ్చే గణన అధికారులే పరిశీలించి నమోదు చేస్తారు.*

నిజం చెప్పాలంటే- స్వల్ప సమస్యలను పరిష్కరించడానికైనా తరచూ జనగణన నివేదికలను చూడాల్సి వస్తుంది" అని ఆయన స్పష్టం చేశారు. జనగణన అంటే – ఏ దేశంలోనైనా ప్రతి వ్యక్తి, కుటుంబం, వ్యవస్థపై నిర్దిష్ట సమయంలో సమాచారం సేకరించే క్రమబద్ధ, అధికారిక ప్రక్రియ. జనాభా పరిమాణం, పెరుగుదల, విస్తరణల అంచనా నిమిత్తం ఇదొక కొలబద్దగా ఉపయోగపడుతుంది. అంతేగాక అక్షరాస్యత, గృహవసతి, వలసలు, సంతానోత్పత్తి శాతం, ఉపాధి, ఆదాయ స్థాయి తదితర సమాచారాన్ని కూడా నమోదు చేస్తారు.జనగణనను ఐక్యరాజ్యసమితి పత్రం- ముఖ్యంగా జాతీయ జనగణనకు ఉద్దేశించిన సూత్రాలు, సిఫారసులకు అనుగుణంగా నిర్వచించింది. ఈ మేరకు నిర్దిష్ట సమయం లేదా సమయాల్లో ఒక దేశం లేదా నిర్దేశిత భూభాగంలోని వ్యక్తులందరి సామాజిక, ఆర్థిక, జనసంఖ్య సంబంధిత సమాచార సేకరణ, సంకలనం, ప్రచురణ ప్రక్రియగా దీన్ని వివరించింది.

## జనగణనలో అంతర్జాతీయ నేపథ్యం

'జనగణన' (సెన్సస్) అనే పదం 'సెన్సెరే' అనే లాటిన్ పదం నుంచి ఉద్భవించింది. అంటే- "అంచనా" లేదా "మూల్యాంకనం" అని అర్థం. ఇది క్రీ.పూ. 1వ లేదా 2వ శతాబ్దం నాటి విషయం. అప్పట్లో పన్నుల విధింపు, నిర్బంధ సైనిక సేవకు యువజన లభ్యత లక్ష్యంగా రోమ్ నగరంలోని న్యాయాధికారులు జనాభా రిజిస్టర్లను రూపొందించాల్సి ఉండేది. రోమ్ సామ్రాజ్య స్థాపనకు ముందు కూడా వివిధ ప్రాథమిక జనగణన సంబంధిత ఆధారాలు అనేకం తవ్వకాలు, భౌగోళిక సర్వేల రూపంలో అందుబాటులో ఉన్నాయి. ఇటువంటి గణన కార్యకలాపాలు క్రీ.పూ. 30వ శతాబ్దం నాటికే ప్రాచీన బాబిలోనియా, చైనా, ఈజిప్టులలో కొనసాగేవి. నైలునదీ



**జనగణన రెండు ప్రత్యేక దశల్లో సాగుతుంది. తొలి దశ కింద గృహాలు, కుటుంబాల జాబితా, అనంతరం వ్యక్తుల వివరాల సేకరణ చేపడతారు. ప్రస్తుతం మొదటి దశ కింద గృహాల గణన కొనసాగుతోంది. ఇళ్ల విషయంలో కులపరమైన గుర్తింపు ఉండదు కాబట్టి, ఇందులో కుల నమోదుకు స్థానం ఇవ్వలేదు. జనగణన మొదలయ్యాక వ్యక్తుల సమాచార సేకరణలో మాత్రమే కులం ప్రస్తావన వస్తుంది.**

*అమిత్ షా, కేంద్ర హోంశాఖ మంత్రి*

లోయ, ప్రాచీన పర్షియాలో ఇలాంటి కార్యక్రమాల ఆధారాలను హెరోడోటస్ నమోదు చేశారు. పాత నిబంధన గ్రంథంలోని కొన్ని భాగాల్లోనూ జనగణన వివరాలు కనిపిస్తాయి. నిర్గమకాండానికి ముందు (సుమారు క్రీ.పూ. 1500) ఇజ్రాయెల్ యోధులను మోషే లెక్కించాడు. అదేవిధంగా 12వ శతాబ్దం చివరన, 13వ శతాబ్దారంభంలో చెంఘిజ్ ఖాన్ తాను జయించిన భూభాగాలపై పన్ను విధింపు అంచనాల కోసం జనగణన చేయించాడు. చైనాలోనూ 14వ శతాబ్దం నాటి వివరణాత్మక జనగణన ప్రణాళికలకు సంబంధించిన ఆధారాలు లభ్యమయ్యాయి. తొలి సంపూర్ణ జనగణనలలో ఒకదాన్ని జర్మనీలోని నూరెంబర్గ్ నగరంలో అన్ని వయసుల పౌరుల సహితంగా 1449లో నిర్వహించారు. స్విట్జర్లాండ్లోని కొన్ని రాష్ట్రాలు లేదా నగర ప్రాంతాల్లో 15,

## కోవిడ్ కారణంగా జనగణన ఆలస్యం



*దేశంలో చివరిసారిగా 2011లో జనగణన నిర్వహించిన నేపథ్యంలో తిరిగి 2021లో నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లూ చేసింది. కానీ, ఈ శతాబ్దంలోనే భీకరమైన మహమ్మారి కోవిడ్ విరుచుకుపడటంతో జనగణన దుర్లభమైంది. ఆ సంక్షోభం ముగిసినప్పటికీ, దేశం దాని నుంచి కోలుకోవడానికి చాలా సమయం పట్టింది. ఫలితంగా జనగణన ప్రక్రియను వెంటనే చేపట్టడం సాధ్యం కాలేదు.*



- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రిమండలి జనగణన-2021 నిర్వహణ ప్రతిపాదనతోపాటు జాతీయ జనాభా రిజిస్టర్ (ఎన్పీఆర్) నవీకరణకు ఆమోదం తెలిపింది.
- జనగణన-2021 నిర్వహణపై కేంద్ర ప్రభుత్వం 2019 మార్చి 28న గెజిట్లో అధికారికంగా ప్రకటించింది.
- అయితే, కోవిడ్-19 మహమ్మారి విజృంభణ ఫలితంగా జనగణన-2021 సంబంధిత క్షేత్రస్థాయి కార్యకలాపాలు తదుపరి ప్రకటన చేసేదాకా నిరవధికంగా వాయిదాపడ్డాయి.
- అనాటి నుంచీ ఎదురుచూస్తున్న జనగణన-2027 ఎట్టకేలకు ఇప్పుడు ప్రారంభమైంది.

### జనగణన-2011 నాటి కీలక జన సంబంధ అంశాలు

మొత్తం జనాభా
**1.21** బిలియన్
2011 మార్చి 1 నాటికి

పురుషుల సంఖ్య
**62.32** కోట్లు

మహిళల సంఖ్య
**58.76** కోట్లు

దేశంలో అక్షరాస్యత
**73.0%**
80.9% పురుషులు
64.6% స్త్రీలు

విద్యాపరంగా అగ్రస్థానంలో గల కేరళలో అక్షరాస్యత
**93.91%**

జనాభా వృద్ధి
2001-2011 దశాబ్దం
**18.20** కోట్లు

2011లో పిల్లల్లో లింగ నిష్పత్తి
(ప్రతి 1,000 మంది బాలురకు)
**918** మంది బాలికలు

భారత్లో జనసాంద్రత
ప్రతి చదరపు కిలోమీటరుకు **382**
దశాబ్దంలో పెరుగుదల 17.7 %

తర్వాతి స్థానంలో లక్షదీవులు (91.8%), మిజోరం (91.3%)

# జనగణన ప్రక్రియను పూర్తిగా అర్థం చేసుకుందాం

*జనగణన సజావుగా సాగడంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఎందుకంటే, జనగణన చట్టం-1948, జనగణన నిబంధనలు-1990 ప్రకారం సమాచార సేకరణ, ధ్రువీకరణ, తనిఖీ, పర్యవేక్షణ, ప్రగతిపై సమీక్ష సహా వివిధ క్షేత్రస్థాయి కార్యకలాపాలను ఆయా రాష్ట్ర, కేంద్రపాలిత ప్రభుత్వాలు నియమించే గణన అధికారులు నిర్వహిస్తారు.*


జనగణన 2027 ముఖపత్ర కథనం

**తొలిసారి** జనగణన డిజిటల్ విధానంలో నిర్వహణ.

**తొలిసారి** 'స్వీయ నమోదు' సౌలభ్యం కల్పన.


### ఈ ప్రక్రియను ఎందుకు 'జనగణన-2027'గా వ్యవహరిస్తున్నారు

- కేంద్ర ప్రభుత్వం 2025 జూన్ 16న 'గెజిట్ ఆఫ్ ఇండియా'లో 'జనగణన-2027'ను అధికారికంగా ప్రకటించింది. అయితే, ఈ రెండు దశల ప్రక్రియ 2026 ఏప్రిల్లో ప్రారంభమైతే దీన్ని 'జనగణన-2027'గా ఎందుకు ప్రకటిస్తున్నారనే సందేహం ఎవరికైనా కలగవచ్చు.
- జనగణన ప్రామాణికంగా 2027 మార్చి 1న అర్ధరాత్రి 12:00 గంటలకు ముగుస్తుందన్నదే ఈ సందేహానికి సమాధానం. అంటే- వచ్చే ఏడాది ఫిబ్రవరి 28న అర్ధరాత్రి 12:00 గంటల్లోగా జన్మించిన వారు 2027 జనగణన కింద లెక్కల్లోకి వస్తారు. అయితే, ఈ నిర్దిష్ట తేదీతోపాటు ముగింపు గడువులోగా మరణించే వారు గణనలోకి రారు.
- లద్దాఖ్, జమ్ము, కాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతాలు సహా ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లోని మంచుతో నిండిన, దుర్గమ ప్రాంతాల విషయంలో ఈ సూచిక తేదీ 2026 అక్టోబరు 1 అర్ధరాత్రి 12:00 గంటలుగా ఉంటుంది.



### ఇళ్ల జాబితా, గృహ గణన సమయంలో అడిగే ప్రశ్నల సంఖ్య 33

- దేశవ్యాప్తంగా 2026 ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబరు 30 వరకూ ఇళ్ల జాబితా, గృహగణన దశ కొనసాగుతుంది.
- ఈ ఆరు నెలల వ్యవధిలో ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతంలో అక్కడి ప్రభుత్వాలు ప్రకటించిన మేరకు నిర్దేశిత 30 రోజుల వ్యవధిలో ఈ క్షేత్రస్థాయి కార్యక్రమం పూర్తికావాలి.
- ఈ దశలో గృహాల స్థితిగతులు, కుటుంబాలకు కనీస సౌకర్యాలు సహా వారి ఆస్తుల సంబంధిత వివరణాత్మక సమాచారం సేకరిస్తారు.
- నిదర్శనాధారిత ప్రణాళికలు, విధాన రూపకల్పన, లక్షిత సంక్షేమ పథకాలకు పునాది వేయగల కీలక సూచీల నమోదు లక్ష్యంగా 2026 జనవరిలో తొలి దశ కోసం మొత్తం 33 ప్రశ్నలను ప్రభుత్వం ప్రకటించింది.



16వ శతాబ్దాల్లో ఇతరత్రా జనగణన నిర్వహించినట్లు కొన్ని నివేదికలు పేర్కొంటున్నాయి. అలాగే, ఉత్తర అమెరికాలో స్పెయిన్ అధీనంలోని ప్రాంతాల్లో తొలి జనగణనకు స్పెయిన్ రాజు ఫిలిప్-II 1576లో ఆదేశించారు. ఈ ప్రక్రియను ఆ ప్రాంతంలోని స్థానిక ప్రజలే నిర్వహించగా, వారు రూపొందించిన గణన నివేదిక ఇప్పటికీ టెక్సాస్ విశ్వవిద్యాలయంలో భద్రంగా ఉండటం విశేషం.


అయితే, చారిత్రక ఆధారాలు పేర్కొంటున్నట్లు 'తొలి జనగణన' అనేది కచ్చితంగా పేర్కొనదగిన ఒకే సంఘటనగా ఎక్కడా నమోదు కాలేదు. ప్రారంభ లెక్కింపు వంటి వాటిలో ఆధునిక జనగణన లక్షణాలు కొన్ని కనిపిస్తున్నా అవన్నీ పూర్తిస్థాయిలో సమగ్రమైనవని చెప్పడం సాధ్యం కాదు. ప్రపంచంలో 17, 18 శతాబ్దాల్లో ఉద్భవించిన ఆధునిక జనగణన భావనలో ఒక దేశ జనసంఖ్య సంబంధిత కీలక లక్షణాలున్నాయి.
తొలి సంపూర్ణ జనగణనలలో ఒకదాన్ని జర్మనీలోని నూరెంబర్గ్ నగరంలో అన్ని వయసుల పౌరుల సహితంగా 1449లో నిర్వహించారు. స్విట్జర్లాండ్లోని కొన్ని రాష్ట్రాలు లేదా నగర ప్రాంతాల్లో

# తొలిసారిగా స్వీయ నమోదు

## మొత్తం 16 భాషల్లో ఆన్‌లైన్ సదుపాయం లభ్యం

*దేశంలో ఇది 16వ జనగణన కాగా, స్వాతంత్ర్యానంతరం ఎనిమిదోది కావడం గమనార్హం. చారిత్రకంగా ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి ఈ ప్రక్రియ నిర్వహిస్తుండగా ఈ దఫా 16 ఏళ్ల విరామం తర్వాత చేపట్టారు. ఈ కాల వ్యవధుల మాట అటుంచితే– 16 జనగణనల చరిత్రలో తొలిసారిగా ఇది డిజిటల్ విధానంలో సాగుతుండటం, పౌరులకు 'స్వీయ నమోదు' సదుపాయం కల్పించడం విశేషం. జనగణన (సవరణ) నిబంధనలు–2022లోని సెక్షన్ '6డి' నిర్దేశం ప్రకారం 16 ప్రాంతీయ భాషలలో 'స్వీయ నమోదు'ను ఒక సురక్షిత, వెబ్ ఆధారిత సౌకర్యంగా అందుబాటులో ఉంచారు.*

- స్వీయ నమోదు కోసం రూపొందించిన ప్రత్యేక వెబ్ పోర్టల్ se.census.gov.in. దీన్ని డెస్క్‌టాప్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్ ఫోన్లలో సులువుగా వాడుకోవచ్చు. దేశంలో ఎక్కడైనా.. మారుమూల ప్రాంతంలో కూడా ఆన్లైన్ ద్వారా స్వీయ నమోదు చేయవచ్చు.
- ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతం పరిధిలో గృహ జాబితా దశ ప్రారంభానికి ముందు 15 రోజుల పాటు ప్రతి ఒక్కరికీ ఈ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. దీనిద్వారా తమ కుటుంబ వివరాలను వారు ముందే నమోదు చేయగలుగుతారు.
- గణన అధికారులు తమకు కేటాయించిన 'హెచ్ఎల్బీ'ల పరిధిలోగల ఇల్లిల్లూ సందర్శిస్తారు. అయితే, అప్పటికే పూర్తయిన 'స్వీయ నమోదు' ప్రక్రియ వారికొక అదనపు లేదా అనుబంధ సౌకర్యం కాగలదు.



## స్వీయ నమోదు పూర్తి ప్రక్రియ ఇలా ఉంటుంది

స్వీయ నమోదుపై వీడియో గైడ్ కోసం 'క్యూఆర్' కోడ్ను స్కాన్ చేయండి




సెక్షన్ 01

**పోర్టల్ లాగిన్, ప్రాథమిక నమోదు**


### 1. పోర్టల్‌లోకి వెళ్లి లాగిన్ కావాలి.

స్వీయ నమోదుకు ముందు se.census.gov.in పోర్టల్‌లోకి వెళ్లి, మీ రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతాన్ని ఎంచుకుని 'క్యాప్చా' (CAPTCHA) కోడ్ను నమోదు చేయాలి.

### 2. కుటుంబ నమోదు

కుటుంబ పెద్ద పేరు, మొబైల్ నంబర్, ఈ–మెయిల్ ఐడీ (ఐచ్ఛికం) నమోదు చేయాలి.

- ఇవన్నీ పూరించిన తర్వాత కుటుంబ పెద్ద పేరును మార్చే వీలుండదు.
- ఒక కుటుంబానికి ఒక్క మొబైల్ నంబరు మాత్రమే ఉపయోగించాలి. ఒకసారి నమోదు చేసిన నంబరును మరే ఇతర కుటుంబం కోసం ఉపయోగించడం కుదరదు.



సెక్షన్ 02

**ధ్రువీకరణ, ప్రదేశం గుర్తింపు**

### 3. భాష ఎంపిక, 'ఓటీపీ' ద్వారా ధ్రువీకరణ

మీ భాషను ఎంచుకుని, మీ మొబైల్కు వచ్చిన సందేశంలోని 'ఓటీపీ' సంఖ్యను నమోదు చేయాలి.

### 4. మీరున్న ప్రదేశం నమోదు

మీ జిల్లా పేరు ఎంపిక చేసి, 'పిన్ కోడ్' పూరించాలి.. గ్రామం/పట్టణం లేదా ప్రాంతం పేరును నింపాలి.

### 5. మ్యాప్‌లో మీ నివాస ప్రదేశాన్ని గుర్తించాలి

మీ ప్రదేశాన్ని కచ్చితంగా గుర్తించేలా పటంలోని ఎర్రటి 'మార్కర్'ను జరపాలి.

స్వీయ నమోదు కోసం 'క్యూఆర్' కోడ్ను స్కాన్ చేయండి



సెక్షన్ 03

## సమాచార నమోదు, నిర్ధారణ

**ప్రశ్నావళికి జవాబులివ్వాలి**

6 గృహ జాబితా, గృహ గణన ప్రశ్నావళిని జవాబులతో నింపాలి. దీనికి సంబంధించిన ఉపకరణాల చిట్కాలు, తరచూ తలెత్తే సందేహాలకు సమాధానాలు (ఎఫ్ఏక్యూ) సహా జవాబులిచ్చేందుకు కావాల్సిన ఇతర సమాచారం అందుబాటులో ఉంటుంది.

**సరిచూసుకుని, సమీక్షించుకోవాలి**

7 మీరు నింపిన సమాచారాన్ని సరిచూసుకునే స్క్రీన్లో తనిఖీ చేసుకోవాలి. ఈ ప్రక్రియలో వెసులుబాట్లు: వెనక్కు వెళ్లి నమోదు చేసిన వివరాలను సరిచేసి, తర్వాత సమర్పించదలిస్తే 'సేవ్ డ్రాఫ్ట్'ను క్లిక్ చేయాలి లేదా వెంటనే సమర్పించదలిస్తే 'కన్ఫర్మ్ అండ్ సబ్మిట్'ను క్లిక్ చేయాలి.

**తుది సమర్పణ**

8 'కన్ఫర్మ్ అండ్ సబ్మిట్'పై క్లిక్ చేసి, మీ సమాచారాన్ని సమర్పించవచ్చు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక మళ్లీ దిద్దుబాట్లకు అవకాశం ఉండదని గుర్తుంచుకోవాలి.

**స్వీయ నమోదు గుర్తింపు (ఎస్ఈ ఐడీ) సృష్టి**

తుది సమర్పణ పూర్తయ్యాక ఆంగ్ల అక్షరం 'H'తో ప్రారంభమయ్యే 11 అంకెల గుర్తింపు సంఖ్య (ఎస్ఈ ఐడీ) కనిపిస్తుంది. ఇది మీకు సంక్షిప్త సందేశం (ఎస్ఎంఎస్), మెయిల్ ద్వారా కూడా అందుతుంది.

సెక్షన్ 04

## క్షేత్రస్థాయి తనిఖీ



**గణన అధికారి గృహ సందర్శన**

9 జనగణన అధికారి మీ ఇంటికి వచ్చినపుడు మీకు అందిన 'ఎస్ఈ ఐడీ' సంఖ్యను నిర్ధారణ కోసం వారికి చూపాలి.

**'ఎస్ఈ ఐడీ' సరిపోలిక నిర్ధారణ**

అధికారి వద్దగల రికార్డుల ప్రకారం మీ 'ఎస్ఈ ఐడీ' సరిపోలితే, మీ సమాచారాన్ని నిర్ధారించి, ఆమోదిస్తారు. సరిపోలకపోతే మీ నుంచి అవసరమైన వివరాలు సేకరించి, వాటిని మాత్రమే రికార్డులలో నమోదు చేస్తారు.

> **ఈ ప్రక్రియలో భాగంగా చేపట్టే కులగణన సమాజంలో సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలన్నింటికీ సాధికారత కల్పిస్తుంది. సార్వజనీనతను పెంచి, అణగారిన వర్గాల పురోగమనానికి కొత్త బాటలు వేస్తుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జనగణన-2026ను కులాల లెక్కింపు అంశంతో నిర్వహించాలని నిర్ణయించారు.**
>
> *అమిత్ షా, కేంద్ర హోంశాఖ మంత్రి*

15, 16వ శతాబ్దాల్లో ఇతరత్రా జనగణన నిర్వహించినట్లు కొన్ని నివేదికలు పేర్కొంటున్నాయి. అలాగే, ఉత్తర అమెరికాలో స్పెయిన్ అధీనంలోని ప్రాంతాల్లో తొలి జనగణనకు స్పెయిన్ రాజు ఫిలిప్-II 1576లో ఆదేశించారు. ఈ ప్రక్రియను ఆ ప్రాంతంలోని స్థానిక ప్రజలే నిర్వహించగా, వారు రూపొందించిన గణన నివేదిక ఇప్పటికీ టెక్సాస్ విశ్వవిద్యాలయంలో భద్రంగా ఉండటం విశేషం.

అయితే, చారిత్రక ఆధారాలు పేర్కొంటున్నట్లు 'తొలి జనగణన' అనేది కచ్చితంగా పేర్కొనదగిన ఒకే సంఘటనగా ఎక్కడా నమోదు కాలేదు. ప్రారంభ లెక్కింపు వంటి వాటిలో ఆధునిక జనగణన లక్షణాలు కొన్ని కనిపిస్తున్నా అవన్నీ పూర్తిస్థాయిలో సమగ్రమైనవని చెప్పడం సాధ్యం కాదు. ప్రపంచంలో 17, 18 శతాబ్దాల్లో ఉద్భవించిన ఆధునిక జనగణన భావనలో ఒక దేశ జనసంఖ్య సంబంధిత కీలక లక్షణాలున్నాయి.

### భారత్లో 1872కు ముందు జనగణన చరిత్ర

హరప్పా, మొహెంజోదారోలలో తవ్వకాల సందర్భంగా క్రీ.పూ. 3వ లేదా 4వ సహస్రాబ్ది నాటికి, బహుశా అంతకన్నా చాలా ముందే- భారత్ అత్యంత అభివృద్ధి చెందిన నాగరికతకు నెలవని వెల్లడైంది. ఈ నాగరికతలో అధిక జనసాంద్రతగల భారీ నగరాలు, చక్కగా నిర్మించిన భవనాలు, దేవాలయాలు, ఇటుకలతో నిర్మించిన ప్రభుత్వ సౌధాలు సహా ఆ కాలంలోని మెసొపొటేమియా, ఈజిప్టు ప్రజలకు అనేక ఇతర సౌకర్యాలు అందుబాటులో



# ప్రపంచంలోనే అత్యంత భారీ జనగణన: 2027
# ‘వికసిత భారత్’ దిశగా సంసిద్ధత



**జనగణన వ్యయం**

జనగణన చట్టం-1948తోపాటు కేంద్ర జాబితా (అంశం 246) ప్రకారం దేశంలో జనగణన కార్యకలాపాలు కొనసాగుతాయి.

## ₹ 11,718.24 కోట్ల

మేర నిధులను జనగణన-2027 కోసం కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది.



జనగణన సిబ్బంది గౌరవ భృతి సహా వారికి శిక్షణ, సమాచార సాంకేతిక మౌలిక సదుపాయాల కల్పన, రవాణా, తదితర ఖర్చుల కోసం ఈ నిధులను కేటాయించింది. ఈ ప్రక్రియ కేంద్ర విధుల జాబితాలోకి వస్తుంది కాబట్టి, ఈ వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఈ దేశవ్యాప్త కసరత్తులో రాష్ట్ర ప్రభుత్వాల జనగణన యంత్రాంగాలు సహకరిస్తాయి.

### పాలన సరిహద్దుల స్తంభన

- గణన కార్యకలాపాలకు స్థిరమైన చట్రం దిశగా పాలన సరిహద్దులను 2026 జనవరి 1 నుంచి 2027 మార్చి 31 వరకు స్తంభింపజేశారు.
- తొలిదశ సంబంధిత ముందస్తు ప్రయోగాత్మక పరీక్ష ప్రక్రియను 2025 నవంబరు నెలలోనే విజయవంతంగా పూర్తిచేశారు.
- తొలిదశ గణన కోసం 19 భాషలలో సమగ్ర ‘మార్గదర్శన కరదీపిక’ (డైరెక్టరీ మాన్యువల్) రూపొందింది.




సన్నద్ధత పరంగా

**2026 జనవరిలో**

రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులు, నోడల్ అధికారులు సహా జనగణన కార్యకలాపాల డైరెక్టర్లతో ఒక సమావేశం నిర్వహించారు.

- ఏకరూపత సహా కార్యకలాపాలన్నీ సజావుగా సాగేందుకు తగిన ప్రామాణిక విధానాలు-మార్గదర్శకాలతో జాతీయ స్థాయిలో సర్క్యులర్లు జారీ అయ్యాయి.
- జనగణన కార్యకలాపాలు సకాలంలో కొనసాగే విధంగా మొత్తం ప్రక్రియను నిర్దేశిస్తూ వివరణాత్మక కేలెండరును రూపొందించగా, ప్రస్తుతం దీనిపై కఠిన పర్యవేక్షణ కొనసాగుతోంది.

*జనగణన చట్టం-1948 కింద సేకరించే సమాచారాన్ని పూర్తి గోప్యతతో భద్రం చేస్తారు. దీన్ని కేవలం గణాంక ప్రయోజనాలు, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన వంటి అవసరాలకు మాత్రమే ఉపయోగిస్తారు. ఇళ్ల జాబితా తయారీ కార్యకలాపాల సమయంలో గణన అధికారులకు సంపూర్ణ సహకారం అందించాలని, ఈ కీలక జాతీయ కార్యక్రమంలో చురుగ్గా పాలుపంచుకోవాలని ప్రభుత్వం ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది.*

ఉండేవి. ప్రాచీన సాహిత్యంలో... ప్రత్యేకించి రుగ్వేద కాలంలో జనాభా వివిధ గ్రామాల్లో, విశాల ప్రాంతాల్లో దూరదూరంగా, చెల్లాచెదరుగా ఉండేదని స్పష్టమవుతోంది. క్రీ.పూ.327-326లో భారత్పై అలెగ్జాండర్ భారీ సైన్యంతో దాడి చేసిన సందర్భంగా జనసాంద్రత ఉనికి మరింతగా స్పష్టమైంది.

తదనుగుణంగా యావత్తు భారతాన్ని ఏకరీతిలో పరిగణనలోకి తీసుకుంటూ తొలి సమగ్ర జనగణన ప్రక్రియను 1881లో నిర్వహించారు. అప్పటి నుంచి ప్రతి పదేళ్లకు ఒకసారి క్రమం తప్పకుండా జనగణనను నిర్వహిస్తున్నారు. ఇందులో ప్రధానంగా 1901నాటి జనగణనలో కులాలు-వృత్తుల వివరణాత్మక

దాదాపు **6.40** లక్షల గ్రామాల్లో జనగణన నిర్వహిస్తారు

**జనగణన-2027 నిర్వహణ తీరు**


**36** రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు

**7,092** ఉప జిల్లాలు

**5,128** అధికారిక పట్టణాలు

**4,580** గణన పట్టణాలు

జనగణన-2027ను దేశవ్యాప్తంగా దాదాపు **6,39,902** గ్రామాల్లో నిర్వహిస్తారు.



శిక్షణ ప్రక్రియ **80** వేల బృందాలతో నిర్వహణ



ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ జనగణన కార్యకలాపాల కోసం నియమితులైన గణన అధికారులు, పర్యవేక్షకులు సహా క్షేత్రస్థాయి సిబ్బంది మొత్తానికీ సమగ్ర శిక్షణ ఇచ్చారు.

**100** మంది జాతీయ స్థాయి శిక్షకులకు నిపుణుల ద్వారా శిక్షణ

వీరు దాదాపు **2,000** మంది మాస్టర్ శిక్షకులను తీర్చిదిద్దగా..

ఈ మాస్టర్ శిక్షకుల వద్ద దాదాపు **45,000** మంది క్షేత్రస్థాయి శిక్షకులు శిక్షణ పొందారు.

**ఈ క్షేత్రస్థాయి శిక్షకులు ప్రస్తుతం**

- దాదాపు **80,000** బృందాలకు శిక్షణ ఇస్తున్నారు.
- దాదాపు **31** లక్షల మంది గణన సిబ్బంది, పర్యవేక్షకులు శిక్షణలో ఉన్నారు.

శిక్షణ సరంజామా మొత్తాన్నీ ప్రాంతీయ భాషలలో కూడా రూపొందించడంతో క్షేత్రస్థాయి గణన సిబ్బంది, పర్యవేక్షకులు సకాలంలో నాణ్యమైన సమాచారం సేకరించగలుగుతారు.

విశ్లేషణ-వర్గీకరణను చేర్చారు. స్వాతంత్ర్యానంతరం తొలి జనగణన 1951లో నిర్వహించగా, ఇది మునుపటి జనగణన నివేదికల సరళికి పూర్తి భిన్నంగా రూపొందింది. అంటే- భారత్ జనాభా పరిమాణం-స్వరూపంలో మునుపటి మార్పులను వివరిస్తూ జనజీవన ప్రమాణాలను, సంబంధిత ప్రభావాలను ప్రముఖంగా వివరించే ప్రయత్నం చేసింది. ఈ విశ్లేషణ నేపథ్యంలో దేశవ్యాప్తంగా జననాల శాతం తగ్గుదల అంశం కూడా ముందుకొచ్చింది. భారత జనగణన చరిత్రలో తొలిసారి 1951 నాటి ప్రక్రియలో క్షేత్రస్థాయి పునఃపరిశీలన ద్వారా లెక్కల కచ్చితత్వాన్ని అంచనా వేసేందుకు యత్నించారు. ఆ తర్వాత 1971 నుంచి పదేళ్ల వ్యవధితో నాలుగు దఫాలు జనగణన నిర్వహించగా, 2011లో చివరిసారిగా ఆగిపోయింది. ప్రస్తుత జనగణనకు ముందు 2021లో ఈ కసరత్తును దేశం కొనసాగించాల్సి ఉంది. కానీ, జనగణన ఆరంభానికి వారం ముందుగా ప్రాణాంతక కోవిడ్-19 మహమ్మారి కారణంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్త దిగ్బంధం ప్రకటించాల్సి వచ్చింది. దీంతో నిరవధికంగా వాయిదాపడిన 2021 జనగణన ఇప్పుడు మళ్లీ మొదలైంది. ఈ నేపథ్యంలో 1872 నుంచి పదేళ్లకు ఒకసారి అవిచ్ఛిన్నంగా సాగిన ఈ ప్రక్రియను కొనసాగిస్తూ, ప్రస్తుతం డిజిటల్ పద్ధతిలో 16వ జనగణనకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఈ దిశగా శిక్షణ కార్యక్రమాలకు గణన అధికారులు, పర్యవేక్షకులు ఉత్సాహంగా

హాజరయ్యారు. మొత్తం మీద జనగణన–2027 ద్వారా 'వికసిత భారత్' సంకల్ప సాకారం వైపు దేశం శరవేగంగా దూసుకెళ్తోంది.

**డిజిటల్ జనగణన: సాంకేతిక విప్లవ ప్రతీక**

మన బృహదారణ్యకోపనిషత్తు– "తమసో మా జ్యోతిర్గమయ, మృత్యోర్మామృతం గమయ" అంటుంది... అంటే– "ఓ దైవమా! మమ్మల్ని అంధకారం నుంచి వెలుగులోకి నడిపించు.. మమ్మల్ని మృత్యుముఖం నుంచి అమరత్వం వైపు నడిపించు" అని అర్థం.

జ్ఞాన జ్యోతి లేనిదే అమృతకాల మార్గం ప్రకాశించజాలదు. కాబట్టే, ఇది అమృతకాలం–జ్ఞానం–పరిశోధన–ఆవిష్కరణలకు అంకితమైన శకం. సుదృఢ ప్రాచీన సంప్రదాయ–వారసత్వ మూలాలతో, అపరిమిత ఆధునిక అవకాశాల అనంతం వైపు విస్తరించే భారత్ సాకారమే మన లక్ష్యం. మనదైన ఆధ్యాత్మికతను, వైవిధ్యాలను పరిరక్షిస్తూ, సుసంపన్నం చేసుకుంటూ– మన సంస్కృతిని, నాగరికతను, విలువలను సజీవంగా, సమున్నతంగా నిలబెట్టుకోవాలి. అదే సమయంలో సాంకేతికత, మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య సంరక్షణ తదితర రంగాలన్నిటా మన వ్యవస్థలను నిరంతరం ఆధునికీకరించాలి. గడచిన 12 ఏళ్లుగా ఇదే దార్శనికతతో ముందుకెళ్తున్న కేంద్ర ప్రభుత్వం జనగణన–2027ను భారత తొలి డిజిటల్ ప్రక్రియగా, విప్లవాత్మక కార్యక్రమంగా రూపుదిద్దింది. నిర్దిష్ట ప్రణాళిక, లక్షిత చర్యల అమలుకు సౌలభ్యం కల్పించడమే దీని ప్రాథమిక ధ్యేయం. ఈ దఫా జనగణనను వివిధ కోణాల్లో చారిత్రక మలుపుగా పరిగణిస్తున్నారు. సాంకేతిక ఆవిష్కరణలు, డిజిటల్ పద్ధతిలో సమాచార సేకరణ, కచ్చితత్వం మెరుగుదలపై ఇది ప్రత్యేకంగా దృష్టి సారిస్తుంది. తద్వారా సమాచార సేకరణ ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా, దోషరహితంగా ఉంటుంది. మొబైల్ అప్లికేషన్లు, ఆన్లైన్ పోర్టల్‌లు, సమాచార తక్షణ విశ్లేషణ వంటి విశిష్టతలు ఈ కార్యక్రమానికి విభిన్న ఆధునిక రూపాన్నిస్తున్నాయి. జనగణన ఇకపై పుస్తక రికార్డులకు పరిమితం కాబోదు... తద్భిన్నంగా ప్రతి సమాచారం డిజిటల్ మాధ్యమాల ద్వారా సురక్షితంగానూ, తక్షణ లభ్యతకు వీలుగానూ 'భద్రం'గా ఉంటుంది. దీనివల్ల గణనీయ సమయం ఆదా సహా మరింత పారదర్శకత, విశ్వసనీయతకు తావుంటుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

## కుల గణన
## సార్వజనీన ప్రగతికి భరోసా కోసమే...

*సామాజిక న్యాయ ప్రదానం, క్షేత్రస్థాయిలో విధానపరమైన పథకాల సమర్థ అమలు కోసం కుల గణన అత్యంత కీలకం. వాస్తవ సామాజిక–ఆర్థిక పరిస్థితిని అవగతం చేసుకోవడంలో తోడ్పాటు సహా సార్వజనీన ప్రగతికి ఈ ప్రక్రియ భరోసా ఇస్తుంది. అలాగే, సమాన అవకాశాలు కల్పించే దిశగా పటిష్ఠ చర్యలు తీసుకునే వీలుంటుంది...*

**2025 ఏప్రిల్ 30**

భవిష్యత్ జనగణనలో కులాల వారీ గణనను చేర్చాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రిమండలి రాజకీయ వ్యవహారాల కమిటీ (సీసీపీఏ) నిర్ణయించింది.

**2025 జూన్ 16**

జనగణన–2027 నిర్వహణపై కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అధికార ప్రకటన జారీచేసింది.

- స్వాతంత్ర్యానంతరం తొలిసారి జనగణన–2027లో అన్ని వర్గాల కుల గణనను అంతర్భాగం చేశారు.
- సామాజిక సామరస్య పరిరక్షణ లక్ష్యంగా కుల గణనను ప్రత్యేక లెక్కింపుగా కాకుండా ప్రధాన జనగణనలో భాగం చేయాలని నిర్ణయించారు.
- ప్రతి కుటుంబ సభ్యుని కుల సంబంధ సమగ్ర సమాచారాన్ని చివరిసారిగా 1931లో సేకరించి ప్రచురించారు.

**జనగణన-2011 నాటి సామాజిక-ఆర్థిక, కుల గణన (ఎస్ఈసీసీ)లో కులాల గణాంకాలు మినహా మిగిలిన సమాచారమంతా ప్రచురితమైంది.**













> **జనగణనను రెండు దశల్లో నిర్వహిస్తారు. తొలిదశలో— గృహ గణన, రెండో దశలో- వ్యక్తుల గణన చేపడతారు. వీటిలో మొదటి దశ ప్రస్తుతం కొనసాగుతుండగా, దీనిలో భాగంగా ఇళ్లను లెక్కిస్తున్నారు. ఈ కసరత్తులో కులం ప్రసక్తి ఉండదు కాబట్టి, సంబంధిత ఫారంలో కులాన్ని పేర్కొనే అవకాశం లేదు. రెండో దశలో వ్యక్తుల లెక్కింపు సందర్భంగా కుల గణన సంబంధిత ప్రశ్న ఉంటుంది.**
>
> *అమిత్ షా, కేంద్ర హోంశాఖ మంత్రి*

నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం "సమాచార చోదిత పాలన" నమూనా దిశగా పరిపాలనను కీలక మలుపు తిప్పింది. "సర్వజన సహకారం, సర్వజన వికాసం, సర్వజన విశ్వాసం, సర్వజన సమష్టి కృషి" (సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, ఔర్ సబ్ కా ప్రయాస్) తారకమంత్రంగా "కనిష్ఠ ప్రభుత్వం–గరిష్ఠ పాలన" నినాదంతో దేశం ముందంజకు నిర్దిష్ట, ప్రామాణిక సమాచార నిధి అత్యావశ్యకం. ఆ మేరకు ఇవేవీ నినాదాలకు పరిమితం కాలేదు. ఇప్పుడివి దేశంలో విధానాల రూపకల్పనకు పునాదులుగా మారాయి. ఈ దిశగా జనగణన–2027 ఓ కీలక మలుపు. తద్వారా ఏయే రంగాల్లో వృద్ధి నమోదయిందో, ఏయే ప్రాంతాలకు ఇంకా ప్రత్యేక కార్యక్రమాలు అవసరమో ప్రభుత్వం నిర్దిష్టంగా గుర్తించే వీలుంటుంది. మునుపటి (2011) జనగణన తర్వాత సుదీర్ఘ

విరామంతో నిర్వహిస్తున్న ప్రస్తుత ప్రక్రియ నవ శకానికి నాంది పలుకుతుంది. ఇది కేవలం కాల వ్యవధిలో అంతరాన్ని పూడ్చటంతో సరిపెట్టకుండా నవ భారతాన్ని ఆవిష్కరిస్తుంది. అది స్వయంసమృద్ధంగా, సాధికారతతో, డిజిటల్ యుగంలో అగ్రగామిగా నిలిచేందుకు దూసుకుపోతున్న నవ భారత్ను మన కళ్లకు కడుతుంది. సమాచారం ఇకపై గణాంకాలకు పరిమితం కాబోదు... అది వృద్ధి గమనాన్ని నిర్దేశించే మార్గదర్శక సూత్రంగా పరిణామం చెందుతుంది. ఫలితంగా డిజిటల్ విప్లవం, జనగణన కార్యకలాపాల స్వరూప రూపాంతరీకరణ నడుమ నేటి "డిజిటల్ ఇండియా"లో జనగణన-2027 ఓ సాంకేతిక విప్లవ ప్రతీకగా ఆవిర్భవిస్తోంది. డిజిటల్ ఉపకరణాలతో సాగే ఈ జనగణన అత్యున్నత స్థాయి సమాచార భద్రతకు భరోసా ఇస్తుంది. ఇందులో పటిష్ఠ గుప్తీకరణ, బహుళ స్థాయి ప్రామాణీకరణ యంత్రాంగాలు ఉన్నాయి. ఈ ప్రక్రియపై తక్షణ పర్యవేక్షణ కోసం 'జనగణన నిర్వహణ-పర్యవేక్షణ వ్యవస్థ' (సీఎంఎంఎస్) పేరిట ప్రత్యేక పోర్టల్ సిద్ధమైంది. తద్వారా సమాచార భద్రతకూ అత్యంత ప్రాధాన్యం లభిస్తుంది.

### సామాజిక సామరస్యం: తొలిసారి కుల గణన

స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారిగా జనగణన-2027 కింద అన్ని వర్గాల కులగణన కూడా చేస్తున్నారు. దేశంలో ఇప్పటిదాకా నిర్వహించిన అన్ని జనగణనలలో కులాన్ని మినహాయించారు. అయితే, కొన్ని రాష్ట్రాలు తమకుతాము కులాలపై అధ్యయనం నిర్వహించాయి. కానీ, వాటి వెనుక భిన్న కారణాలు సహా పారదర్శకత లోపం ఫలితంగా- రాజకీయ భిన్నాభిప్రాయాలతో ఆందోళనలకు దారితీశాయి. అందుకే, సామాజిక సామరస్య పరిరక్షణకు వీలుగా ఈ సారి కుల గణనను ప్రత్యేక సర్వే రూపంలో కాకుండా ప్రధాన జనగణన ప్రక్రియలో అంతర్భాగం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తదనుగుణంగా జనగణనతో సమాంతరంగా కులగణనను కూడా నిర్వహిస్తారు. ఈ మేరకు కేంద్ర మంత్రిమండలి రాజకీయ వ్యవహారాల కమిటీ 2025 ఏప్రిల్ 30 నాటి సమావేశంలో ఒక ప్రతిపాదనను ఆమోదిస్తూ కుల గణనపై నిర్ణయం తీసుకుంది. దేశంలో అపార సామాజిక, జన వైవిధ్యం సహా దానితో ముడిపడిన సమస్యలను పరిగణనలోకి తీసుకుంటూ జనగణన-2027 రెండో దశలో కుల సమాచారాన్ని ఎలక్ట్రానిక్ పద్ధతిలో సేకరిస్తారు. ఈ దశ కోసం రూపొందించిన ప్రశ్నపత్రంలో కులం సంబంధిత ప్రశ్నలను చేర్చారు.

## జనగణన-2027లో ఏకీకృతం:
## సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ స్ఫూర్తి...



**సబ్‌కా సాథ్**

జనగణన కేంద్ర జాబితాలోని అంశం... ఈ ప్రక్రియలో రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల పాలన యంత్రాంగం యావత్తూ ఏకతాటిపై పనిచేస్తూ సహకరిస్తుంది. ఈ మేరకు పకడ్బందీ సమాచార సేకరణలో 'భారత జట్టు' సర్వజన సహకారం (సబ్‌కా సాథ్) స్ఫూర్తితో పనిచేస్తుంది.

**సబ్‌కా వికాస్**

ఈసారి జనగణనలో కుల గణనను కూడా చేర్చారు. వెనుకబడిన లేదా అణగారినవర్గాల గణాంకాలను వెలుగులోకి తేవడమే దీని లక్ష్యం. తద్వారా సర్వజన వికాసం (సబ్కా వికాస్) కోసం అభివృద్ధి పథకాల రూపకల్పన, అమలుకు ఇది దోహదం చేస్తుంది.

**సబ్‌కా విశ్వాస్**

జనగణన ప్రక్రియలో సామాన్య పౌరుల నమ్మకానికి భంగం కలగకుండా సమాచార భద్రత కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సామాన్యుల సమాచారాన్ని విశ్వసనీయంగా స్వీకరించడంతోపాటు దాన్ని సంపూర్ణ సత్యంగా పరిగణిస్తారు. ఇది సర్వజన విశ్వాసం (సబ్‌కా విశ్వాస్) స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. అంతేగాక ఈ దఫా డిజిటల్ విధానంలో సేకరించే సమాచారం అత్యంత కచ్చితంగా ఉండటంతోపాటు మరింత వేగంగా అందుబాటులోకి వస్తుంది.

**సబ్‌కా ప్రయాస్**

జనగణన ఇప్పుడు దేశవ్యాప్త ఉద్యమంగా రూపొందుతోంది. పౌరులకు 'స్వీయ నమోదు' అవకాశం కల్పించడం ఇదే తొలిసారి. అదేవిధంగా అవగాహన కార్యక్రమాలను కూడా విస్తృతంగా నిర్వహించారు. ఈ సర్వజన కృషి (సబ్‌కా ప్రయాస్) స్ఫూర్తే 'వికసిత భారత్' పునాదిగా నిలుస్తుంది.



## ఆందోళనపడకండి వాస్తవం తెలుసుకోండి

మన కర్తవ్యం నెరవేరుద్దాం; జనగణనలో సమష్టిగా పాలుపంచుకుందాం

**వదంతి** గణన అధికారులు 'ఓటీపీ', బ్యాంకు వివరాలు అడుగుతారు.

**వాస్తవం** గణన సిబ్బందికి మీరు 'ఓటీపీ'గానీ, ఎలాంటి పత్రాలుగానీ ఇవ్వనక్కర్లేదు.

**వదంతి** మీ సమాచారాన్ని పన్ను విధింపు లేదా విచారణ వగైరాల కోసం వాడుకుంటారు.

**వాస్తవం** మీ సమాచారం పూర్తిగా గోప్యం; ప్రణాళికలు, విధానాల కోసమే దాని వినియోగం.

**వదంతి** ప్రభుత్వ పథకాల్లో మీ ప్రయోజనాలపై జనగణన ప్రతికూల ప్రభావం చూపవచ్చు.

**వాస్తవం** లబ్ధిదారుగా మీ గుర్తింపుపై జనగణన ఎలాంటి ప్రభావం చూపదు.

**వదంతి** జనగణన కోసం మీరు రుసుము చెల్లించాల్సి రావచ్చు.

**వాస్తవం** ఇది పూర్తి ఉచితం. హెచ్ఎల్ఓ (ఇళ్ల జాబితా), స్వీయ నమోదుపై రుసుములేవీ లేవు.

**వదంతి** గణన అధికారులమంటూ అజ్ఞాత వ్యక్తులు మీ ఇంటికి రావచ్చు.

**వాస్తవం** 'క్యూఆర్' కోడ్ సహిత గుర్తింపు కార్డు ద్వారా వారిని మీరు గుర్తించవచ్చు.



**జనగణనలో పౌరుల వ్యక్తిగత సమాచారాన్ని అత్యంత గోప్యంగా ఉంచుతాం. 'ఆర్టీఐ' చట్టం కింద దీన్ని పొందడం వీలుకాదు. అలాగే, న్యాయస్థానంలో దీనిని ఒక సాక్ష్యంగా ఉపయోగించడం కుదరదు. అంతేగాక ఏ అధికార సంస్థ కూడా ఈ సమాచారాన్ని వ్యక్తిగత-నిర్దిష్ట ప్రయోజనాల కోసం వాడుకోవడానికి చట్టం అనుమతించదు. దీన్ని కేవలం గణాంక సంకలనం కోసమే ఉపయోగించుకుంటారు.**

*మృత్యుంజయ కుమార్ నారాయణ్*
*(రిజిస్ట్రార్ జనరల్ అండ్ భారత జనగణన కమిషనర్)*

*జనగణన-2027 సంబంధిత విలేకరుల సమావేశం కోసం 'క్యూఆర్' కోడ్‌ను స్కాన్ చేయండి*

### వికసిత భారత్ వైపు ప్రస్థానానికి సన్నాహం

జనగణన-2027 కోసం స్నేహపూర్వక, గుర్తింపు సౌలభ్యం లక్ష్యంగా "ప్రగతి, వికాస్" (మహిళా, పురుష గణనాధికారుల ప్రతీకలు) పేరిట చిహ్నాలను ఆవిష్కరించారు. దేశాన్ని 2047 నాటికి వికసిత భారత్గా రూపుదిద్దే సంకల్ప సాకారంలో స్త్రీ-పురుషుల సమాన భాగస్వామ్యాన్ని కూడా ఈ చిహ్నాలు ప్రతిబింబిస్తాయి. స్వాతంత్ర్యం సిద్ధించి 2047 నాటికి శతాబ్ది పూర్తయ్యే సందర్భంతో వికసిత భారత్ లక్ష్యం ఏకీకృతమవుతుంది. అమృత మహోత్సవ్ ఏడాదిలో ప్రారంభమైన ఈ ప్రస్థానాన్ని 'అమృత కాలం' అని వ్యవహరిస్తున్నాం. అందువల్ల, జనగణన-2027 కేవలం పౌరులను లెక్కించే ప్రక్రియకు పరిమితం కాదు. దాన్ని మించి, 'వికసిత భారత్'కు మార్గదర్శనంలో పటిష్ట పునాదిగానూ ఇది ఉపయోగపడుతుంది. ఈ లక్ష్య సాధనలో కచ్చితమైన సమాచారం, బలమైన విధానాలు చాలా కీలకం. ఇది నిర్దిష్ట ప్రణాళికలు, విధానాల రూపకల్పనకు దోహదం చేస్తుంది.




> **సామాజిక న్యాయంపై నిబద్ధతగల మోదీ ప్రభుత్వం ఒక చారిత్రక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన 2025 ఏప్రిల్ 30 నాటి 'సీసీపీఏ' సమావేశం కుల గణనను జనగణన-2027లో అంతర్భాగం చేయాలని నిశ్చయించింది. సామాజిక సమానత్వం, సమాజంలోని ప్రతి వర్గం హక్కులపై ప్రభుత్వ కర్తవ్య నిబద్ధతను ఇది శక్తిమంతంగా చాటుతోంది.**
>
> *అమిత్ షా, కేంద్ర హోంశాఖ మంత్రి*

అంతేగాక, వనరుల సమాన పంపిణీ, మౌలిక సదుపాయాల కల్పన, సామాజిక-ఆర్థిక సమానత్వం వంటి అంశాల్లోనూ కీలక పాత్ర పోషిస్తుంది. ఇక సాంకేతిక పరిజ్ఞానం వికసిత భారత్ ప్రస్థానంలో కీలక పాత్ర పోషిస్తుంది. డిజిటల్ విధానం ద్వారా జనగణన సమాచార సేకరణ వేగంగా, మరింత కచ్చితంగా సాగుతుంది. కేంద్ర ప్రభుత్వం వివిధ ప్రణాళికలను రూపొందించడంలో ఇది సహాయపడుతుంది. ఆ మేరకు వికసిత భారత్ స్వప్న సాకారంలో జనగణన-2027 మూలస్తంభం కాగలదని స్పష్టమవుతోంది. పౌరజీవన ప్రమాణాల మెరుగుదలలో ఇదొక వ్యూహాత్మక చర్యగా రుజువవుతుంది.

జనగణన నిస్సందేహంగా సుపరిపాలనకు కీలక సాధనం. రాబోయే దశాబ్దపు భారత ప్రగతి ప్రణాళికకు ఇది పునాది వేస్తుంది. అందుకే, జనగణన-2027 గణాంకాల సంకలనంగా మిగిలిపోకుండా దేశ ప్రగతి ప్రస్థానంలో కీలక స్తంభంగా నిలుస్తుంది. ప్రభుత్వానికి, సమాజానికి మధ్య వారధిగా ఉంటుంది కాబట్టి, జనగణన-2027ను కేవలం పాలన ప్రక్రియకు పరిమితం చేయలేం. ఇదొక ప్రజా ఉద్యమం.. ఇందులో ప్రతి పౌరుడి భాగస్వామ్యం అనివార్యం. ఈ జాతీయ కసరత్తుపై అవగాహన పెంచుకుని, తమవంతు సహకారంలో భాగంగా కచ్చితమైన సమాచారం ఇవ్వడం ఇప్పుడు పౌరులందరి బాధ్యత. శక్తియుత, సుసంపన్న, స్వయంసమృద్ధ భారత్ సాకారానికి ప్రజల భాగస్వామ్యమే పునాది అనడంలో సందేహం లేదు.




# గంగా ఎక్స్‌ప్రెస్‌వే

## కొత్త ఆశయాలకు, అవకాశాలకు సింహద్వారం

***ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏప్రిల్ 28, 29 తేదీల్లో ఉత్తరప్రదేశ్ పర్యటన సాంస్కృతిక, ఆధ్యాత్మిక అభివృద్ధి నిబద్ధతకు ఒక సజీవ చిహ్నంగా నిలిచింది. ప్రపంచంలోని అత్యంత పురాతన నగరాల్లో ఒకటిగా పేరొందిన వారణాసి, ఇప్పుడు ఆధునిక అభివృద్ధి, సాంప్రదాయ వారసత్వాల అరుదైన కలయిక దిశగా అడుగులు వేస్తోంది. ''వికాస్ ఔర్ విరాసత్'' (అభివృద్ధి, వారసత్వం) అనే దార్శనికతతో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కాశీ విశ్వనాథుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. అనంతరం, గంగా ఎక్స్‌ప్రెస్‌వే సహా వేల కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శ్రీకారం చుట్టారు.***

ఒకప్పుడు ఉత్తరప్రదేశ్‌ను వెనుకబడిన రాష్ట్రంగా భావించేవారు. కానీ, అదే ఉత్తరప్రదేశ్ నేడు ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఇది ఒక భారీ లక్ష్యం అయినప్పటికీ, దానిని సాధించే అంతర్గత సామర్థ్యం ఈ రాష్ట్రానికి ఉంది. ఇక్కడ మౌలిక సదుపాయాల అభివృద్ధి నుండి తయారీ కేంద్రాల ఏర్పాటు వరకు గణనీయమైన పురోగతి కనిపిస్తోంది. పెద్ద పెద్ద సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. ఈ ధోరణి అభివృద్ధి వేగాన్ని పెంచడమే కాకుండా యువతకు కొత్త ఉపాధి అవకాశాలను కల్పిస్తోంది. ఈ ఆధునిక పురోగతి కాలంలో, గంగా ఎక్స్‌ప్రెస్‌వే ఉత్తరప్రదేశ్ అభివృద్ధికి కొత్త జీవనాడి కాబోతోంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, ''ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం ఈ ఎక్స్‌ప్రెస్‌వేకు 'మా గంగా' (గంగా మాత) పేరు పెట్టడం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చింది. ఈ నిర్ణయం అభివృద్ధి పట్ల ఉన్న దార్శనికతను, మన వారసత్వం పట్ల ఉన్న గౌరవాన్ని ప్రతిబింబిస్తుంది'' అని ప్రధాని పేర్కొన్నారు.

తాము శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులను తామే ప్రారంభోత్సవం చేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తరచుగా చెబుతుంటారు. గంగా ఎక్స్‌ప్రెస్‌వే దీనికి ఒక చక్కని ఉదాహరణ. 2021 డిసెంబర్‌లో షాజహాన్‌పూర్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఎక్స్‌ప్రెస్‌వేకు శంకుస్థాపన చేశారు. ఐదేళ్లకంటే తక్కువ కాలంలోనే, అంటే ఏప్రిల్ 29, 2026న హర్దోయిలో దీనిని ప్రారంభించడం జరిగింది. గంగా ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం పూర్తి కావడమే కాకుండా, దాని విస్తరణ పనులు కూడా అప్పుడే ప్రారంభమయ్యాయి. త్వరలోనే ఈ ఎక్స్‌ప్రెస్‌వే మీరట్ దాటి హరిద్వార్ వరకు విస్తరించనుంది. దీని వినియోగాన్ని మరింత పెంపొందించేలా, ఇతర ఎక్స్‌ప్రెస్‌వేలతో అనుసంధానిస్తూ ఫరూఖాబాద్ లింక్ ఎక్స్‌ప్రెస్‌వేను కూడా నిర్మించనున్నారు.

### 'నారీ శక్తి': నవ భారతానికి శక్తివంతమైన పునాది

వారణాసిలో జరిగిన ఒక భారీ మహిళా సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొని ప్రసంగించారు. దేశ నిర్మాణంలో మహిళలు పోషించే కీలక పాత్రను ప్రస్తావిస్తూ, 'నారీ శక్తి.. వికసిత భారతానికి ఒక బలమైన స్తంభం'గా ఆయన అభివర్ణించారు. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలనే ప్రధాన జాతీయ లక్ష్యాన్ని సాధించడానికి అక్కడ ఉన్న మహిళలందరి ఆశీస్సులను ప్రధాని కోరారు. ఈ రిజర్వేషన్ హక్కును వాస్తవ రూపంలోకి తీసుకురావడానికి తాను ఏమాత్రం వెనకాడబోనని, తన శక్తినంతా ధారపోస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు.

మహిళా సదస్సు వేదిక నుండే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుమారు 6,350 కోట్ల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఒక ఇంట్లో మహిళ సాధికారత సాధిస్తే, ఆ కుటుంబం మొత్తం బలోపేతం అవుతుందని... తద్వారా సమాజం దేశం కూడా శక్తివంతం అవుతాయని పేర్కొన్నారు. 25 ఏళ్ల క్రితం తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు, బాలికల కోసం రెండు వినూత్న పథకాలను ప్రారంభించినట్లు నరేంద్ర మోదీ గుర్తు చేసుకున్నారు. మొదటిది, ఎక్కువ సంఖ్యలో బాలికలు పాఠశాలకు వెళ్లి తమ విద్యను పూర్తి చేసేలా చూడటానికి 'శాలా ప్రవేశోత్సవం'కాగా, రెండవది, వారి పాఠశాల ఫీజుల కోసం ఆర్థిక సహాయం అందించడానికి

*ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*




**కాశీ పార్లమెంటు సభ్యునిగా, దేశ ప్రధానమంత్రిగా ఒక ముఖ్యమైన జాతీయ లక్ష్యాన్ని సాధించడానికి నేను మీ ఆశీస్సులు కోరుతున్నాను... ఆ ప్రధాన లక్ష్యం ఏమిటంటే, లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు రిజర్వేషన్లను అమలు చేయడం.** *–నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

## 'నారీ శక్తి': నవ భారతానికి శక్తివంతమైన పునాది

వారణాసిలో జరిగిన ఒక భారీ మహిళా సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొని ప్రసంగించారు. దేశ నిర్మాణంలో మహిళలు పోషించే కీలక పాత్రను ప్రస్తావిస్తూ, 'నారీ శక్తి.. వికసిత భారతానికి ఒక బలమైన స్తంభం'గా ఆయన అభివర్ణించారు. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలనే ప్రధాన జాతీయ లక్ష్యాన్ని సాధించడానికి అక్కడ ఉన్న మహిళలందరి ఆశీస్సులను ప్రధాని కోరారు. ఈ రిజర్వేషన్ హక్కును వాస్తవ రూపంలోకి తీసుకురావడానికి తాను ఏమాత్రం వెనకాడబోనని, తన శక్తినంతా ధారపోస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు.

మహిళా సదస్సు వేదిక నుండే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుమారు 6,350 కోట్ల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఒక ఇంట్లో మహిళ సాధికారత సాధిస్తే, ఆ కుటుంబం మొత్తం బలోపేతం అవుతుందని... తద్వారా సమాజం దేశం కూడా శక్తివంతం అవుతాయని పేర్కొన్నారు. 25 ఏళ్ల క్రితం తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు, బాలికల కోసం రెండు వినూత్న పథకాలను ప్రారంభించినట్లు నరేంద్ర మోదీ గుర్తు చేసుకున్నారు. మొదటిది, ఎక్కువ సంఖ్యలో బాలికలు పాఠశాలకు వెళ్లి తమ విద్యను పూర్తి చేసేలా చూడటానికి 'శాలా ప్రవేశోత్సవం'కాగా, రెండవది, వారి పాఠశాల ఫీజుల కోసం ఆర్థిక సహాయం అందించడానికి 'ముఖ్యమంత్రి కన్యా కేలవాణి నిధి'ని ప్రారంభించడం అని పేర్కొన్నారు. నాటి నుండి నేటి వరకు, తమ ప్రభుత్వ విధానాలలో మహిళా సంక్షేమానికి నిరంతరం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూనే ఉన్నామని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆర్థిక సాధికారత ప్రాముఖ్యతను వివరిస్తూ.. మహిళల ఆర్థిక శక్తి పెరిగేకొద్దీ కుటుంబంలో, ఇంటి వ్యవహారాల్లో వారి గొంతు కూడా అంతే బలంగా మారుతుందని ఆయన ఉద్ఘాటించారు. గత పదకొండేళ్లలో, సుమారు 10 కోట్ల మంది మహిళలు స్వయం సహాయక బృందాలతో అనుసంధానమయ్యారు. వీరిలో కాశీకి చెందిన సుమారు 1.25 లక్షల మంది సోదరీమణులు ఉన్నారు. ఈ కృషి ఫలితంగా, ఇప్పటివరకు 30 మిలియన్ల (3 కోట్లు) మంది సోదరీమణులు 'లఖ్‌పతి దీదీలు'గా ఎదిగారు. వీరిలో వారణాసికి చెందిన వేలాది మంది సోదరీమణులు కూడా ఉన్నారు.

### బనారస్‌కు కానుక

**₹1,050** కోట్లకు పైగా విలువైన 48 ప్రాజెక్టులను జాతికి అంకితం.

- వారణాసి-అజంగఢ్ రహదారి విస్తరణ.
- కజ్జాక్‌పురా, కాదీపూర్ వద్ద రైల్వే ఓవర్‌బ్రిడ్జిల నిర్మాణం.
- భగవాన్‌పూర్ వద్ద 55ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన మురుగునీటి శుద్ధి ప్లాంట్

### రెండు కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల ప్రారంభం

- రెండు కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. బనారస్ - పుణే (హడప్సర్), అయోధ్య - ముంబయి (లోకమాన్య తిలక్ టెర్మినల్). ఈ రైళ్లు ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాల మధ్య రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తాయి.
- బనారస్-పుణే సర్వీస్ ద్వారా కాశీ విశ్వనాథ ధామ్ సందర్శన సులభతరం అవుతుంది. అయోధ్య-ముంబయి సర్వీస్ ద్వారా శ్రీ రామమందిర తీర్థ క్షేత్రానికి అనుసంధానత మెరుగుపడటమే కాకుండా, ప్రధాన ఆధ్యాత్మిక కేంద్రాల మధ్య సంబంధాలు బలపడతాయి.

**శంకుస్థాపనలు:** వారణాసి జంక్షన్ - పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జంక్షన్ మధ్య 3వ - 4వ రైల్వే లైన్ ప్రాజెక్టు, అలాగే గంగా నదిపై రైల్వే-కమ్-రోడ్ బ్రిడ్జి (రైలు, రోడ్డు వంతెన) నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. దీనివల్ల కాశీ విశ్వనాథ ధామ్, రామ్ నగర్ ప్రాంతం జాతీయ రహదారి-19లకు మార్గం సులభతరం అవుతుంది. అలాగే తూర్పు ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలతో రైల్వే అనుసంధానత మరింత బలోపేతం అవుతుంది.



ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

*శ్రీ కాశీ విశ్వనాథ ఆలయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ*

'ముఖ్యమంత్రి కన్యా కేలవాణి నిధి'ని ప్రారంభించడం అని పేర్కొన్నారు. నాటి నుండి నేటి వరకు, తమ ప్రభుత్వ విధానాలలో మహిళా సంక్షేమానికి నిరంతరం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూనే ఉన్నామని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆర్థిక సాధికారత ప్రాముఖ్యతను వివరిస్తూ.. మహిళల ఆర్థిక శక్తి పెరిగేకొద్దీ కుటుంబంలో, ఇంటి వ్యవహారాల్లో వారి గొంతు కూడా అంతే బలంగా మారుతుందని ఆయన ఉద్ఘాటించారు. గత పదకొండేళ్లలో, సుమారు 10 కోట్ల మంది మహిళలు స్వయం సహాయక బృందాలతో అనుసంధానమయ్యారు. వీరిలో కాశీకి చెందిన సుమారు 1.25 లక్షల మంది సోదరీమణులు ఉన్నారు. ఈ కృషి ఫలితంగా, ఇప్పటివరకు 30 మిలియన్ల (3 కోట్ల) మంది సోదరీమణులు 'లఖ్‌పతి దీదీలు'గా ఎదిగారు. వీరిలో వారణాసికి చెందిన వేలాది మంది సోదరీమణులు కూడా ఉన్నారు.

ఈ ఎక్స్‌ప్రెస్‌వే కేవలం ఒక హై-స్పీడ్ రహదారి మాత్రమే కాదని; ఇది సరికొత్త అవకాశాలకు, కొత్త కలలకు, సరికొత్త మార్గాలకు ఒక ముఖద్వారం అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

గంగా ఎక్స్‌ప్రెస్‌వే ఉత్తరప్రదేశ్ యొక్క ఒక కొనను మరో కొనతో కలపడమే కాకుండా, ఎన్‌సీఆర్ ప్రాంతంలోని అపారమైన సామర్థ్యాన్ని రాష్ట్రానికి మరింత దగ్గర చేస్తుంది. ఈ ఎక్స్‌ప్రెస్‌వే కేవలం వాహనాల కోసం నిర్మించింది కాదు, దీనికి ఇరువైపులా కొత్త పారిశ్రామిక అవకాశాలు కూడా ఉద్భవిస్తాయి. ఈ లక్ష్యంతోనే హర్దోయి వంటి జిల్లాల్లో పారిశ్రామిక కారిడార్లను అభివృద్ధి చేస్తున్నారు. దీనివల్ల హర్దోయి, షాజహాన్‌పూర్, ఉన్నావ్ సహా మొత్తం 12 జిల్లాలకు కొత్త పరిశ్రమలు రానున్నాయి. ఔషధ రంగం, వస్త్ర రంగం వంటి వివిధ రంగాలకు చెందిన క్లస్టర్లు ఇక్కడ అభివృద్ధి చెందుతాయి.

## పారిశ్రామికాభివృద్ధి

ఉత్తరప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి నేడు భారతదేశ వ్యూహాత్మక శక్తిగా మారుతోంది. దేశంలోని రెండు రక్షణ కారిడార్లలో ఒకటి ఉత్తరప్రదేశ్ లోనే ఉంది. ప్రముఖ రక్షణ రంగ సంస్థలు ఇక్కడ తమ కర్మాగారాలను ఏర్పాటు చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన బ్రహ్మోస్ వంటి క్షిపణులు ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లో తయారవుతున్నాయి. రక్షణ పరికరాల తయారీకి అవసరమైన చిన్న చిన్న విడిభాగాలను ఇక్కడి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు సరఫరా చేస్తున్నాయి. ●

## జాతీయ రహదారుల అభివృద్ధి

### రైతుల అభ్యున్నతికి, ఉపాధి అవకాశాల విస్తరణకు సిద్ధమైన గంగా ఎక్స్‌ప్రెస్‌వే

హర్దోయి జిల్లాలో **₹36,230** కోట్ల వ్యయంతో నిర్మించిన గంగా ఎక్స్‌ప్రెస్‌వే ప్రారంభించారు.

- ఈ 594 కిలోమీటర్ల పొడవైన, 6-లేన్ల ఎక్స్‌ప్రెస్‌వేను భవిష్యత్తులో 8 లేన్ల వరకు విస్తరించుకునే అవకాశం ఉంది.
- ఈ ఎక్స్‌ప్రెస్‌వే మీరట్, బులంద్‌షహర్, హాపూర్, అమ్రోహా, సంభల్, బదాయూన్, షాజహాన్‌పూర్, హర్దోయి, ఉన్నావ్, రాయ్‌బరేలి, ప్రతాప్‌గఢ్, ప్రయాగ్‌రాజ్ అనే 12 జిల్లాల గుండా వెళుతుంది.
- ఈ 12 జిల్లాల్లో సుమారు 2,635 హెక్టార్ల విస్తీర్ణంలో సమగ్ర తయారీ, లాజిస్టిక్స్ కారిడార్‌ను అభివృద్ధి చేస్తారు.
- దీనివల్ల రైతులకు నగరాలు ఎగుమతి మార్కెట్లతో ప్రత్యక్ష సంబంధం ఏర్పడుతుంది, తద్వారా వారు తమ పంటకు మెరుగైన ధరలను పొందగలుగుతారు.
- ఈ ఎక్స్‌ప్రెస్‌వే ద్వారా లభించే కొత్త ఆర్థిక అవకాశాలు ఈ ప్రాంతమంతటా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి మార్గాలను సృష్టిస్తాయి.
- ఈ ఎక్స్‌ప్రెస్‌వే అందుబాటులోకి రావడంతో, మీరట్, ప్రయాగ్‌రాజ్ మధ్య ప్రయాణ సమయం ప్రస్తుతం ఉన్న 10-12 గంటల నుండి సుమారు 6 గంటలకు తగ్గుతుంది.
- అత్యవసర సమయాల్లో యుద్ధ విమానాలు ల్యాండ్ అయ్యేందుకు వీలుగా, షాజహాన్‌పూర్ జిల్లాలో ఈ ఎక్స్‌ప్రెస్‌వేపై 3.5 కిలోమీటర్ల పొడవైన ఎమర్జెన్సీ ల్యాండింగ్ సౌకర్యం (ఎయిర్ స్ట్రిప్) నిర్మించారు.



### ₹5,300 కోట్లకు పైగా విలువైన 112 ప్రాజెక్టులకు శంకుస్థాపన

- అమృత్ 2.0 పథకం కింద 13 మురుగు నీటిపారుదల, నీటి సరఫరా పథకాలు.
- శ్రీ శివ్ ప్రసాద్ గుప్తా డివిజనల్ జిల్లా ఆసుపత్రిలో 500 పడకల మల్టీ-స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం.
- భోజువీర్, సిగ్రా ప్రాంతాలలో మార్కెట్ కాంప్లెక్సులు, కార్యాలయాల నిర్మాణం, చెరువుల పునరుద్ధరణ.
- 198 పడకల ఆసుపత్రి పునర్నిర్మాణం,100 పడకల ఐసీయూ బ్లాక్ నిర్మాణం.
- అస్సీ ఘాట్, దశాశ్వమేధ ఘాట్, నమో ఘాట్ వంటి ప్రధాన ఘాట్ల వద్ద పర్యాటక సౌకర్యాల అభివృద్ధి. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ భవనం, ప్రభుత్వ బాలల వసతి గృహం, జువైనల్ జస్టిస్ బోర్డు భవనాలకు శంకుస్థాపన.

**కమ్యూనిటీ ప్రాజెక్టుల ప్రారంభోత్సవం**

- జల్ జీవన్ మిషన్ కింద 30 గ్రామీణ తాగునీటి పథకాలు ప్రారంభం.
- చంద్రావతి ఘాట్ పునరాభివృద్ధి, సారనాథ్ సమీపంలోని సారంగనాథ్ ఆలయ పర్యాటక అభివృద్ధి.
- సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ టిబెటన్ స్టడీస్‌లో సోవా రిగ్పా భవనం, ఆసుపత్రి ప్రారంభోత్సవం.




# ప్రపంచ పర్యాటక, సాంస్కృతిక కేంద్రంగా ఆవిర్భవించిన ఈశాన్య భారతం

***గత కొంత కాలంగా, ఈశాన్య రాష్ట్రాలు నవ భారతస్ఫూర్తిని ప్రతిబింబిస్తున్నాయి. అదే 'సాధికారత, అనుసంధానత భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న భారతం'. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతతో ప్రేరణ పొందిన ఈ ప్రాంతం, ఒకప్పటి సరిహద్దు ప్రాంతం నుండి దేశపు అగ్రగామి వృద్ధి చోదక శక్తిగా రూపాంతరం చెందింది. ఇది ఆత్మవిశ్వాసానికి, పోటీతత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, పాలన, యువత భాగస్వామ్యం వంటి కీలక రంగాలలో ఈ ప్రాంతం రికార్డు స్థాయి వృద్ధిని సాధించింది. ఈ వేగాన్ని మరింత ముందుకు తీసుకెళ్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏప్రిల్ 27, 28 తేదీల్లో సిక్కింలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన రూ. 4,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.***

అసమానమైన ప్రకృతి సౌందర్యం, ప్రశాంతమైన వాతావరణం, ఆధ్యాత్మిక నిశ్చలతతో అలరారే సిక్కిం' తూర్పు దేశాల స్వర్గధామంగా,'ఆర్కిడ్ పూల తోట'గా పేరుగాంచింది. ఇది దేశవ్యాప్తంగా ఉన్న ప్రకృతి ప్రేమికులకు ఒక ప్రధాన పర్యాటక కేంద్రంగా సేవలందిస్తోంది. రాజకీయ స్వార్థంతో భాషా దురభిమానం, ప్రాంతీయతత్వం, సామాజిక అంతరాలు, వివక్ష ద్వారా విచ్ఛిన్నకర శక్తులు విభేదాలు సృష్టించాలని ప్రయత్నిస్తున్న తరుణంలో, సిక్కిం 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' తత్వానికి ఒక సజీవ నిదర్శనంగా నిలుస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల సిక్కిం పర్యటన ఒక కీలక మైలురాయిగా నిలిచింది, ఎందుకంటే ఇది ఆ రాష్ట్ర స్వర్ణోత్సవ సంవత్సరం (రాష్ట్రంగా అవతరించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భం)లో జరగడం విశేషం. సిక్కింతో పాటు మొత్తం ఈశాన్య ప్రాంతం వేగవంతమైన, స్థిరమైన అభివృద్ధి పట్ల ప్రస్తుత కేంద్ర ప్రభుత్వానికి ఉన్న తిరుగులేని నిబద్ధతను ఈ పర్యటన తెలుపుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నట్లుగా, "సిక్కిం, మొత్తం ఈశాన్య రాష్ట్రాలు దేశానికి కేవలం భౌగోళిక భాగాలు మాత్రమే కాదు.. అవి భారతదేశానికి 'అష్టలక్ష్మి'." అందుకే, కేంద్ర ప్రభుత్వం తన 'యాక్ట్ ఈస్ట్' విధానాన్ని పటిష్టంగా అమలు చేయడమే కాకుండా, ఈశాన్య ప్రాంత అభివృద్ధి కోసం 'యాక్ట్ ఫాస్ట్' అనే దృఢ నిశ్చయంతో ముందుకు సాగుతోంది. ఈ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్తూ, సిక్కిం రాష్ట్ర ఆవిర్భావ 50వ వార్షికోత్సవ ముగింపు వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మౌలిక సదుపాయాలు, రవాణా అనుసంధానత, ఆరోగ్య సంరక్షణ, విద్య, పట్టణాభివృద్ధి, పర్యావరణం, పర్యాటక రంగాలకు సంబంధించి 30కి పైగా ప్రాజెక్టులకు ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. సిక్కిం రాష్ట్రం దేశ మొత్తం భౌగోళిక వైశాల్యంలో ఒక శాతం కంటే తక్కువగా ఉన్నప్పటికీ, దేశంలోని సుమారు 25 శాతానికి పైగా వృక్ష వైవిధ్యానికి నిలయంగా ఉంది.

## సిక్కింవాసుల సులభతర జీవనానికి మరిన్ని సౌకర్యాలు

**ఎన్ఐటీ దేవ్‌రాలీ వద్ద** **30** **పడకల సోవా రిగ్పా ఆసుపత్రి ప్రారంభోత్సవం.**

- యాంగాంగ్ వద్ద సిక్కిం విశ్వవిద్యాలయం శాశ్వత ప్రాంగణం ప్రారంభోత్సవం.
- చాకుంగ్ వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ యూనివర్సిటీ ఆఫ్ ఎక్సలెన్స్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ప్రారంభం.
- గాంగ్‌టక్‌లోని సోచేపాంగ్ వద్ద హెలెన్ లెప్చా వైద్య కళాశాల ప్రారంభం.
- గ్యాల్‌షింగ్‌లోని డెంటమ్ వద్ద వృత్తి విద్యా కళాశాల ప్రారంభం.
- గ్యాథాంగ్ వద్ద మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభం.
- మంగన్ జిల్లాలోని మాంగ్‌షిల్లా వద్ద మోడల్ డిగ్రీ కాలేజీ ప్రారంభం.

**ఐటీ-ఆధారిత విద్యా మౌలిక సదుపాయాల ప్రాజెక్టును ప్రారంభించడం ద్వారా సిక్కింలోని** **160** **పాఠశాలలకు ప్రయోజనం చేకూరనుంది.**

- కిచుదుమ్రా మీదుగా బిర్ధాంగ్ నుండి నామ్చిని కలిపే రహదారి విస్తరణ, పటిష్టపరిచే పనులు.
- గాంగ్‌టక్‌లో విద్యుత్ సరఫరాను మెరుగుపరచడం కోసం ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ నవీకరణ, ఆధునీకరణ ప్రాజెక్టు.
- లామ్నే వద్ద జన్ సేవా సచివాలయం (మినీ సెక్రటేరియట్), గాంగ్‌టక్‌లో సివిల్ సర్వీస్ అధికారుల సంస్థ ప్రారంభం.
- లింగ్డింగ్ వద్ద సిక్కిం అర్బన్ గరీబ్ ఆవాస్ యోజన, పోలీసు సిబ్బంది కోసం గృహ సముదాయం, ఎస్ఏపీ పాంగ్తాంగ్ వద్ద గ్రేడ్ 'సీ' క్వార్టర్ల ప్రారంభోత్సవం.
- గాంగ్‌టక్‌లోని జోన్ IIIలో రోటో చూ నది ద్వారా రాణి చూ నది కాలుష్య నియంత్రణ పథకం ప్రారంభోత్సవం.
- గాంగ్‌టక్‌లోని లడ్జ్ ప్రిసింక్ట్ పునరాభివృద్ధి పనుల ప్రారంభోత్సవం. సోరెంగ్‌లోని దోడక్ వద్ద ఎకో-టూరిజం (పర్యావరణ పర్యటకం), ఆధ్యాత్మిక మౌలిక సదుపాయాల కల్పన. కైలాస్ మానస సరోవర్ యాత్రకు సంబంధించిన మౌలిక సదుపాయాలు, నామ్‌ఫింగ్‌లోని కృష్ణ ప్రణామి మంగళధామ్ వద్ద యాత్రి నివాస్ ప్రారంభోత్సవం.
- వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించే లక్ష్యంతో ఐఎఫ్ఎఫ్‌సీఓ ప్రాసెసింగ్ ప్లాంట్ ప్రారంభోత్సవం.
- పాక్యోంగ్ జిల్లాలోని రంగ్‌పో మైనింగ్ వద్ద ఇండోర్ క్రికెట్ సౌకర్యాల ప్రారంభోత్సవం.



*సిక్కిం యువతతో ఫుట్‌బాల్ ఆడుతున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ*

## భవిష్యత్తుకు దృఢమైన పునాది

**నామ్చిలో** **100** **పడకల ఆయుర్వేద ఆసుపత్రికి శంకుస్థాపన.**

- నామ్చి, గాంగ్‌టక్ జిల్లాలను కలుపుతూ సిర్వానీ – లోయర్ సామ్‌డాంగ్ వద్ద తీస్తా నదిపై రెండు డబుల్ లేన్ స్టీల్ ఆర్చ్ బ్రిడ్జిల నిర్మాణానికి శంకుస్థాపన.
- సద్భావ మండపం నిర్మాణానికి శంకుస్థాపన.
- నదీ కాలుష్య నియంత్రణ చర్యలలో భాగంగా సింగ్తామ్ పట్టణంలో మురుగునీటి పారుదల వ్యవస్థ పునరుద్ధరణ, పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన.
- గ్యాల్‌షింగ్ జిల్లాలోని సిల్నాన్ వద్ద పర్యావరణ హిత ఆధ్యాత్మిక కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన.

ఈ రాష్ట్రం దాదాపు 500 జాతుల పక్షులకు, సుమారు 700 జాతుల సీతాకోకచిలుకలకు, దట్టమైన అటవీ ప్రాంతానికి, అద్భుతమైన కాంచనగంగ పర్వత శిఖరానికి నిలయంగా ఉంది. అందుకే ప్రతి ఒక్కరూ సిక్కింను పదే పదే సందర్శించాలని కోరుకుంటారు.

సిక్కిం రాష్ట్ర అతిపెద్ద బలం దాని పర్యాటక ఆర్థిక వ్యవస్థలోనే ఉంది. ఒక రాష్ట్రంలో అద్భుతమైన మౌలిక సదుపాయాలు ఉన్నప్పుడు మాత్రమే పర్యాటకం వర్ధిల్లుతుంది. సరిగ్గా ఇదే కారణంతో, ప్రస్తుతం సిక్కిం అనుసంధానత, మౌలిక సదుపాయాలను పెంపొందించడంపై విశేష దృష్టి సారిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలలో, ఈ ప్రాంతంలో వందల కిలోమీటర్ల మేర జాతీయ రహదారులను నిర్మించారు. ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యాన్ని కల్పించే పనులు వేగంగా జరుగుతున్నాయి. బాగ్డోగ్రా నుండి గాంగ్టక్ వరకు అనుసంధానించే ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం కావచ్చు లేదా సేవోక్-రంగ్పో రైల్వే లైన్ కావచ్చు... ఈ ప్రాజెక్టులు సిక్కింను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. రాష్ట్రంలో కొత్త జాతీయ రహదారులను కూడా నిర్మిస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ చర్యల వల్ల సిక్కింను సందర్శించే పర్యాటకుల సంఖ్య మరింత పెరుగుతుందని, తద్వారా స్థానిక ప్రజల ఆదాయం కూడా వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు.

భారత్- న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం



# సుంకరహిత ఎగుమతులకు ద్వారాలు తెరచిన భారత్-న్యూజిలాండ్ ఒప్పందం

*భారత్, న్యూజిలాండ్ దేశాల మధ్య సుదీర్ఘకాలంగా స్నేహపూర్వక సంబంధాలు కొనసాగుతున్నాయి. ఈ రెండు దేశాలు కామన్వెల్త్ వారసత్వం, ప్రజాస్వామ్య సంప్రదాయాలు, చట్టపరమైన వ్యవస్థలు, క్రీడల పట్ల ఉన్న మక్కువను పంచుకుంటున్నాయి. రాజకీయాలు, వాణిజ్యం, రక్షణ, విద్య, పర్యాటకం, సంస్కృతి, క్రీడారంగాల్లో సహకారం నిరంతరం విస్తరిస్తోంది. ఈ సంబంధాన్ని మరింత బలోపేతం చేస్తూ, ఏప్రిల్ 27, 2026న న్యూఢిల్లీలో ఇరు దేశాలు భారత్-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్- ఎఫ్‌టీఏ) పై సంతకాలు చేశాయి. చరిత్రలో అత్యంత వేగంగా కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలలో ఇది ఒకటిగా నిలిచింది. ఈ ఒప్పందం వల్ల భారతీయ ఎగుమతులపై సుంకాలు తొలగిపోతాయి. సుమారు 20 బిలియన్ల డాలర్ల పెట్టుబడులను ఇది ఆకర్షిస్తుందని అంచనా. దీంతో పాటు విద్యార్థులు నైపుణ్యం కలిగిన నిపుణులకు అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి.*

భారత ఆర్థిక వ్యవస్థ నిరంతరం కొత్త శిఖరాలను అధిరోహిస్తోంది, మన ఎగుమతులు క్రమక్రమంగా సరికొత్త రికార్డులను సృష్టిస్తున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో, భారతదేశ వస్తు, సేవల ఎగుమతులు 860.09 బిలియన్ అమెరికన్ డాలర్ల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. ఇది అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే 4.22 శాతం వృద్ధిని సూచిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా అస్థిరత ఏర్పడినప్పటికీ.. ఇంజనీరింగ్ వస్తువులు, ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్, రసాయనాలు, రత్నాలు, ఆభరణాలు, వ్యవసాయ ఆధారిత ఉత్పత్తుల రంగాలు తమ ఎగుమతి వేగాన్ని విజయవంతంగా కొనసాగించాయి. గత కొన్ని సంవత్సరాలుగా వివిధ దేశాలతో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల ద్వారా భారతీయ మార్కెట్ ప్రపంచవ్యాప్తంగా విస్తరించడమే ఈ విజయానికి ప్రధాన కారణం. ఏప్రిల్ 27న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో న్యూజిలాండ్‌తో భారతదేశం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకం చేసింది. ఇటీవలి కాలంలో అభివృద్ధి చెందిన దేశాలతో

> “ఈ ఆధునిక, సమతుల్యమైన ఒప్పందం ద్వారా ఒకరికొకరు వారి స్థైర్యాలను ఉపయోగించుకోవడం ద్వారా ఉమ్మడి వృద్ధి నమోదవుతుంది. ఇది రైతులు, చేతివృత్తుల వారు, యువత, పారిశ్రామికవేత్తలు, మహిళలు, ఎంఎస్ఎంఈలకు సరికొత్త అవకాశాలను కల్పిస్తుంది. వ్యవసాయం, తయారీ, సాంకేతికత, విద్య, సేవల వంటి రంగాలలో అంతర్జాతీయ మార్కెట్లను చేరుకునేందుకు మరింత వీలు కలుగుతుంది.
>
> *నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

భారతదేశం కుదుర్చుకున్న తొమ్మిదవ ఒప్పందం ఇది.ఈ ఒప్పందం ఒక పటిష్టమైన ఆర్థిక భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి, పెట్టుబడులను ప్రోత్సహించడానికి సిద్ధంగా ఉంది.

భారత్-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) పై కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, న్యూజిలాండ్ వాణిజ్య, పెట్టుబడుల శాఖ మంత్రి టాడ్ మెక్‌క్లే సంతకాలు చేశారు. ఈ ఒప్పందం భారతీయ ఎగుమతులపై సుంకాలను తొలగిస్తుంది. తద్వారా శ్రమశక్తి అధికంగా ఉండే రంగాలను ప్రోత్సహిస్తుంది. ఇది సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను కూడా బలోపేతం చేస్తుంది; అదే సమయంలో, వ్యవసాయం, పాడి పరిశ్రమ వంటి రంగాలకు పూర్తి రక్షణనిస్తుంది. ఈ ఒప్పందం విద్యార్థులు, నైపుణ్యం కలిగిన నిపుణులకు అవకాశాలను అందిస్తుంది. ఇది వ్యవసాయ ఉత్పాదకత, పెట్టుబడి నిబద్ధతలకు కూడా మద్దతును అందిస్తుంది. నాన్-టారిఫ్ అడ్డంకులను తొలగించడం ద్వారా, ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారతదేశ వ్యూహాత్మక ఆర్థిక ఉనికిని బలపరుస్తుంది. అంతేకాకుండా, 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యం వైపు ఈ ఒప్పందం ఒక ముందడుగుగా నిలుస్తుంది. రెండు దేశాలలో దేశ అంతర్గత ప్రక్రియలు, ఆమోదం పూర్తయిన తర్వాత ఈ ఒప్పందం అమలులోకి వస్తుంది.

## ఆవిష్కృతం కానున్న నూతన అవకాశాలు

భారత్-న్యూజిలాండ్ మధ్య ఒప్పందం కుదిరిన తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సందేశంలో ఇది భారత్ అంతర్జాతీయ ఒప్పందం, ఉమ్మడి శ్రేయస్సులో ఒక చారిత్రాత్మక రోజని పేర్కొన్నారు. భారత్-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయడం అనేది మన బలపడుతున్న ఆర్థిక సంబంధాలకు, పరస్పర విశ్వాసానికి, ఉమ్మడి లక్ష్యాలకు ప్రతీక. రెండు దేశాల ప్రజలకు.. ముఖ్యంగా మన ఆర్థిక వ్యవస్థలకు అసలైన బలాన్ని అందించే యువతకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని ప్రధాని పేర్కొన్నారు.

ఈ ఆధునిక, సమతుల్య ఒప్పందం ఇరు దేశాల సంబంధిత బలాబలాలను ఉపయోగించుకోవడం ద్వారా సామూహిక వృద్ధిని పెంపొందిస్తుంది. ఇది రైతులు, చేతివృత్తుల వారు, యువత, పారిశ్రామికవేత్తలు, మహిళలు ఎంఎస్ఎంఈలకు కొత్త అవకాశాలను కల్పిస్తుంది. వ్యవసాయం, తయారీ, సాంకేతికత, విద్య, సేవల వంటి రంగాలలో అంతర్జాతీయ మార్కెట్లకు ప్రాప్యత విస్తరిస్తుంది. వ్యవసాయ ఉత్పాదకత, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో భాగస్వామ్యాల ద్వారా, న్యూజిలాండ్ ఆధునిక వ్యవసాయ నైపుణ్యాన్ని భారతదేశ ప్రాధాన్యతలతో అనుసంధానిస్తారు. ఇది ఉత్పాదకత, మౌలిక సదుపాయాలు, రైతుల ఆదాయంలో మెరుగుదలలకు దారి తీస్తుంది. గత దశాబ్ద కాలంగా, అంతర్జాతీయ తయారీ రంగ సప్లై చైన్‌లో ఒక ప్రధాన కేంద్రంగా నిలదొక్కుకోవడానికి భారతదేశం చురుకుగా పనిచేస్తోంది.

ఈ ఒప్పందం నైపుణ్యం, ప్రతిభ, గమనం వంటి కీలక ప్రాముఖ్యతను గుర్తిస్తుంది. తత్ఫలితంగా, ఇది నైపుణ్యం కలిగిన నిపుణులు, యువత, విద్యార్థులకు గొప్ప అవకాశాలను సృష్టిస్తుంది. చివరగా, ఈ ఒప్పందం సేంద్రీయ ఉత్పత్తులు, ఆయుష్, యోగా వంటి రెండు దేశాల సంప్రదాయ జ్ఞాన వ్యవస్థలకు ప్రపంచ గుర్తింపును అందిస్తుంది. మన సుసంపన్నమైన సంప్రదాయాలను భవిష్యత్తు అవకాశాలతో అనుసంధానిస్తుంది. పటిష్టమైన సరఫరా గొలుసులను నిర్మించడానికి, సరసమైన, పోటీతత్వ వస్తువులు, సేవలను ఉత్పత్తి చేయడానికి రెండు దేశాలు తమ బలాబలాలను ఏకం చేస్తాయి. ఇది వృద్ధికి నూతన మార్గాలను అందిస్తుంది.

### మెరుగైన వాణిజ్య ఒప్పందం

భారతదేశం - న్యూజిలాండ్ మధ్య వస్తువులు, సేవల వాణిజ్యం 2024 సంవత్సరంలో **2.4** బిలియన్ అమెరికన్ డాలర్లకు చేరుకుంది.

2024-25 ఆర్థిక సంవత్సరంలో, రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వస్తువుల వాణిజ్యం 1.3 బిలియన్ అమెరికన్ డాలర్లుగా నమోదైంది. ఇది మునుపటి సంవత్సరంతో పోలిస్తే 49 శాతం వృద్ధిని సూచిస్తుంది. ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం తర్వాత వాణిజ్యం మరింత వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు.



### సేంద్రీయ ఉత్పత్తుల వాణిజ్యం పెంపుదల

పరస్పర గుర్తింపు ఒప్పందం (మ్యూచువల్ రికగ్నిషన్ అగ్రిమెంట్ - ఎంఆర్ఏ) ద్వారా సేంద్రీయ ఉత్పత్తుల వాణిజ్యానికి ఊతం లభిస్తుంది. ప్రారంభ దశలో, పరస్పర గుర్తింపు ఒప్పందం అమలు చేస్తారు. ఎంఆర్ఏ అమలు తర్వాత బాస్మతి బియ్యం, అవిసె గింజలు, అరాబికా చెర్రీ, ఈసబ్‌గోల్, సోయాబీన్, ఆయిల్ కేక్, ఆర్గానిక్ బ్లాక్ టీ వంటి ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతుందని అంచనా.

## ప్రజల మధ్య స్నేహబంధాల పటిష్టతకు నిబద్ధత

ఈ ఒప్పందం కుదిరిన తర్వాత న్యూజిలాండ్ ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సన్ తన సందేశంలో, దీనిని "ఒక తరం మొత్తంలో జరిగే అత్యున్నత ఒప్పందం"గా అభివర్ణించారు. భారతదేశంలోని 140 కోట్ల జనాభా

# ఆరు సంవత్సరాల్లో 9 ఎఫ్‌టీఏలతో భారత్ కొత్త రికార్డు





**భారత్-న్యూజిలాండ్ ఎఫ్‌టీఏ – ఏప్రిల్ 2026**

కేవలం 9 నెలల్లోనే పూర్తయిన అత్యంత వేగవంతమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం.



**భారత్-అమెరికా మధ్యంతర వాణిజ్య చట్రం – ఫిబ్రవరి 2026**

భారతదేశం - అమెరికా మధ్య సమగ్ర వాణిజ్య ఒప్పందం దిశగా ఒక అడుగు.



**భారత్-ఐరోపా సమాఖ్య ఎఫ్‌టీఏ - జనవరి 2026**

27 ఐరోపా సమాఖ్య సభ్య దేశాలతో కూడిన అతిపెద్ద వాణిజ్య ఒప్పందం.



**భారత్-ఒమన్ సీఈపీఏ - డిసెంబర్ 2025**

జీసీసీ దేశాలలో అత్యధిక సుంకాల పరిధి కలిగిన ఒప్పందం.



**భారత్-యూకే సీఈటీఏ – జులై 2025**

భారతదేశ ఎగుమతుల్లో 99% ఉత్పత్తులకు సుంకరహిత ప్రాప్యత.




**భారత్-ఈఎఫ్‌టీఏ టీఈపీఏ – మార్చి 2024 నుండి అక్టోబర్ 2025 వరకు**

$100 బిలియన్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడితో కూడిన చారిత్రాత్మక ఒప్పందం.



**భారత్-ఆస్ట్రేలియా ఈసీటీఏ – డిసెంబర్ 2022**

100 % సుంకాల తొలగింపును అందించిన భారతదేశ మొదటి ఒప్పందం.



**భారత్-యూఏఈ సీఈపీఏ – మే 2022**

2024-25 ఆర్థిక సంవత్సరంలో ద్వైపాక్షిక వాణిజ్యం $100 బిలియన్ల మార్కును దాటింది.



**భారత్-మారిషస్ సీఈపీఏ – 2021**

ఒక ఆఫ్రికా దేశంతో భారతదేశం కుదుర్చుకున్న మొట్టమొదటి వాణిజ్య ఒప్పందం.

కలిగిన మార్కెట్‌లోకి న్యూజిలాండ్ ఎగుమతిదారులకు ఈ ఒప్పందం విస్తృతమైన అవకాశాలను కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు.
ఈ నిర్ణయం మార్కెట్ అందరికీ అందుబాటులో ఉండేలా చేస్తుంది. ఎగుమతుల వృద్ధిని ప్రోత్సహిస్తుంది. వ్యవసాయం వంటి రంగాలలో సహకారాన్ని పెంపొందిస్తుంది. ఒప్పందం సందర్భంగా న్యూజిలాండ్ వాణిజ్య, పెట్టుబడుల శాఖ మంత్రి టాడ్ మెక్‌క్లే మాట్లాడుతూ, న్యూజిలాండ్ జనాభాలో సుమారు 6 శాతం మంది భారతీయ మూలాలను కలిగి ఉన్నారని పేర్కొన్నారు. భారతీయ ప్రవాసులు వివిధ రంగాలలో గణనీయమైన సహకారాన్ని అందిస్తున్నారు. ప్రపంచ, ప్రాంతీయ పరిస్థితులు మారుతున్న తరుణంలో, నమ్మకమైన భాగస్వామ్యాలు మరింత కీలకంగా మారిన సమయంలో ఈ ఒప్పందం కుదిరిందని పేర్కొన్నారు. ప్రాంతీయ స్థిరత్వం, ఆర్థిక సుస్థిరత, ఉమ్మడి శ్రేయస్సును పెంపొందించడంలో న్యూజిలాండ్ భారతదేశాన్ని ఒక కీలక భాగస్వామిగా పరిగణిస్తుందని ఆయన అన్నారు.

## తొమ్మిది నెలల్లోనే ఖరారైన భారత్-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్ మధ్య ద్వైపాక్షిక సమావేశానికి ముందు, మార్చి 16, 2025న ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన అధికారిక చర్చలు ప్రారంభమయ్యాయి.ఐదు దఫాల అధికారిక చర్చలు, అనేక మధ్యంతర సమావేశాల అనంతరం, డిసెంబర్ 22, 2025న

## ఒప్పందంలోని ప్రధానాంశాలు



వ్యవసాయం, తయారీ రంగం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, అంకుర సంస్థలు, ఆవిష్కరణలు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను ప్రోత్సహించడానికి భారతదేశంలో **20 బిలియన్ అమెరికన్ డాలర్ల** పెట్టుబడి పెడతామని న్యూజిలాండ్ వాగ్దానం చేసింది.

- న్యూజిలాండ్ అత్యంత సమగ్రమైన మార్కెట్ ప్రాప్యతను, సేవల ప్యాకేజీని ఇప్పటివరకు అందించింది. ఇది నైపుణ్యం కలిగిన నిపుణులు, స్టార్టప్‌లు, సేవ ఆధారిత సంస్థలకు అధిక విలువ కలిగిన అవకాశాలను అందిస్తుంది. ఇది 118 సేవా రంగాలలో మార్కెట్ అందుబాటులో ఉండే విధంగా చేయగా, 139 ఉప-రంగాలలో అత్యంత ప్రాధాన్యత కలిగిన దేశం (ఎంఎఫ్ఎన్) సరసన భారత్‌ను నిలిపింది.
- న్యూజిలాండ్‌కు వెళ్లే భారతదేశ ఎగుమతుల్లో 100 శాతం సుంకం లేకుండా ఉంటుంది. ఇది అన్ని టారిఫ్ లైన్లను కలిగి ఉంటుంది. వస్త్రాలు, తోలు, పాదరక్షలు, ఇంజనీరింగ్ వస్తువులు, ప్రాసెస్ చేసిన ఆహారాలు వంటి శ్రమశక్తి అధికంగా ఉండే రంగాలు గణనీయంగా బలోపేతం అవుతాయి.
- న్యూజిలాండ్ ఇతర వాణిజ్య భాగస్వాములకు ఇచ్చే ప్రాధాన్యతకు అనుగుణంగానే, భారతీయ ఉత్పత్తులు ప్రవేశించిన క్షణం నుండి సున్నా సుంకం వర్తించేలా మార్కెట్‌ను అందుబాటులో ఉంచుతుంది. ఇది న్యూజిలాండ్ మార్కెట్‌లో అవి పూర్తి పోటీతత్వంతో ఉంటూ, సమాన అవకాశాలను పొందడాన్ని నిర్ధారిస్తుంది.
- న్యూజిలాండ్ యొక్క ఇతర వాణిజ్య భాగస్వాములకు కల్పించిన విధంగానే, భారతీయ ఉత్పత్తులు మార్కెట్లోకి ప్రవేశించిన మొదటి క్షణం నుంచే సుంకం లేని ప్రవేశాన్ని పొందుతాయి; దీనివల్ల అవి న్యూజిలాండ్ మార్కెట్లో పూర్తి పోటీతత్వంతో ఉండగలుగుతూ వాటికి సమాన అవకాశాలు లభిస్తాయి.
- ఈ ఒప్పందం 2047 నాటికి "వికసిత భారత్"కు మద్దతు ఇచ్చేలా రూపొందించబడిన "కొత్త తరం వాణిజ్య ఒప్పందాన్ని" ప్రతిబింబిస్తుంది. సుంకాలు, ప్రతిభావంతమైన గమనాన్ని, పెట్టుబడి, వ్యవసాయ ఉత్పాదకతకు సంబంధించిన నిబంధనల ద్వారా, ఇది యువత, రైతులు, మహిళలు, చేతివృత్తుల వారు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను బలోపేతం చేస్తుంది.

- **సంరక్షణ కోసం మినహాయించబడిన ఉత్పత్తులు:** రైతులు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, దేశీయ పరిశ్రమలను రక్షించడానికి కొన్ని ఉత్పత్తులను మినహాయించారు. వీటిలో పాడి ఉత్పత్తులు, జంతు ఉత్పత్తులు (గొర్రె మాంసం మినహా), వ్యవసాయ ఉత్పత్తులు (ఉల్లిపాయలు, శనగలు, బఠానీలు, మొక్కజొన్న, బాదం మొదలైనవి), చక్కెర, కృత్రిమ తేనె, జంతు/వృక్ష నూనెలు ఉన్నాయి. ఈ జాబితాలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి, రత్నాలు, ఆభరణాలు, రాగి, రాగి ఆధారిత వస్తువులు, అల్యూమినియం, అల్యూమినియం ఆధారిత వస్తువులు వంటివి కూడా ఉన్నాయి.

**30%** నిర్దిష్ట పన్ను సుంకాలు తక్షణమే తొలగుతాయి. వీటిలో కలప, ఉన్ని, గొర్రె మాంసం, తోలు, పచ్చి తోలు మొదలైనవి ఉన్నాయి.

- 35.6% వస్తువులపై సుంకాలు 3, 5, 7, 10 సంవత్సరాల కాల వ్యవధిలో దశలవారీగా తొలగిస్తారు. వీటిలో పెట్రోలియం నూనెలు, మాల్ట్ ఎక్స్‌ట్రాక్ట్‌లు, కూరగాయల నూనెలు, ఎంపిక చేసిన ఎలక్ట్రికల్, మెకానికల్ యంత్రాలు, పెప్టోన్లు మొదలైనవి ఉన్నాయి.
- న్యూజిలాండ్‌లో విద్యానంతర వర్క్ వీసాలు: వృత్తిపరమైన అవకాశాల ద్వారా విద్యార్థులను విదేశీ విద్యకు ప్రోత్సహించడం జరుగుతుంది. దీనికి ఎటువంటి సంఖ్యాపరమైన పరిమితి లేదు. స్టెమ్ (STEM) రంగాలలో బ్యాచిలర్, మాస్టర్స్ డిగ్రీలు కలిగి ఉన్న విద్యార్థులకు 3 సంవత్సరాల వరకు, డాక్టోరల్ పరిశోధకులకు 4 సంవత్సరాల వరకు పోస్ట్-స్టడీ (విద్యానంతర) వర్క్ వీసాలు మంజూరు చేస్తారు.

**ప్రత్యేక కోటాలో భాగంగా భారతీయ నిపుణులకు 5,000 "తాత్కాలిక ఉపాధి ఎంట్రీ వీసాలు"**

- ఉత్పాదకతను పెంచడానికి, రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడానికి, జ్ఞాన మార్పిడిని సులభతరం చేయడానికి యాపిల్స్, కివీ ఫ్రూట్, మనుకా తేనె కోసం వ్యవసాయ ఉత్పాదకత భాగస్వామ్యాలు 'సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు.
- వ్యవసాయ ఉత్పాదకత సహకారం ద్వారా, అలాగే కోటాలు, కనీస దిగుమతి ధరలతో కూడిన నియంత్రిత మార్కెట్ ప్రాప్యత యంత్రాంగాల ద్వారా దేశీయ ఉత్పత్తిదారులకు రక్షణ నిర్ధారిస్తారు.

### తనిఖీల గుర్తింపు

సరసమైన ధరలకు నాణ్యమైన మందులను సరఫరా చేసే విశ్వసనీయ దేశంగా భారతదేశ స్థానాన్ని బలోపేతం చేయడానికి, ఈ ఒప్పందంలో ఔషధాలు, వైద్య పరికరాలకు సున్నా సుంకాలు, వేగవంతమైన అనుమతులు కల్పించే నిబంధనలు చేర్చారు. దీనితో పాటు, అమెరికా, యూరోపియన్ యూనియన్ (ఐరోపా సమాఖ్య), బ్రిటన్, కెనడాలలోని నియంత్రణ సంస్థలు నిర్వహించిన తనిఖీలను కూడా గుర్తించడం జరుగుతుంది.



ఇరుపక్షాలు ఒక ఒప్పందానికి వచ్చాయి. భారత్-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కేవలం తొమ్మిది నెలల్లోనే ఖరారైందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. అభివృద్ధిచెందిన దేశంతో భారతదేశం కుదుర్చుకున్న అత్యంత వేగవంతమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలలో ఇది ఒకటిగా నిలిచింది. ఇది 'వికసిత భారత్ 2047' దార్శనికతకు అనుగుణంగా, అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలతో భారతదేశానికి పెరుగుతున్న భాగస్వామ్యంలో ఒక ముఖ్యమైన అడుగుగా చెప్పవచ్చు.

గత మూడున్నర ఏళ్లలో, భారతదేశం తన ఏడవ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని పూర్తి చేసింది. మొత్తంగా, భారతదేశం తొమ్మిది స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసింది. ఇవి 38 అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలతో సంబంధాన్ని కలిగి ఉన్నాయి. మొత్తంగా చూస్తే ఈ ఒప్పందాలు ప్రపంచ స్థూల దేశీయోత్పత్తిలో సుమారు 65 నుండి 70 శాతం వరకు వర్తిస్తాయి. ●



# భారత్

## అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో కీలక శక్తి

***భారత్-కొరియా దేశాల మధ్య వేల ఏళ్ళ నాటి సాంస్కృతిక సంబంధాలు ఉన్నాయి. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త దిశను అందించే లక్ష్యంతో, కొరియా అధ్యక్షుడు లీ జే-మ్యూంగ్ ఏప్రిల్ 19 నుండి 21 వరకు భారతదేశంలో పర్యటించారు. ఈ పర్యటనలో నౌకా నిర్మాణం, సముద్ర రవాణా, పర్యావరణంతో సహా పలు కీలక అంశాలపై ఇరు దేశాల మధ్య ఒప్పందాలు కుదిరాయి. అలాగే, భారత్-కొరియా కలిసి ముందుకు సాగాలని నిర్ణయం తీసుకున్నారు.***

ఎనిమిది సంవత్సరాల విరామం తర్వాత కొరియా అధ్యక్షుడు భారతదేశాన్ని సందర్శించడం ఇదే మొదటిసారి. అలాగే ఇది అధ్యక్షుడు లీ జే-మ్యూంగ్ తొలి భారత పర్యటన. ఈ పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య విలువలు, మార్కెట్ ఆర్థిక వ్యవస్థ, చట్టబద్ధమైన పాలన పట్ల గౌరవం అనేవి ఇరు దేశాల డీఎన్ఏలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో కూడా రెండు దేశాలు ఉమ్మడి ప్రయోజనాలను పంచుకుంటున్నాయి. వీటి ఆధారంగా, గత దశాబ్ద కాలంలో ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత క్రియాశీలంగా, సమగ్రంగా మారాయి. కొరియా అధ్యక్షుడి ఈ పర్యటన ద్వారా, ఈ నమ్మకమైన భాగస్వామ్యం ఇప్పుడు భవిష్యత్ భాగస్వామ్యంగా పరిణామం చెందడానికి సిద్ధంగా ఉంది. చిప్స్ నుండి షిప్స్ వరకు, ప్రతిభ నుండి సాంకేతికత వరకు, పర్యావరణం నుండి ఇంధనం వరకు ప్రతి రంగంలోనూ సహకారానికి కొత్త అవకాశాలు లభిస్తాయి.

కొరియా అధ్యక్షుడు లీ జే-మ్యూంగ్ మాట్లాడుతూ, ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా.. 140 కోట్ల జనాభా కలిగిన దేశంగా ఉన్న భారతదేశం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఒక కీలక స్తంభంగా నిలుస్తోందని పేర్కొన్నారు.

భారత్ – కొరియా దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం ప్రస్తుతం

### అవగాహన ఒప్పందాలు (ఎమ్ఓయూలు)

- ఓడరేవుల రంగంలో సహకారం.
- పారిశ్రామిక సహకార కమిటీ ఏర్పాటు.
- ఉక్కు సరఫరా గొలుసు కోసం సాంకేతికత, వాణిజ్య రంగాలలో సహకారం.
- చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగంలో సహకారం.
- సముద్ర వారసత్వ రంగంలో సహకారం.
- ఎన్‌పీసీఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్, కొరియా ఫైనాన్షియల్ టెలికమ్యూనికేషన్స్ అండ్ క్లియరింగ్ ఇన్‌స్టిట్యూట్ (కేఎఫ్‌టీసీ) మధ్య ఒప్పందం.
- శాస్త్ర సాంకేతిక రంగాలలో సహకారం.
- భారత్-కొరియా డిజిటల్ భాగస్వామ్యానికి సంబంధించిన ముసాయిదా.
- వాతావరణం, పర్యావరణ రంగాలలో సహకారం.
- 2026-2030 కాలానికి భారత్, దక్షిణ కొరియా మధ్య సాంస్కృతిక మార్పిడి.
- సాంస్కృతిక సృజనాత్మక పరిశ్రమలలో సహకారం.
- క్రీడల రంగంలో సహకారం.




### ప్రకటనలు...

- ఆర్థిక భద్రత చర్చల ప్రారంభం.
- విశిష్ట సందర్శకుల కార్యక్రమం (డిస్టింగ్విష్డ్ విజిటర్స్ ప్రోగ్రామ్) ఏర్పాటు.
- వాతావరణ మార్పులు, ఆర్కిటిక్, సముద్రయాన సహకారంతో సహా ప్రపంచ అంశాలపై ఇరు దేశాల విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖల మధ్య చర్చలు ప్రారంభం.
- ఇండో-పసిఫిక్ మహాసముద్రాల చొరవలో దక్షిణ కొరియా భాగస్వామ్యం.
- అంతర్జాతీయ సౌర కూటమిలో దక్షిణ కొరియా భాగస్వామ్యం, గ్లోబల్ గ్రీన్ గ్రోత్ ఇన్‌స్టిట్యూట్‌లో భారతదేశ సభ్యత్వం.
- 2028-29 సంవత్సరాన్ని 'భారత్-దక్షిణ కొరియా స్నేహ సంవత్సరం'గా పాటించడం.


### ప్రధానాంశాలు...

- వాణిజ్య సహకారాన్ని సులభతరం చేయడానికి పారిశ్రామిక సహకార కమిటీని ఏర్పాటు చేశారు.
- కొరియా కంపెనీలు ముఖ్యంగా చిన్న మధ్యతరహా పరిశ్రమలు భారతదేశంలోకి ప్రవేశించడాన్ని సులభతరం చేసేందుకు 'కొరియన్ పారిశ్రామిక టౌన్‌షిప్‌లను' ఏర్పాటు చేస్తారు.
- ఇరు దేశాల మధ్య ఉన్న వాణిజ్య ఒప్పందాన్ని వచ్చే ఏడాదిలోగా ఉన్నతీకరించడం జరుగుతుంది.
- 2028లో భారతదేశంలో 'భారత్-కొరియా స్నేహ ఉత్సవాన్ని' నిర్వహిస్తారు.
- ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి విద్య, పరిశోధన సహకారం పర్యాటకాన్ని ప్రోత్సహిస్తారు.



$27 బిలియన్లకు చేరుకుంది. 2030 నాటికి ఈ సంఖ్యను $50 బిలియన్లకు పైగా విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అదనంగా, రెండు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను సులభతరం చేయడానికి 'ఇండియా-కొరియా ఫైనాన్షియల్ ఫోరమ్'ను ప్రారంభించారు.●

# కథక్ కళకు కొత్త రూపం అందించిన మహాకళాకారిణి



***కుముదిని లఖియా సాంప్రదాయ కథక్ నృత్య పరిమితులను అధిగమించి, కథక్ కళకు ఒక కొత్త రూపాన్ని, దిశను అందించారు. తన జీవితాన్నంతా ఈ కళకే అంకితం చేశారు. ఆమె కథక్ నేర్చుకోవడమే కాకుండా, ఎంతోమందికి ఆ కళలో శిక్షణనిచ్చారు. అందుకే, ప్రస్తుతం ఆమె పేరు కథక్ నృత్యానికి పర్యాయపదంగా నిలుస్తోంది. తన ఊహాశక్తి, వినూత్నమైన ప్రదర్శనల ద్వారా, ఆమె కథక్ నృత్యానికి ఒక కొత్త కోణాన్ని అందించారు. భారతీయ శాస్త్రీయ నృత్య రంగంలో గొప్ప ప్రదర్శకులలో ఒకరిగా పేరుగాంచిన ఆమె, రాబోయే తరాలకు ఒక గొప్ప, శాశ్వతమైన వారసత్వాన్ని వదిలి వెళ్లారు.***

**జననం: 17 మే 1930 | మరణం: 12 ఏప్రిల్ 2025**

భారతదేశ ప్రసిద్ధ నృత్యకారిణి, కథక్ నృత్యానికి కొత్త దిశను, కోణాన్ని అందించిన దార్శనికురాలు కుముదిని లఖియా. మే 17, 1930న గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఆమె జన్మించారు. చిన్నప్పటి నుండే ఆమెకు కళల పట్ల సహజమైన ఆసక్తి ఉండేది. తత్ఫలితంగా, ఆమె ఏడు సంవత్సరాల వయస్సులోనే కథక్ నృత్యంలో శిక్షణ ప్రారంభించి, ఆ రంగంలో అగ్రగామి కళాకారిణిగా ఎదిగే మార్గంలో పయనించారు. 1960వ దశకంలో కథక్ నృత్యాన్ని కేవలం ఏకపాత్రాభినయానికి మాత్రమే పరిమితం చేయకుండా, దానిని సమూహ నృత్య రూపంగా కూడా అభివృద్ధి చేసిన ఘనత ఆమెకు దక్కుతుంది. అంతేకాకుండా, కథక్ ప్రదర్శనలలో సమకాలీన అంశాలను ప్రవేశపెట్టడం వంటి వినూత్న మార్పుల ద్వారా ఆమె ఈ కళకు సరికొత్త జీవం పోశారు.

కుముదిని లఖియా కథక్ నృత్యానికి వేదికపై కొత్త రూపం, తత్వశాస్త్రాన్ని, సౌందర్యాన్ని అందించారు. ఆమె 1964లో అహ్మదాబాద్‌లో 'కదమ్ స్కూల్ ఆఫ్ డాన్స్ అండ్ మ్యూజిక్'ను స్థాపించారు, ఇది భారతీయ నృత్యం, సంగీతానికి అంకితమైన సంస్థ. ఈ సంస్థ కథక్ విధానం, పదజాలం, ప్రదర్శన శైలిని అభివృద్ధి చేయడంపైనే తన పూర్తి దృష్టిని, దార్శనికతను కేంద్రీకరించింది. ఈ సంస్థ ద్వారా ఆమె లెక్కలేనంత మంది విద్యార్థులకు శిక్షణనిచ్చి, మార్గనిర్దేశం చేశారు. వినూత్నమైన సమకాలీన అంశాల ద్వారా కథక్ ప్రదర్శనలకు ఆమె ఒక కొత్త కోణాన్ని జోడించారు. ఈ కారణంగానే, కథక్ రంగంలో వినూత్న ప్రయోగాలకు నాంది పలికిన ఘనత ఆమెకు దక్కింది. అంతేకాకుండా, ఆమె ప్రసిద్ధ హిందీ చిత్రం 'ఉమ్రావ్ జాన్'కు నృత్య దర్శకత్వాన్నికూడా వహించారు. భారత ప్రభుత్వం ఆమెను 1987లో పద్మశ్రీ పురస్కారంతో, అనంతరం 2010లో పద్మభూషణ్ పురస్కారంతో గౌరవించింది. కళారంగంలో ఆమె చేసిన విశేష కృషికి గాను, 2025లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమెకు మరణానంతరం పద్మవిభూషణ్ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఆమె తరపున ఆమె మనుమడు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. సుమారు డెబ్బై ఐదు ఏళ్ల పాటు సాగిన తన సుదీర్ఘమైన, విజయవంతమైన నృత్య ప్రయాణంలో, ఆమె యాభైకి పైగా దేశాలలో ప్రదర్శనలు ఇచ్చారు.

కుముదిని లఖియా 2025, ఏప్రిల్ 12వ తేదీ ఉదయం తన 94వ ఏట కన్నుమూశారు. అహ్మదాబాద్‌లోని తన నివాసంలోనే ఆమె చివరి శ్వాస విడిచారు. ఆమె మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేస్తూ.. ''అత్యుత్తమ సాంస్కృతిక ప్రతీకగా గుర్తింపు పొందిన కుముదిని లఖియా గారి మరణం నన్ను తీవ్రంగా కలిచివేసింది. కథక్, భారతీయ శాస్త్రీయ నృత్యాల పట్ల ఆమెకు ఉన్న అభిలాష, సంవత్సరాలుగా ఆమె చేసిన విశేషమైన కృషిలో ప్రతిబింబించింది. నిజమైన మార్గదర్శిగా ఆమె ఎంతో మంది నృత్యకారులను తీర్చిదిద్దారు. ఆమె అందించిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలుస్తాయి'' అని పేర్కొన్నారు.



PMO India
@PMOIndia

भारत को विकसित बनाने का मिशन अनवरत चल रहा है।

और जब मैं विकसित भारत की बात करता हूं... तो उसका सबसे मजबूत स्तंभ भारत की नारीशक्ति है: PM @narendramodi



Rajnath Singh
@rajnathsingh

हमें AI का सिर्फ उपयोग ही नहीं, बल्कि उसे सही दिशा भी देनी है। सामूहिक प्रयासों और अंतरराष्ट्रीय सहयोग से ही इसकी शक्ति का सार्थक उपयोग संभव है। भारत इस दिशा में तेज़ी से आगे बढ़ रहा है। भारतीय अब केवल नए मॉडल ही नहीं बना रहे, बल्कि वैश्विक स्तर पर प्रतिस्पर्धी और कई मामलों में बेहतर मॉडल विकसित कर रहे हैं।



Amit Shah
@AmitShah

मोदी जी के नेतृत्व में केंद्रीय कैबिनेट ने प्रधानमंत्री ग्राम सड़क योजना-III को ₹83,977 करोड़ की लागत से जारी रखने की स्वीकृति दी है। इसमें ग्रामीण कृषि बाजारों (GrAMs), स्कूलों और अस्पतालों को कनेक्टिविटी से जोड़ने को प्राथमिकता दी गई है। इससे ग्रामीण अर्थव्यवस्था को मजबूती मिलेगी, रोजगार के अवसर बढ़ेंगे और यातायात भी अधिक सुगम होगा।
#CabinetDecisions



Nitin Gadkari
@nitin_gadkari

🇮🇳 आयुष्मान भारत संकल्पना स्वस्थ और सेहतमंद भारत की नींव है। प्रधानमंत्री श्री @narendramodi जी के नेतृत्व में 🇮🇳 देश में कार्यान्वित प्रधानमंत्री जन स्वास्थ्य योजना आर्थिक रूप से कमजोर लोगों के लिए वरदान साबित हो रही है।🩺💊💉🩸

#AyushmanBharatDiwas
#आयुष्मान_भारत_दिवस



Dharmendra Pradhan
@dpradhanbjp

माननीय प्रधानमंत्री श्री @NarendraModi जी के मार्गदर्शन में देश आज अपनी विरासत को नए आत्मविश्वास के साथ पुनर्स्थापित कर रहा है और कारीगरों की प्रतिभा को वैश्विक पहचान दिलाने का संकल्प निरंतर सशक्त हो रहा है।

इस प्रेरक पहल के लिए आयोजकों को बहुत-बहुत बधाई, जो हमारे बुनकरों और कारीगरों को एक सशक्त मंच प्रदान करते हुए सराहनीय कार्य कर रहे हैं। ऐसे प्रयास 'विकसित भारत 2047' को नई ऊर्जा देते हैं।



Dr Mansukh Mandaviya
@mansukhmandviya

'अंत्योदय' के मंत्र और मोदी सरकार के संकल्प से, आज कश्मीर के श्रमिकों को मिला उनका पहला ESIC अस्पताल।

📍 ओमपोरा, बडगाम

**ON THE DAY VOTING ENDED IN BENGAL, MODI SHOWCASED GANGA EXPRESSWAY AS UP'S DOUBLE-ENGINE GOVT**

## Modi: New eway will be lifeline of UP's development

Times News Network

**Lucknow:** Talking about the speedy construction of the Ganga eway after inaugurating it, PM Narendra Modi said on Wednesday, "This is the style and pace of work of the double-engine govt."


Describing the expressway stretch as akin to a "teertha", Modi said it would become a lifeline for UP's development, opening up new economic opportunities. He added that the corridor would not only facilitate faster travel but also serve as a gateway for industrial growth and employment generation. "Gone are the days when construction of a single road took years. There was a time when projects would languish in files," he said. In an apparent swipe at the opposition, Modi said that foundation plaques used to get installed at the time of polls but projects never materialised even as govts came and went.

He criticised previous govts for ignoring the interests of farmers who faced difficulties of storage and transportation. "Their problems will now be solved and they will get higher incomes," he said. Modi said new industrial corridors would be developed along the Ganga Expressway. "The previous govt did not even dream of industrial corridors in various places, including Hardoi," he said.

The PM said that UP, which was earlier billed as a "BIMARU" state, was now striving to become a $1 trillion economy. "It is a huge target. And this requires equally big preparation," he said. "The economic development of UP is today becoming India's strategic strength as well," he said. "There was a time when UP was identified by its potholed roads. The same state is now home to the maximum number of expressways," he said.

### Ganga eway brings windfall to farmers

PM Modi's inauguration of the Ganga eway was broadcast live across western UP as farmers welcomed the project and the compensation payouts it brought. Nearly 18,000 acres were acquired, with thousands of crores transferred directly to landowners – up to four times rural circle rates and double in urban areas. Biggest payouts included Rs 1,800-2,000 crore in Meerut and Hapur, Rs 1,250 crore in Badaun, Rs 1,100 crore in Shahjahanpur and Rs 236 crore in Amroha, while officials said the eway would create jobs and raise land values. – Rahul Singh




## Modi highlights farm benefits as India, NZ sign free trade deal

Rajeev Jayaswal
letters@hindustantimes.com

**NEW DELHI:** India and New Zealand on Monday signed a free trade agreement that Prime Minister Narendra Modi said would raise farmers' incomes, strengthen rural economies and attract billions of dollars in investment, as both countries outlined plans for agricultural partnerships, manufacturing linkages and joint exports to global markets.

The agreement, concluded in just nine months, gives duty-free access to 100% of India's exports to New Zealand and opens the door to agricultural technology partnerships, joint ventures and lower-cost industrial inputs for Indian manufacturers.

In a written message read out at the signing ceremony in New Delhi by Union commerce minister Piyush Goyal, Modi, who was in West Bengal, said the pact would combine New Zea-

continued on →7



Commerce minister Piyush Goyal with his New Zealand counterpart Todd McClay in Delhi on Monday. REUTERS

## 'Working on details of special visa for Indian skilled workers'

Rezaul H Laskar
letters@hindustantimes.com

**NEW DELHI:** New Zealand is putting in place details of an agreement to create a special three-year visa for skilled professionals from India, targeting areas such as healthcare, ICT, engineering and construction as part of the free trade deal, the country's trade minister, Todd McClay, told HT in an interview. The temporary visas will be available to 5,000 Indian professionals.

"...We need these people [as] it helps our economy grow," McClay said.

→Full interview, P18

## Modi urges citizens to actively participate in Census exercise

HT Correspondent
letters@hindustantimes.com

**NEW DELHI:** Prime Minister Narendra Modi on Sunday urged citizens to actively participate in the Census 2027, calling it a "shared responsibility of all", and appealed to people to make the ongoing exercise a success.

Addressing the nation during his 133rd monthly radio programme, "Mann Ki Baat," the Prime Minister said citizens will have the option to self-enumerate using an app before enumerators visit households. He added that over 10 million households have already been covered in initial listing exercises. "Census 2027 has been made digital... you can enter your information yourself."

This will be India's 16th decennial census and the first to be conducted entirely through digital means. Originally intended for 2021 but delayed by the Covid-19 pandemic, it will now take place in two primary phases across 2026 and 2027.

He further highlighted recent developments in the country's nuclear and renewable energy sectors.

India's civil nuclear programme reached a "historic milestone" after the Fast Breeder Reactor at Kalpakkam in Tamil Nadu achieved criticality—the stage where a reactor sustains a nuclear chain reaction for the first time, he said.

The PM noted that the reactor was built using indigenous technology and described breeder reactors as systems that can generate energy while also producing new fuel.

This comes in the backdrop of the Sustainable Harnessing and Advancement of Nuclear Energy for Transforming India (SHANTI) Bill, 2025, passed by Parliament in December last year. The bill marks an overhaul of India's nuclear energy laws. It replaces older laws from 1962 and 2010, and opens up nuclear power to private and foreign participation.



Narendra Modi

The PM also pointed to progress in renewable energy, saying India's installed wind power capacity has crossed 56 gigawatts, with about 6 GW added in the past year. India now ranks fourth globally in wind energy capacity, he said, citing states like Gujarat, Tamil Nadu, Maharashtra and Rajasthan as key contributors.

On wildlife, he noted the return of blackbucks in Chhattisgarh, saying their population had once declined but has now seen a revival due to sustained conservation efforts.

"Blackbucks have reappeared in Chhattisgarh. Their numbers had once dwindled, but persistent efforts led to increased conservation. Today, they are once again seen roaming the open plains. This marks the return of our lost heritage," he said.

The address also mentioned India's performance at the European Girls' Mathematical Olympiad, where the country ranked sixth, and noted the growing global recognition of Indian cheese varieties following international awards.

Modi concluded the address by recalling historical and cultural milestones, including the upcoming birth anniversary of Rabindranath Tagore and the legacy of the 1857 uprising, while urging citizens to participate actively in national initiatives like the census.

## Census 2027: PM assures citizens of data security, urges keen participation

Our Bureau
New Delhi

Prime Minister Narendra Modi has assured citizens that the information provided by the citizens for the ongoing Census will remain completely secure and confidential, protected by robust digital security.

In his monthly radio address *Mann Ki Baat* on Sunday, the PM urged citizens to participate in the process and make the Census 2027 a success. The PM said Census is a very important campaign currently underway in the country and every Indian must be aware of it. He pointed out that the Indian Census exercise is the largest such exercise in the world.

"Friends, the national Census is not just a government task; it is a responsibility for all of us. Your participation is vital. The information you provide remains completely secure and confidential, protected by robust digital security," he said.



PM Narendra Modi

**The PM said Census is a very important campaign** currently underway in the country and every Indian must be aware of it.

Participation in this Census has also been made easier. "You can now record your information yourself. A self-enumeration facility will be available to you 15 days before the official visit. You can fill in the details at your own convenience," he said.

Once completed, the applicant will receive a unique ID via mobile or email which can be shown to officials who visit at home to confirm the details.

In States where self-enumeration has been completed, the work of house-listing by Census officials has already begun and listing of 1.2 crore families has been completed, he added.

**NUCLEAR TECH**

He remarked, Kalpakkam fast breeder reactor achieving criticality is a "historic milestone." Indian nuclear scientists have brought glory to the country, he said.

## On a boat ride, Modi says Ganga flows 'through the soul of Bengal'

Dwaipayan Ghosh | TNN

**Kolkata:** Prime Minister Narendra Modi took a short break from his hectic Bengal poll campaign schedule on Friday to enjoy an early morning boat ride on the Ganga, which, he said, "flows right through the soul of Bengal".

Modi, who had spent the night at Raj Bhavan, reached Man O War Jetty for a walk around 7am. He spent some time along the banks chatting with morning walkers and then hired a boat for a ride on the Hooghly.

BATTLEGROUND WEST BENGAL

PTI



PM Narendra Modi tries his hand at photography during a boat ride on the Hooghly river in Kolkata on Friday

purpose. It was only when we saw PM Modi descending the ghat steps that we realised today was going to be spe-

It still feels unreal."

The other boatmen said they were briefed by the PM's security personnel.



# చార్‌ధామ్ యాత్ర కోసం
## ఐదు సంకల్పాలు

अग्निष्टोमादिभिर्यज्ञैरिष्ट्वा विपुलदक्षिणैः।
न तत्फलमवाप्नोति तीर्थाभिगमनेन यत् ॥

*దీని అర్థం...* పెద్ద పెద్ద యజ్ఞాలు, దానాల ద్వారా మనకు అపారమైన పుణ్యం లభిస్తుంది. అయితే, తీర్థయాత్రల ద్వారా మనకు అంతకంటే ఎక్కువ పుణ్యం లభిస్తుంది.

*దేవభూమిగా పేరుగాంచిన ఉత్తరాఖండ్ పవిత్ర నేలపై చార్‌ధామ్ యాత్ర ప్రారంభమైంది. బాబా కేదార్ దర్శనంతో సహా నాలుగు పుణ్యక్షేత్రాలకు చేసే ఈ పవిత్ర యాత్ర, భారతదేశ నిత్య సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ తీర్థయాత్రను పురస్కరించుకుని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు ఒక స్ఫూర్తిదాయకమైన లేఖ రాశారు. అందులో ఆయన "డిజిటల్ ఉపవాసం" పాటించాలని, "ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించడానికి ప్రయత్నించాలని" కోరారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఈ కింది ఐదు తీర్మానాలను స్వీకరించవలసిందిగా పిలుపునిచ్చారు.*

1. **పరిశుభ్రతకే ప్రథమ ప్రాధాన్యం:** పుణ్యక్షేత్రాలు, వాటి పరిసర ప్రాంతాలలో పరిశుభ్రతను పాటించండి. నదులను శుభ్రంగా ఉంచడంలో మీ వంతు కృషి చేయండి.
2. **ప్రకృతి పర్యావరణం పట్ల సున్నితత్వం** పవిత్రమైన హిమాలయాల పట్ల సున్నితంగా వ్యవహరించండి. ప్రకృతి సమతుల్యతను కాపాడుతూ పర్యావరణ పరిరక్షణకు సహకరించండి.
3. **సేవ, సహకారం, సామరస్యం:** యాత్రికులు ప్రతిరోజూ ఏదో ఒక రూపంలో ఇతరులకు కనీసం ఒక్క సేవా కార్యక్రమాన్ని అయినా చేయడాన్ని ఒక లక్ష్యంగా పెట్టుకోవాలి.
4. **'వోకల్ ఫర్ లోకల్' ప్రోత్సహించడం:** మీ ప్రయాణ మొత్తం ఖర్చులో ఐదు శాతాన్ని స్థానిక ఉత్పత్తుల కొనుగోలుకే కేటాయించండి.
5. **క్రమశిక్షణ, భద్రత, సంయమనం:** సురక్షితమైన, సాఫీగా సాగే ప్రయాణం కోసం తీర్థయాత్ర నిబంధనలను, ట్రాఫిక్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించండి.


న్యూ ఇండియా
సమాచార్
పక్ష పత్రిక

**RNI NO.: DELENG/2020/78829 MAY 16-31, 2026**

RNI Registered No DELENG/2020/78829 (Publishing Date: April 30,2026 Pages: 42)

**EDITOR IN CHIEF**
**Dhirendra Ojha**
Principal Director General
Press Information Bureau, New Delhi

**PUBLISHED:**
**Kanchan Prasad**
Director General, on behalf of
Central Bureau Of Communication

**PUBLISHED FROM:**
Room No–278, Central Bureau Of Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003